సాహితీ వారపత్రిక / ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 289 పేజీలు: 14 వెల: 8.00

ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు: వివేక్ రామస్వామి

శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా

5లో

# మానవవనరులు పెరగాలి




శనివారం ఢిల్లీలో జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

### ఇంటికి కనీసం ఇద్దరు పిల్లలుండాలి..

### 'బ్రేక్ సైలెన్స్.. టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్' అనే నినాదం ఇస్తున్నా

### ఎన్డీయేతో ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది

### ఢిల్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో,రాష్ట్రంలో మానవవనరుల పునరుత్పాదన అధికం కావాల్సి ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.ఇంటికి ఇద్దరు పిల్లలు తప్పని సరి అన్నారు.దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ టెలీకాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్ట్ ఇచ్చామని.. దాన్ని అమలు చేయడం వల్ల టెలీకాం రంగం వృద్ధి చెందిందని తెలిపారు.దక్షిణాది జనాభా అంశంపై సీఎం మాట్లాడుతూ గతంలో నేను బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌంట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం సరిగా ప్లాన్ చేస్తే 3040 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పనులు చేస్తారు. భారతదేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు ఎలాగైతే భారత్‌కు వచ్చి పరిపాలించారో, మనం కూడా అలాగే ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలవచ్చు. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించాను. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలి ఇప్పుడు అంటూ నవ్వుతూ చెప్పారు సీఎం. సోషల్ మీడియాలో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం >>2




# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డీయే అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 40వేల విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. శాసనసభ్యుల డిమాండ్ దృష్ట్యా మరిన్ని ఇస్తాం. ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్‌కు టెండర్లు పిలిచాం. అవసరమైన చోట సబ్‌స్టేషన్లు నిర్మిస్తాం అని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం బిల్లు-2024పై శాసనసభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. అనంతరం ఈ బిల్లును సభ ఆమోదించింది. అనంతరం మంత్రి రవికుమార్ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతూ చంద్రబాబు 2019లో మిగులు విద్యుత్తుతో రాష్ట్రాన్ని జగన్‌కు అప్పగించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఒక్క మెగావాట్ కూడా కొత్తగా ఉత్పత్తి చేయలేదు. ఆ ప్రభుత్వంపై నమ్మకం లేక పెట్టుబడిదారులంతా వెళ్లిపోయారు. ఒప్పందాలు రద్దు చేసుకోవాలంటూ వారిని మారణాయుధాలతో భయపెట్టారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అదనపు ఖర్చు కాకుండా చూస్తాం. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమకు రాయితీలిచ్చే అంశం పరిశీలనలో ఉంది. ఫైలు ముఖ్యమంత్రికి పంపాం అని మంత్రి వివరించారు. చర్చలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ 2019లో జగన్ అధికారంలోకిరాగానే ప్రజల నడ్డివిరిచారు. అనేక సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచారు. అంతకు ముందు రూ.వెయ్యిబిల్లు చెల్లించేవారు >>2

# గరంగరంగా 'జీరో' అవర్



### ఎమ్మెల్యేల వ్యాఖ్యలు, విమర్శలతో వేడెక్కిన అసెంబ్లీ

### గత ప్రభుత్వంపై విరుచుకుపడిన పలువురు ఎమ్మెల్యేలు

### టిడ్కో ఇళ్లు శిథిలస్థితికి చేరాయని సభ్యుల విమర్శ



**విజయవాడ నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారం 5వ రోజు గరంగరంగానే సాగాయి.వివిధ బిల్లులపై చర్చలు, జీరో అవర్ తదితర సందర్భాల్లో ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏలు గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. కొన్ని కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జీరో అవర్‌పై ఏపీ శాసనసభలో వాదోపవాదాలు జరిగాయి జీరో అవర్ డ్రైవర్ లేని కారులా తయారైందని తెదేపా ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సమస్యలను మంత్రులెవరు రాసుకుంటున్నారో తెలియడం లేదని ఆరోపించారు. దీంతో సమస్యలను తాను రాసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. వాటిని పరిష్కరించిన తర్వాత సభ్యులకు సమాచారమిస్తామని చెప్పారు. మరోవైపు కూన రవి కుమార్ ఆఖరి వరుసలో కూర్చోవడం వల్ల ముందు జరిగేది తెలియడం లేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చమక్కులు విసిరారు. సభ్యులు వివిధ అంశాలపై ప్రశ్నించేటప్పుడు సుదీర్ఘ ఉపన్యాసాలు అవసరం లేదని స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు.సభలో జీరో అవర్‌పై సభ్యులు ప్రశ్నలేవదీసినప్పుడు స్పీకరు అయ్యన్నపాత్రుడు చాలా హుందాగా వ్యవహరించారు.సమావేశం ప్రారంభం కాగానే ఆయా నియోజకవర్గాల సమస్యలను జీరో అవర్‌లో ప్రస్తావిస్తే,వాటిని తెలుసుకుని మంత్రులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఇటీవల మరణించిన మాజీ సభ్యులకు సంతాపం తెలిపారు. 2024-25 బడ్జెట్ డిమాండ్స్, గ్రాంట్స్‌పై మంత్రులు ఈరోజు వివరణ ఇచ్చారు.. ఆర్ అండ్ బి ఇండస్ట్రీస్, జల వనరులు, వ్యవసాయం, సివిల్ సప్లై, హౌసింగ్ శాఖల గ్రాంట్స్‌పై ఆయాశాఖల మంత్రులు వివరణ ఇచ్చారు. అనంతరం ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లపై సభలో చర్చ జరిగింది. మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు అయిన తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు పునర్విభజన చేపట్టారన్నారు. అప్పట్లో మండపేటను అమలాపురం కేంద్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, తదితర పార్టీలు కలిసి అమలాపురంలో విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. తమను రాజమహేంద్రవరంలో విలీనం చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు ఉద్యమాలు చేశారని అన్నారు. అప్పటి మండపేట వైసీపీ ఇంచార్జ్ స్వార్థంతో మండపేటను అమలాపురంలో కలిపారని ఆరోపించారు. అమలాపురంలో ఆయనకు ఆస్తులు ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని ఆ జిల్లాలో విలీనం చేశారని విమర్శించారు. కాగా మండపేట నియోజవర్గం నుండి అమలాపురం వెళ్లాలంటే 70 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం అయితే కేవలం 18 కిలోమీటర్లు చేరుకోవచ్చని తెలిపారు.జీవన >>2



# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

### మంత్రి బిసి జనార్ధన రెడ్డి

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ధ్వంసమైన రహదారులన్నింటికి సంబంధించి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాసనసభలో తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మరమ్మతు పనులను వేగవంతం చేసేందుకు 3 జీవోలను సైతం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో వేగంగా రోడ్ల మరమ్మతులను పూర్తి చేయడానికి 7రోజుల వ్యవధిలో షార్ట్ టర్మ్ టెండర్లు కూడా ఆహ్వానిస్తోన్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రోడ్లను గుంతల రహిత రహదారులు మార్చడానికి, అదే విధంగా రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారుల వెంబడి పెరిగిన ముళ్ల కంపలను తొలగించడానికి మొత్తంగా రూ.210 కోట్లు ఇప్పటికే కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే 1839పనులకు గానూ 198.84కోట్లు కేటాయించగా, >>2



# 3 దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 16:** మూడుదేశాల్లో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు,సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శని వారం బయలుదేరి వెళ్లారు. నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో మోడీ పర్యటనకు వెళుతున్న సంగతి తెలిసిందే. అలాగే బ్రెజిల్‌లో జరిగే జి20సదస్సులో కూడా ఆయన >>2

# వైఎస్సార్సీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల



**విజయవాడ,నవంబరు 16,ప్రభాత వార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. సజ్జల గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహా దారుగా వ్యవహరించారు.దాదాపు జగన్ తర్వాత పార్టీపై పట్టు ఉన్న నేతగా గుర్తింపులోకి వచ్చారు.పార్టీ,ప్రభుత్వం తీసుక్నా వివాదాస్పద నిర్ణయాల వెనుక ఆయన ఉన్నారనే విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ >>2

# తమిళనటి కస్తూరి అరెస్టు

### గచ్చిబౌలిలో అజ్ఞాతంలో ఉండగా నిర్బంధించిన చెన్నై పోలీసులు



**హైదరాబాద్, నవం బరు 16, ప్రభాతవార్త:** తెలుగు జాతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, పోలీసు కేసుల్లో ఇరుక్కుని వారం రోజులుగా తప్పించుకు తిరుగుతున్న తమిళనటి కస్తూరి ఎట్టకేలకు అరెస్టయ్యింది. హైదరాబాద్‌లో ఆమెను శనివారం రాత్రి చెన్నై పోలీ సులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తన స్నేహితుల ఇంట్లో రహస్యంగా వుంటున్న ఆమె గురించి పక్కా సమాచారం అందుకున్న చెన్నై >>2



శనివారం హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిలో రామ్మూర్తి నాయుడు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, ఎన్వీ రమణ తదితరులు

# సిఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు కన్నుమూత

### మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకొని హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు

### ఆసుపత్రికి వచ్చి నివాళులర్పించిన చంద్రబాబు, మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, బాలకృష్ణ, లోకేష్, రోహిత్ ప్రభృతులు

### నేడు నారావారిపల్లెలో రామ్మూర్తి అంత్యక్రియలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 16 ప్రభాతవార్త:** ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో కన్నుమూశారు. గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి నాయుడు ఈనెల 14వ తేదీన గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలో వెంటిలేటర్ మీద ఉండి చికిత్స పొందుతున్న రామ్మూర్తి నాయుడుకు శనివారం ఉదయం తీవ్ర స్థాయిలో గుండెపోటు రాగా, ఆయన్ను కాపాడేందుకు ఆసుపత్రి డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శనివారం మధ్యాహ్నం 12.45 గంటల ప్రాంతంలో రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు. తమ్ముడి మరణవార్త తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుంచి నగరానికి చేరుకొని,నేరుగా సాయంత్రం ఎఐజి >>2



17-11pg2exHMNWJQE.qxd:17-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో హిందుస్థాన్ టైమ్స్‌లీడర్‌షిప్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోడీ

# గరంగరంగా 'జీరో' అవర్

>> సరళి, సాంస్కృతిక సామాజిక చారిత్రక సంబంధాలన్నీ రాజమహేంద్రవరం తోనే మండపేటకు ముడిపడి ఉన్నాయన్నారు. విద్యా, వైద్య ,ఆరోగ్య, వాణిజ్య అవసరాల కోసం అనునిత్యం మండపేట నియోజవర్గ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లి వస్తూ ఉంటారన్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో మండపేట నియోజకవర్గాన్ని విలీనం చేయాలని కోరారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాక పోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. 1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీకి వస్తాడా అని ఎదురు చూస్తున్న పిలిపించండి. 201924 వరకు రాక్షస పాలన జరిగిందని అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్‌పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతోపాటుప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టీడ్కో ద్వారా చేశారన్నారు. 5 లక్షలు ఇళ్లలో 4లక్షల 54 వేల 706 ఇల్లకు టెండర్‌లు పిలిచారన్నారు. 3 లక్షలు 13 వేలు ఇళ్లు గ్రాంట్ అయితే నా ఎస్సీలు, బీసీలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల 38 వేల 360 ఇళ్లు క్యాన్సిల్‌చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ మారాక కాంట్రాక్టర్‌లకు పేమెంట్‌లు ఆపేశారని విష్ణుకుమార్ రాజు సభలో పేర్కొన్నారు.

# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

>> మిగిలిన రూ.11.16 కోట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు మరో దశలో కేటాయించనున్నారు. ఈ రూ. 198.84 కోట్లలో రాష్ట్ర హైవే పనులకు సంబంధించి రూ. 50.46 కోట్లు, జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి రూ.148.38 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 1839 పనుల్లో 687 మైనర్ మరమ్మతులు, 473 తీవ్రమైన గుంతలు, 679 ముళ్ల కంచెలకు సంబంధించిన పనులు ఉన్నాయన్నారు. ఈ పనులను 3 దశలలో చేపట్టడానికి ఇప్పటికే ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రధాన రహదారులు, మరియు రాష్ట్రహైవేలకు డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ.140 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 1766 కి.మీ గానూ 350 పనుల కోసం రూ.92.75 కోట్లు, రాష్ట్ర హైవేలకు సంబంధించి 796 కి.మీ గానూ 128 పనుల కోసం రూ. 47.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆగష్టు - సెప్టెంబర్ నెలల్లో వర్షాలు, వరదలవల్ల తీవ్రంగా ధ్వంసమైన రాష్ట్ర హైవేల్లో సీడీ వర్క్‌లు మరియు జిల్లా ప్రధాన రహదారులను శాశ్వత ప్రాతిపదికన తిరిగి పునర్ నిర్మించడానికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ. 220.41 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో రాష్ట్ర హైవేలకు సంబంధించి రూ. 102.30 కోట్లతో 75 పనులను జిల్లా ప్రధాన రోడ్లకు సంబంధించి 118.10కోట్లతో 145 పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన రూ. 290 కోట్లలో.. మంజూరైన రూ.283 కోట్లతో ప్రస్తుతం 1650 పనులను ప్రారంభించగా, దానిలో దాదాపుగా 700కి.మీ మరమ్మతులు పూర్తి చేశామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 610700
2nd Prize Rs.7000/- 04031
3rd Prize Rs.3500/-
13182 14575 16548 29716 53416
57871 75121 80663 80704 92013
4th Prize Rs.200/-
0431 0620 2690 2957 3179
5326 6041 6557 6916 7935
5th Prize Rs.100/-
0980 1432 2331 3868 7267
7523 7997 8480 9710 9950
6th Prize Rs.50/-
0069 1674 3021 5088 6868 8062
0228 1780 3149 5134 6875 8064
0233 1800 3381 5195 6904 8205
0325 1927 3618 5290 6977 8239
0350 2004 3884 5550 7137 8382
0366 2093 4030 5823 7167 8400
0613 2099 4085 5842 7189 8447
0661 2448 4115 6005 7290 8562
0753 2531 4151 6074 7361 8826
0871 2551 4401 6116 7414 8962
0924 2572 4438 6282 7499 8969
1197 2669 4468 6391 7537 9034
1209 2674 4705 6424 7550 9200
1451 2741 4845 6468 7847 9814
1538 2748 4878 6632 7875 9845
1581 2853 4912 6796 7885
1652 2904 4969 6826 7953

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 291252
2nd Prize Rs.7000/- 51817
3rd Prize Rs.3500/-
03258 07188 17442 17802 20863
28809 32295 45601 51138 90940
4th Prize Rs.200/-
1163 3111 3279 3537 4504
4793 6995 7154 7862 9534
5th Prize Rs.100/-
1672 5010 6060 8423 8793
8897 9090 9429 9628 9693
6th Prize Rs.50/-
0228 1213 3081 4595 6215 8266
0584 1221 3135 4669 6247 8299
0613 1249 3215 5013 6313 8369
0711 1392 3238 5043 6604 8377
0732 1686 3247 5080 6693 8398
0772 1842 3281 5132 6811 8458
0798 2104 3371 5256 6843 8661
0938 2135 3507 5282 6951 9211
0976 2673 3555 5292 7100 9247
1012 2692 3629 5313 7335 9366
1047 2701 3656 5336 7443 9588
1051 2702 3958 5459 7450 9711
1095 2725 4097 5538 7511 9857
1141 2787 4309 5550 7533 9975
1164 2798 4365 5820 7800 9983
1181 2799 4433 6117 7825
1184 2908 4524 6138 8172

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 831095
2nd Prize Rs.7000/- 43848
3rd Prize Rs.3500/-
17570 18342 19500 32764 38502
39456 59816 68866 82292 92147
4th Prize Rs.200/-
0174 0395 2784 4648 4711
6312 7551 8316 8430 9465
5th Prize Rs.100/-
1170 1672 2518 4304 5279
5977 7261 8170 9422 9924
6th Prize Rs.50/-
0084 2500 4467 6174 7113 9068
0118 2761 4550 6233 7310 9079
0304 2905 4624 6243 7316 9181
0315 3034 4653 6319 7514 9262
0455 3133 4706 6412 7561 9304
0534 3220 4757 6425 8282 9414
0705 3278 4846 6438 8482 9451
0713 3461 4901 6441 8491 9489
0780 3635 5172 6444 8496 9626
1117 3792 5385 6468 8507 9834
1302 3817 5484 6494 8513 9853
1432 3847 5530 6515 8580 9890
1525 3866 5638 6594 8619 9919
1858 3889 5726 6601 8754 9926
1969 4136 5976 6905 8791 9931
2039 4328 6090 7055 8833
2327 4405 6138 7093 8964

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 972249
2nd Prize Rs.7000/- 28195
3rd Prize Rs.3500/-
14453 15894 17502 29935 33667
35806 42896 68221 80778 90979
4th Prize Rs.200/-
0392 1077 1599 2018 2309
3909 4568 6272 6905 9396
5th Prize Rs.100/-
0533 0799 0921 3572 4420
5279 5842 7448 9400 9856
6th Prize Rs.50/-
0112 2009 3786 4775 6242 8305
0202 2041 3899 4855 6254 8377
0235 2138 4028 4867 6329 8571
0504 2352 4163 4920 6520 8861
0845 2449 4202 5097 6756 8862
0846 2471 4232 5241 6771 8876
0887 2756 4297 5277 6970 8984
1178 2801 4321 5297 7034 9012
1192 2860 4334 5321 7195 9072
1293 2934 4353 5326 7452 9331
1403 2965 4416 5525 7705 9387
1626 3266 4445 5546 7867 9398
1691 3323 4551 5622 8089 9722
1758 3513 4679 5871 8095 9779
1948 3536 4737 5926 8110 9974
1952 3551 4760 5957 8117
1988 3709 4771 6222 8212

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 335180
2nd Prize Rs.7000/- 58070
3rd Prize Rs.3500/-
10692 45483 48413 62676 64025
73590 74081 75208 93969 95785
4th Prize Rs.200/-
0276 2811 2982 3120 3205
3740 4266 5112 7978 8165
5th Prize Rs.100/-
0139 1727 2820 3194 4247
4378 5619 5622 5737 8960
6th Prize Rs.50/-
0101 2276 3525 4726 6687 8511
0129 2410 3530 4908 6843 8549
0236 2478 3623 5251 6964 8597
0252 2516 3625 5488 7061 9040
0326 2668 3665 5605 7330 9155
0355 2720 3721 5824 7338 9231
0958 2852 3734 5866 7354 9249
1230 3000 3774 5912 7423 9292
1235 3028 3895 5993 7424 9367
1244 3150 3899 6287 7427 9423
1368 3243 4038 6361 7464 9461
1483 3251 4106 6466 7545 9650
1574 3345 4235 6494 7788 9713
1577 3374 4320 6539 7808 9800
1881 3415 4324 6635 7837 9900
1907 3439 4543 6652 8149
2197 3497 4606 6677 8242

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 644577
2nd Prize Rs.7000/- 03367
3rd Prize Rs.3500/-
29064 46049 55932 61884 66718
71571 85449 98383 98742 99259
4th Prize Rs.200/-
1011 2344 3085 3779 4861
5056 6518 6895 6939 9733
5th Prize Rs.100/-
0070 0319 0744 2368 3427
3895 4392 4719 8859 8977
6th Prize Rs.50/-
0076 1784 3337 5557 6896 8545
0111 1799 3339 5763 6906 8896
0196 1942 3407 5838 6967 9229
0292 2007 3494 5858 7036 9371
0420 2059 3572 5876 7156 9407
0677 2110 3588 6072 7231 9419
0689 2211 3602 6086 7267 9542
0757 2261 3647 6215 7362 9579
0845 2282 3772 6248 7645 9640
0963 2427 4424 6258 7831 9688
0996 2749 4563 6321 7858 9728
1164 2779 4967 6362 7889 9803
1211 2883 5100 6539 8001 9823
1370 3016 5144 6561 8174 9847
1422 3229 5368 6663 8182 9874
1429 3299 5404 6687 8206
1444 3320 5428 6723 8234

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 382938
2nd Prize Rs.7000/- 12287
3rd Prize Rs.3500/-
07183 09996 12278 12555 28772
34507 38574 55161 60989 61472
4th Prize Rs.200/-
1324 3029 3080 3397 4144
5134 6109 6936 7983 8465
5th Prize Rs.100/-
1509 2148 3387 4779 6017
6412 7464 8071 8098 9457
6th Prize Rs.50/-
0008 1869 3498 5597 7033 8282
0314 2054 3547 5869 7055 8331
0323 2129 3556 6046 7075 8345
0350 2134 3693 6128 7209 8451
0384 2428 3715 6136 7378 8468
0463 2572 3833 6167 7442 8505
0832 2599 3915 6192 7450 8565
0860 2607 4101 6224 7460 8624
0983 2676 4130 6331 7491 8827
1075 2754 4133 6456 7556 9083
1163 2794 4166 6512 7593 9196
1198 2913 4169 6774 7640 9429
1403 2977 4648 6836 7642 9520
1562 3179 5126 6885 7732 9553
1723 3182 5301 6947 8073 9919
1726 3218 5422 6961 8178
1727 3303 5453 7015 8189

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 955192
2nd Prize Rs.7000/- 15173
3rd Prize Rs.3500/-
07064 12433 14929 37096 40363
77131 78516 85148 85376 92268
4th Prize Rs.200/-
0512 0711 1282 5204 6832
6977 7260 7370 8028 8526
5th Prize Rs.100/-
0412 1339 1363 3085 4860
5159 5190 5615 9165 9738
6th Prize Rs.50/-
0031 1522 3264 4335 6762 8230
0178 1547 3280 4347 6776 8347
0221 1551 3438 4395 6792 8588
0322 1769 3456 4579 6801 8758
0393 1813 3475 4599 7008 8886
0534 1847 3511 5024 7310 8911
0601 2021 3592 5083 7444 9012
0637 2126 3595 5147 7515 9056
0665 2150 3645 5196 7553 9142
0762 2162 3740 5206 7608 9150
0815 2297 3761 5422 7633 9161
0985 2412 3800 5588 7657 9336
1093 2610 3842 5798 7731 9538
1164 3025 3855 6038 8087 9737
1196 3074 3896 6043 8091 9861
1433 3124 4135 6265 8145
1494 3127 4266 6552 8160

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 265920
2nd Prize Rs.7000/- 53744
3rd Prize Rs.3500/-
01544 06261 09361 22632 41194
51488 51688 60626 61165 64231
4th Prize Rs.200/-
0865 1289 3553 4651 6267
7285 7380 7609 7621 9605
5th Prize Rs.100/-
1050 3704 4894 5108 5378
5574 5944 6665 7510 7552
6th Prize Rs.50/-
0038 1953 3882 6249 7967 9046
0147 1973 3887 6304 7969 9081
0172 1975 3933 6437 8040 9125
0261 2111 4014 6565 8189 9289
0316 2344 4442 6635 8281 9326
0339 2531 4443 6697 8305 9347
0354 2623 4460 6803 8392 9383
0468 2969 4530 6823 8435 9647
0667 2972 4574 6843 8454 9694
1250 2984 4577 6935 8525 9721
1358 3114 4600 7146 8528 9813
1458 3217 4610 7526 8541 9842
1494 3470 5001 7729 8672 9941
1496 3557 5214 7813 8811 9959
1512 3594 5343 7854 9016 9967
1699 3607 6102 7896 9018
1843 3666 6129 7965 9024

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 147725
2nd Prize Rs.7000/- 43225
3rd Prize Rs.3500/-
06959 08668 17939 31883 41198
48838 51424 67950 75573 78565
4th Prize Rs.200/-
1443 2052 2194 3084 3333
3984 5003 5229 7384 9809
5th Prize Rs.100/-
0187 0933 0982 2515 3418
3612 4159 8746 9170 9620
6th Prize Rs.50/-
0185 1796 3655 4910 6408 8534
0398 1899 3682 5233 6410 8558
0443 2002 3706 5283 6482 8615
0526 2040 3737 5284 6593 8625
0619 2044 3972 5473 6644 8626
0661 2172 4004 5481 6684 8648
0716 2355 4032 5492 6967 8933
0964 2564 4088 5678 7356 9113
1107 2612 4110 5680 7548 9186
1202 2626 4208 5744 7850 9349
1258 2653 4270 5760 7914 9487
1278 2693 4330 5823 8078 9536
1280 2787 4386 5904 8141 9549
1366 3120 4481 6019 8157 9568
1406 3148 4484 6095 8183 9730
1583 3543 4567 6124 8229
1635 3601 4569 6158 8262

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 735631
2nd Prize Rs.7000/- 46132
3rd Prize Rs.3500/-
13811 24502 35197 35978 46949
57984 68810 79224 81927 92755
4th Prize Rs.200/-
0245 2585 4056 4869 5743
5905 7989 9136 9166 9170
5th Prize Rs.100/-
1292 1319 2152 3595 5390
5498 7678 7828 9116 9817
6th Prize Rs.50/-
0098 1855 2904 5095 6295 8391
0183 1882 3410 5182 6299 8530
0195 1884 3448 5267 6451 8734
0320 1888 3741 5324 6476 8762
0342 1899 3808 5397 6508 8786
0348 1900 3850 5404 6800 8823
0500 2032 4070 5484 6894 8935
0842 2178 4121 5510 6979 9156
1078 2238 4183 5544 7313 9171
1209 2276 4265 5574 7323 9332
1326 2388 4307 5617 7637 9636
1376 2532 4410 5711 7648 9716
1532 2563 4500 5713 7679 9728
1548 2611 4668 5962 7805 9834
1569 2630 4771 6097 8343 9899
1587 2644 4913 6232 8350
1850 2816 5025 6270 8385

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 434530
2nd Prize Rs.7000/- 56474
3rd Prize Rs.3500/-
12422 12778 23415 23791 45720
56919 67898 78826 89483 91437
4th Prize Rs.200/-
0111 0531 0863 1677 1696
2001 2552 2599 3269 9896
5th Prize Rs.100/-
0663 1975 5970 6969 7233
8317 8961 9318 9685 9943
6th Prize Rs.50/-
0094 1103 3309 5180 6639 8252
0144 1350 3328 5253 6642 8403
0148 1361 3430 5324 6701 8419
0214 1656 3628 5342 6771 8462
0216 2125 3673 5358 6780 8491
0289 2159 3845 5512 6824 8647
0407 2176 3900 5600 6959 8943
0421 2268 3960 5612 7039 8960
0456 2269 4136 5728 7047 9022
0461 2438 4319 5931 7172 9191
0722 2516 4391 6151 7234 9216
0757 2658 4435 6159 7265 9393
0772 2774 4574 6329 7317 9492
0814 2968 4948 6407 7588 9863
0895 3140 4979 6466 7767 9893
1076 3147 5125 6494 8107
1083 3250 5129 6534 8162

# మానవవనరులు పెరగాలి

>> ఎంతైనా ఉందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ అనే విధానాన్ని తీసు కొస్తున్నామని దేశంలోనే ఇది తొలిసారిగా అమలు చేస్తున్నామన్నారు. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు వెతకొచ్చని తెలిపారు. ఒక స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. .పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలని. మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల అభివృద్ధి జరగాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 1వ తరగతి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. నీటికి భద్రత సృష్టించుకోవాల న్నారు. బీజేపీకి వాజ్ పేయి పునాదులు వేస్తే, నరేంద్రమోడి బలోపేతం చేశారన్నారు. మోడీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందన్నారు. నరేంద్రమోడి మా లీడర్, ఆయన ఆధ్వర్యంలో ముందుకు వెళ్తాం. హర్యానా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోడి అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. ఆంధ్రప్రదేశ్ ఫలితాలు ఏకపక్షంగా వీస్తాయని మేము ముందుగానే ఊహించాం. జాతీయ స్థాయిలో కూడా బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుంద్ధి అని స్పష్టం చేశారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చిందని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేకఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారన్నారు. దాని ఫలితమే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అని చెప్పారు.

# రామ్మూర్తి నాయుడు కన్నుమూత

>> ఆసుపత్రికి వచ్చారు. రామ్మూర్తి నాయుడుకు భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, నారా గిరీష్‌లు ఉన్నారు. నారా రోహిత్ తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హీరోగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడైన నారా రామ్మూర్తి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. గతకొన్ని సంవత్సరాలుగా శ్వాసకోశ సమస్యలతో రామ్మూర్తి నాయుడు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఆసుపత్రిలో చేరి వెంటిలేటర్ సపోర్టుతో చికిత్స తీసుకున్నారు. అనారోగ్య సమస్యలతో రాజకీయాలకు సైతం దూరంగా ఉన్న రామ్మూర్తి నాయుడుకు ఈనెల 14వ తేదీన గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయంనుంచే రామ్మూర్తి నాయుడు పరిస్థితి విషమంగా ఉండగా, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. చివరికి డాక్టర్లు మధ్యాహ్నం ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు. రామ్మూర్తి నాయుడు మరణవార్త తెలిసి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీహీరో నారా రోహిత్‌లు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్లతో సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం నారా చంద్రబాబు నాయుడు తన తమ్ముడి మరణవార్త తెలుసుకొని మహారాష్ట్ర ఎన్నికల పర్యటనను రద్దు చేసుకొని హుటాహుటిన నగరానికి చేరుకున్నారు. శనివారం సాయంత్రం నేరుగా ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన చంద్రబాబు నాయుడు తన తమ్ముడికి నివాళులర్పించారు. రామ్మూర్తి నాయుడు భౌతికఖాయాన్ని తమ సొంతగ్రామం నారావారిపల్లెకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ఆదివారం నారావారిపల్లెలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన వారిలో మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, సినీనటుడు, ఎమ్మెల్యే బాలక్రిష్ణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల తోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

**పరిపూర్ణ మనస్సుతో ప్రజలకు సేవ చేసిన నాయకుడు : చంద్రబాబు నాయుడు:** తమ సోదరుడి మృతి తమ కుటుంబంలో విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలుగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన బాధను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనస్సుతో సేవలు అందించాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. తన చిన్నాన్న మృతి తీవ్ర విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడుతో తన చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. దుఖంలో ఉన్న తన చిన్నమ్మ, సోదరులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంతాపం

**విజయవాడ,నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. నారా రామ్మూర్తినాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మరో ధైర్యం ఇవ్వాలని దేవుని ప్రార్ధిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

### మంత్రి కందుల దుర్గేష్ సంతాపం

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమన్నారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పేర్కొన్నారు.

# కస్తూరి అరెస్టు

>> క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్టుచేసి చెన్నైకి తరలించారు. వివరాలు ఇలావున్నాయి. తెలుగు జాతి మహిళలు 300 సంవత్సరాల క్రితం తమిళనాడులో అంతఃపురంలో రాణుల వద్ద చెలికత్తెలుగా పనిచేసేందుకు వచ్చి అక్కడే స్థిరపడి, ఇప్పుడు తమిళనాడు తమదని అంటున్నారని కొన్ని రోజుల క్రితం కస్తూరి చెన్నైలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు అటు తమిళనాడు ఇటు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపాయి. దీనిపై భగ్గుమన్న తెలుగువారు, తెలుగు భాషాభిమానులు కస్తూరిపై అటు తమిళనాడు ఇటు ఎపిలో పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో కొన్నిచోట్ల కేసులు నమోదయ్యాయి. అయితే దీనిపై కస్తూరి క్షమాపణలు చెప్పినా వివాదం సద్దుమణగలేదు. ఆమెపై ఆందోళనకారుల కోపం చల్లారలేదు. దీంతో ఆమె తనపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని మధురై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దీనిని తిరస్కరించింది. దీని తరువాత కస్తూరి పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు అజ్ఞాతంలో వెళ్లింది. ఇదే సమయంలో ఆమెను అరెస్టు చేసేందుకు చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసులు అటు తమిళనాడు ఇటు ఎపిలో గాలింపు చేబట్టారు.

చివరగా ఆమె హైదరా బాద్‌లోని గచ్చిబౌలిలో వున్నట్లు సమాచారం అందడంతో చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసు బృందం అక్కడికి వెళ్లి అరెస్టు చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఆమె వుంటున్న ప్రాంతంలో కొంత హైడ్రామా చోటు చేసుకుంది. అయితే స్థానిక పోలీసుల సహకారంతో చెన్నై పోలీసులు ఎలాంటి హంగామాకు తావివ్వకుండా చూసి కస్తూరిని తమ వెంట తీసుకుని చెన్నైకి తరలించారు.



శనివారం హైదరాబాద్‌లో రామ్మూర్తి నాయుడు కుమారులను ఓదార్చుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

# 3దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

>> ప్రత్యేక ఆహ్వానితునిగా వెళతారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారిగా మోడీ ఆదేశంలో పర్యటిస్తున్నారు. అంతేకాకుండా ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని కూడా అందుకుంటున్నారు. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో భారత్‌కు కీలక భాగస్వామిగా ఉన్న నైజీరియాలోపర్యటనతో రెండుదేశాల బంధం మరింత పటిష్టం అవుతుందని శనివారం బయలుదేరేముందు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ప్రధానిమోడీ అక్కడే భారత సంతతితో కూడా ముఖాముఖి నిర్వహిస్తారు. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రధాని బ్రెజిల్‌లో పర్యటిస్తారు. గత ఏడాది నిర్వహించిన జి20 సదస్సుతో భారత ప్రతిష్ట అంతర్జాతీయంగా ఇనుమడింపచేసింది. జి20 సదస్సుతోనే భారత్‌ప్రాధాన్యతలను కూడా ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఏడాది బ్రెజిల్‌లో సజరిగే సదస్సులో కూడా భారత్ తన ప్రాధామ్యాలను వివరించనున్నట్లుతెలిపారు. ఒకేపుడమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ వ్యవహరిస్తుందని ప్రధాని తన పోస్టులో వివరించారు. ఈసదస్సు సందర్భంగానే వివిధ దేశాల అధినేతలతో ప్రధాని ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆ తర్వాత గయానా దేశంలో పర్యటిస్తారు. ఆదేశ అధ్యక్షుడు మహ్మద్‌ఇర్ఫాన్‌ఆలీ ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారి భారత ప్రధానమంత్రి పర్యటనకు వెళుతున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. గడచిన 50 ఏళ్లలో భారత ప్రముఖులెవ్వరూ కూడా గయానాలో పర్యటించిన సందర్భాలులేవు. రెండుదేశాలమధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇరుదేశాల సంస్కృతి, వారసత్వం విలువలను పరస్పరం మార్పిడిచేసుకునేందుకు ఈపర్యటన దోహదంచేస్తుందని అన్నారు.

ఈపర్యటనలోనే ప్రధానిమోడీ ఇతర కరీబియన్‌దేశాల ప్రముఖులను కలుసుకుంటారు. అక్కడే భారత్ కారికోమ్ రెండోసదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ బంధం కరీబియన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింతశక్తివంతంచేస్తుందని ప్రధాని తన సోషల్‌మీడి ఆపోస్టులో పేర్కొన్నారు.

# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు

>> ఈ ఐదేళ్ల పాలనలో రూ.4 వేల చొప్పున కట్టాల్సిన దుస్థితికి తెచ్చారు. అవసరమైన మేర కొత్తగా 220 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించలేదు అని విమర్శించారు. భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ జగన్ హయాంలో జరిగిందంతా విధ్వంసమే . 30 ఏళ్లు అమల్లో ఉండాల్సిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంతమంది సలహాదారులుండి రాష్ట్రానికి నష్టం కలిగించే ఇలాంటి సలహాలు ఇచ్చినందున వాళ్లు పొందిన జీతాలన్నీ రికవరీ చేయాలి అన్నారు. జగన్ అమలుచేసిన విద్యుత్ విధానాలు పీపీఏల రద్దు వల్ల ప్రజలపై భారం పడడంతో పాటు పెట్టు బడిదారుల ముందు రాష్ట్రం చులకనైపోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శిం చారు. త్వరగా హరిత విద్యుత్‌కు మారల్సి ఉందని, ఇందుకు సీఎం చర్యలు తీసుకుంటు న్నారన్నారు. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి మాట్లా డుతూ జగన్ హయాంలో ప్రజలు ఉంగరాలు, బంగారు నగలు అమ్ముకుని విద్యుత్ బిల్లులు కట్టారని వాపోయారు. వైకాపా ఓటమికి విద్యుత్ బిల్లుల భారమూ కీలక కారణమని విశ్లేషించారు.



శనివారం జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ అరుదైన రికార్డు

### అత్యధిక కేసులు పరిష్కరించి రికార్డ్ సృష్టించిన న్యాయమూర్తి

### తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న అమర్నాథ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు16:** త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది. న్యాయమూర్తిగా అత్యధిక సేవలు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు. మరోవైపు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది. 2017 నుంచి ఇప్పటి వరకు 92వేల కేసులు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ పరిష్కరించారు. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్‌గౌడ్... న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ తెలిపారు.

### రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల

>> పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులను కూడా నేడు నియమించారు. జగన్ ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్ లను నియమించారు. కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత, బొడ్డే ప్రసాద్ అనకాపల్లి జిల్లాకు చెందినవారు. ముఖ్యంగా, ఇటీవల ఒంగోలు నియోజకవర్గ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వైకాంగ్రెస్‌కు రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో ఒంగోలు నియోజకవర్గానికి కూడా ఇన్చార్జిని నియమించారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిని నియమిస్తూ జగన్ ఆదేశాలు ఇచ్చారు.

### చంద్రబాబుకు ఫోన్ చేసి పరామర్శించిన రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన తమ్ముడు నారా రామ్మూర్తినాయుడి మృతితో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేసి పరామర్శించారు.

## వారం - వర్జ్యం

తేది : 17-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ రా.9.07
రోహిణి సా.5.22
వర్జ్యం:ఉ.10.04-11.32, 2)రా.10.36-12.06
దు.సా.4.06-4.51
శుభసమయం: ఉ.8.30-9.30, 2) సా.5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సన్నిహితులతో తగాదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలుచేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం:** బంధువులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. మెలుకువ చాలా అవసరం.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యుల సాయంతో ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. సంతానం నాకు నూతన విద్యావకాశాలు.

**ధనుస్సు:** మీ మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకొని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-11Pg3exHMNWJQETP.qxd:17-11Pg3exHMNWJQETP.qxd 1/1/02 7:37 AM Page 1



## పత్రికా స్వేచ్ఛను కాపాడటం అందరి బాధ్యత

### - పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ఉండాలి

### - మంత్రి దుర్గేష్

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజ పురోగతికి సమాజ చైతన్యానికి పత్రికల ఆవశ్యకత ప్రధానమని జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటలక సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి పాత్రికేయులు చేసే కార్యక్రమాలు మార్గదర్శకమని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడే బాధ్యత అందరిపై ఉందని , ముఖ్యంగా రాజకీయ నాయకులపై ఉందని తెలిపారు. పత్రికలు పదికాలాలపాటు నిలబడితో తద్వారా చైతన్యం తీసుకొచ్చేందుకు అవకాశముంటుందన్నారు. మారుమూలన ఉన్న పాత్రికేయ మిత్రులు కూడా ఎన్నో సాహసోపేత కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాలను రంజింప చేస్తున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం తమ విద్యుక్త ధర్మంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పత్రొకొక్క టున్న పదివేల సైన్యంబు అన్నట్లు సామాజిక చైతన్యం కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## సోనా కాలువలో మునిగి ఇద్దరు చిన్నారులు మృతి

**చిల్లకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** ఇద్దరు చిన్నారులు కాలువలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో చోటుచేసుకుంది. గిరిజనకాలనీకి చెందిన కుడుముల నాగేంద్ర, రావులమ్మ, కుందకూరు ఏడుకొండలు చెంచమ్మలు శనివారం పక్కనే ఉన్న నాయుడు సోనాకాలువ వద్దకు వెళ్లి బట్టలు ఉతుకుతున్న

క్రమంలో వారి వెంట వచ్చిన చిన్నారులు కుడుముల నాగేంద్రమ్మ (10), కుందకూరు చింతాలయ్య (11) ప్రమా దవశాత్తు సోనా కాలువలో మునిగి మృతి చెందారు. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

## జర్నలిజం, జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్ధసారధి



జర్నలిజం,జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొలుసు పార్ధసారధి

విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి: సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ, సీనియర్ జర్న లిస్ట్ రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. అదే విధంగా కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజంలో బేసిక్స్ నేను కూడా తెలుసుకోవటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో,

చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు,బత్తుల లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ

మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిస్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపురి శేష గిరి, వినుకొండ నజరేత్ బాబు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు ఏక సభ్య కమిషన్‌ను స్వాగతిస్తున్నాం

### - ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యోగ నోటిఫికేషన్లు వద్దని కోరాం

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడి

**అనంతపురం, నవంబర్ 16, (ప్రభాతవార్త బ్యూరో)** ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కారం అయ్యేవరకు డీఎస్సీ తో పాటు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అడిగాం. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంగా సానుకూలంగా స్పందించి ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తయ్య వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వమని ప్రకటించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు.. శనివారం మంద కృష్ణ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కరించాలని పది రోజుల కిందట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి విన్నవించ ామన్నారు. ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ని నియమించడంతోపాటు రెండు నెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది అన్నారు. ఏకసభ్య కమిషన్ వేయడాన్ని ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తోందని, సీఎం నిర్ణయాన్ని అభినంది స్తున్నామన్నారు.. గతంలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల ఎందరికో మాదిగ బిడ్డలకు న్యాయం జరిగిందని, ఉద్యోగాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

అందుకే మాదిగలు చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతా భావం తో ఉన్నారన్నారు. నెల రోజుల్లోనే ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మూడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

దశాబ్దా లుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు,

పోరాటాల చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకుల ఉద్యమ స్ఫూర్తి మరువలేనన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేత దాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరవు మండలాల రైతులకు నష్ట పరిహారం :మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంచి కబురు చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వర్షాలు లేక పంట నష్టపోయిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు.అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు. 5 జిల్లాల్లోని 54 మండలాలను కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. 1.06 లక్షల హెక్టార్లలో పంట, 1.44 లక్షల మంది రైతులు నష్టపోయినట్లు ఇప్పటి వరకు తేలిందన్నారు. దీనికోసం రూ.159.20 కోట్లు నిధులు మంజూరు చేశామని,



త్వరలోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం : ఈ నెల 28 తేదీ వరకు సమగ్ర అంచనాలు వేసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరవు పీడిత మండలాల అంశంపై శాసన మండలి సభ్యుల ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. ఇప్పటికే రూ.33.3 కోట్ల ఖర్చుతో 1.92 లక్షల రైతులకు 47 వేల క్వింటాళ్ల విత్తానాలు 80 శాతం సబ్సిడీతో అందించినట్లు మంత్రి వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుడమేరు వరదలో రైతులు నష్టపోగా 20 రోజుల్లోనే రూ.320 కోట్లు ను నష్టపోయిన రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 80 శాతం కౌలు రైతులకు నేరుగా ప్రభుత్వం పరిహారం ఇచ్చిందన్నారు. సరికొత్తగా అందుబాటులోకి వచ్చిన శాటిలైట్ సిస్టం సహా సాంకేతికతతో వర్షపాతం వివరాలను నమోదు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## దోపిడీ దొంగలు అరెస్ట్ - చోరీ సొత్తు స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** గోపాలపురం మండలం, సాగిపాడు గ్రామంలో ఓ ఇంట్లో చోరబడి ఇద్దరు మహిళలపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డ దొంగలను అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సిఐ బి. నాగేశ్వర్ నాయక్ శనివారం తెలిపారు. గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. ఈనెల 2వ తేదీ రాత్రి సాగిపాడు గ్రామంలో బమిడిపాటి శ్రీనివాస్ ఇంట్లో ఆయన



లేని సమయాన్ని అదునుగా చూసుకుని ముగ్గరు గుర్తు తెలియని దుండగులు ఫేస్ మాస్కులు, టోపీలు ధరించి అతని భార్య శారదను, ఆమె తల్లి సూర్యకాంతంలపై ఇనుప రాడ్లతో విచక్షణరహితంగా కొట్టి, ఆ ఇంట్లోని 40 కాసుల బంగారం, వెండి వస్తువులు, రూ.3.50 లక్షల నగదు దోచుకుపోయిన విషయం తెల్సిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కామవరపుకోట (మం), కొండగూడెంకు చెందిన అంతరాష్ట్ర దొంగ చీకట్ల సతీష్‌ను వేరే కేసులో జంగారెడ్డిగూడెం పోలీసులు రెండ్రోజుల క్రితమే అరెస్ట్ చేసి జైలుకు పంపారని సిఐ తెలిపారు అయితే రెండవ నిందితుడైన రాజమం డ్రిలోని, బొమ్మూరుకు చెందిన షేక్ బాధుల్లా షరీఫ్‌ను, మూడవ ముద్దాయి గోపాలపురం మండలం, తొక్కిరెడ్డిగూడెంకు చెందిన నక్కా కిషోర్‌లను గుడ్డిగూడెం రోడ్డులో పట్టుకున్నామన్నారు. వారు దోచుకున్న 40 కాసుల బంగారం, వెండి వస్తువులు రూ.2.70 లక్షల నగదును స్వాధీన పర్చుకున్నామన్నారు. వీరిద్దర్ని రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ దోపిడీ కేసులో ముద్దాయిలను అనతికాలంలోనే చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుంచి బంగారం, నగదు, వెండిని స్వాధీనం చేసిన ఎస్సై సతీష్‌ను, సిబ్బందిని సిఐ నాయక్ అభినందించారు.

## రిజర్వాయర్ల అభివృద్ధి పనులకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలి

### జలవనరుల మంత్రిని కోరిన రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మంత్రి నిమ్మలకు వినతి పత్రం అందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రైతులు, ప్రజలకు లబ్ధి చేకూరేవిధంగా పీలేరు మండిపల్లె నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవిపల్లె రిజర్వా యర్‌లో హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ బ్యా లెన్స్ పనులను పూర్తి చేసేందుకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి శనివారం విజయవాడలోని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో ఉన్న చెరువుల మరమ్మత్తు పనులు, తాగునీటి సమస్య ఇరిగేషన్ సమస్య లను పరిష్కరించేందుకు చర్యలు చేప ట్టాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. హెచ్ఎన్ ఎస్ఎస్ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి అడవిపల్లె రిజర్వయిర్‌కి నీళ్ల ఇవ్వాలన్నారు.

## గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందే: పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందేనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్నే గ్రూప్1 విషయంలోనూ పాటించాలని షర్మిల కోరారు.

ఇదే విషయమై కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆమె వెల్లడించారు. గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికపై షర్మిల మరోసారి సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. 81 పోస్టుల భర్తీకి మార్చి 17న ఏపీపీఎస్సీ గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,48,881 మంది దరఖాస్తు చేసుకోగా 4,496 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. గ్రూప్2 తరహాలో గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలన్న డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో.. త్వరలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగోతున్నాయి. అయితే.. గ్రూప్2 తరహాలోనే 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. వారికి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అండగా నిలిచారు. అభ్యర్థుల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి 6 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 1.ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్రంలోని గ్రూప్1 అభ్యర్థుల పక్షాన మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. గ్రూప్2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్ని, గ్రూప్ 1 మెయిన్స్‌కి సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాం.

2.జీవో నంబర్ 5 ప్రకారం.. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీకి ఉంది. ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉంది. 3.89 పోస్టులకు మీరు ఇచ్చిన 1:50 రేషియో ద్వారా 4450 మంది మెయిన్స్‌కి అర్హత పొందారు. 1:100 రేషియో లెక్కన పిలిస్తే.. మరో 4450 మందికి అవకాశం దక్కుతుందని అభ్యర్థులు ఆశ పడుతున్నారు. 4.గ్రూప్2, గ్రూప్1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్‌లోనే పరీక్షలు నిర్వహించడం లాంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్1 ఉద్యోగాలు మళ్లీ పోతే ఇప్పట్లో ఇక నోటిఫికేషన్ ఉండదని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ నీ కలిసి విజ్ఞప్తి చేసినా.. ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

6.గ్రూప్1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల కాకముందే.. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిశీలించి, న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల ట్వీట్ చేశారు. డిప్యూటీ కలెక్టర్ పోస్టులు9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్18, డీఎస్పీ (సివిల్) 26, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్6,

డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ 1, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్1, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ II 1, ఎక్సైజ్ సూపరింటెండెంట్ 1, గ్రూప్1 ఖాళీలు ఉన్నాయి.

## ట్రోలర్స్‌పై కఠిన చర్యలు తీసుకోండి: స్పీకర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డివాసు విజ్ఞప్తి

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే అదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో శూన్యగంట సమయంలో స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన వ్యాఖ్యల్నే ట్రోల్ చేశారని, గత స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా



ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరి పించాలని వాసు కోరారు. సోషల్ మీడియాలో అసభ్య కర పోస్టులు పెట్టేవారికి శిక్ష పడేలా చట్టాలను సవరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. శాసనసభలో జీరో అవర్‌లో మాట్లాడిన ఆమె అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియా పోస్టుల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తెదేపా వాళ్లనే కాకుండా అన్ని పార్టీల నేతలనూ సోషల్ మీడియా సైకోలు ఇబ్బంది పెడుతున్నారని సభాపతి దృష్టికి తీసుకెళ్లారు.

# తిరుమల సమాచారం

## తిరుపతిలో అచ్యుతం, శ్రీపథం సముదాయాల నిర్మాణాలపై ఆరోపణలు

**తిరుమల,నవంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంక టేశ్వరస్వామి దర్శ నార్థం తిరుమలకు దేశవిదేశాల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింప వుతున్న నేపథ్యంలో తిరుపతిలో గతంలో ఉన్న గోవిందరాజ స్వామి సత్రాలు కూల్చి వేసిన గత ధర్మకర్తల



మండలి ఇప్పుడు కొత్తవి నిర్మాణంలో కాలయాపన జరుగుతోంది. ఇక్కడ సామాన్యభక్తులకు సౌకర్యంగా ఉన్న సత్రాలను పురాతనం పేరుతో గత ధర్మకర్తలమండలి కూల్చివేసి కొత్తవి నిర్మించాలని గత ఏడాది సెప్టెంబర్‌లో నిర్ణయించారు. అయితే ఈ పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న పురాతన గోవిందరాజస్వామి సత్రాలు 2,3 లను 2016లో 10కోట్ల రూపాయలు వ్యయం చేసి మరమ్మతులు చేపట్టారు. అయితే వీటి స్థానంలో 600కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతిసముదాయాలు నిర్మించేందుకు 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు ఆమోదించింది.

అధునాతనంగా అన్ని సౌకర్యాలతో ఈ వసతిసముదాయాలు నిర్మాణం జరిగితే రైల్వేస్టేషన్‌కు,ఆర్టీసి బస్టాండుకు యాత్రికులకు మరింత సౌలభ్యంగా ఉంటుందనేది వాదన. అయితే ప్రస్తుతం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి శనివారం ఈ పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. గత బోర్డులో పెద్దలు కేవలం 10నుండి 15శాతం కమీషన్‌లకోసమే కక్కుర్తిపడి కాంట్రాక్టర్లకు అప్పగించారనే ఆరోపణ చేశారు. దీనిపై 18వతేదీ సోమవారం తిరుమలలో జరిగే ధర్మకర్తలమండలి తోలి సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

### - శ్రీవారిసేవలో హైకోర్టు న్యాయమూర్తులు

**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఏపి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్.హరినాథ్, జస్టిస్ బి.నగేశ్ తెలిపారు.కుటుంబంతో కలసి



శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులు కలగాలి :ప్రముఖులు

**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించి నట్లు ప్రముఖులు తెలి పారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వెంకన్నను టిడ్కో



ఛైర్మన్ అజయకుమార్, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, సినీ సంగీత దర్శకుడు తమన్ వేర్వేరుగా దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హిమగిరులుగా ఏడుకొండలు

**తిరుమల,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవికాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట ,ప్రస్తుతం వరుసగా మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు,సాయంత్రం వేళకూడా తిరుమల ఆలయం,పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తిరుమలలో కార్మికుల కుటీరాలు దగ్ధం

**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమ లలో భవన నిర్మాణ పనులకు కూలీలుగా ఉం టున్న వారికి తాత్కాలిక రేకుల షెడ్డుల్లో ఒకషెడ్డులో విద్యుత్‌షార్టుసర్క్యూట్ జరి గింది. శనివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో ఈ షెడ్డు పూర్తిగా కాలిపోయింది. ఆ



సమయంలో అక్కడ కూలీలు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టంగానీ, పెద్దప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకుని మంటలను ఆదుపుచేశారు.కూలీల బట్టలు, ఇంటి వస్తువులు కాలిపోయాయి.పోలీసులు కేసు నమోదు చేశారు.

## చుక్కల ఛారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగులకు 28న దర్శనం

**తిరుమల,నవంబర్ 16ప్రభాత వార్తప్రతినిధి:** అష్టోత్తర శత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమాలకు రా నున్న దివ్యాంగులకు ఈనెల 28న స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్లు సంస్థాపక ఛైర్మన్ డాక్టర్ వేణు చుక్కల తెలిపారు. దివ్యాంగుల దర్శన యాత్ర



26వతేదీ నుండి 30వరకు సాగుతుందని, ఇందులో బాగంగా తిరుచానూరు, తిరుమల శ్రీవారి దర్శనం చేయిస్తున్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

"e"-Procurement Tender Notice

VMRDA invites the following tender on "e" Procurement Platform

| Sl.No | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1. | 20/2024-25/EE-IX/VMRDA, dt.15.11.2024 | 18,22,034/- | 30-11-2024-3:30PM |
| 2. | 21/2024-25/EE-IX/VMRDA, dt.15.11.2024 | 18,22,034/- | 30-11-2024-3:30PM |
| 3. | 22/2024-25/EE-IX/VMRDA, dt.16.11.2024 | 25,44,664/- | 30-11-2024-3:30PM |
| 4. | 23/2024-25/EE-IX/VMRDA, dt.16.11.2024 | 25,44,664/- | 30-11-2024-3:30PM |

For details logon to www.apeprocurement.gov.in

Sd/- Metropolitan Commissioner

VMRDA

17-11pg6exHMNWJQE.qxd:17-11pg6exHMNWJQE.qxd 1/1/02 7:29 AM Page 1



# శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయండి

## - రాయలసీమ జిల్లా నుంచి సంస్థలను తరలించడం ఆపండి : ఉద్యమకారుల నిరసన



అనంతపురంలో స్వాతంత్ర్య సమరయోధుడు పప్పూరు రామాచార్యులు విగ్రహం ఎదుట నిరసన చేస్తున్న ఉద్యమకారులు

**అనంతపురం, నవంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** శ్రీబాగ్ ఒప్పందం (1937, నవంబర్ 16) జరిగిన రోజు కాబట్టి ప్రతి నవంబర్ 16న రాయలసీమ ప్రాంత హక్కు దినోత్సవం జరుపుకోవడం రాయలసీమ ప్రాంత ఉద్యమకారులకు ఆనవాయితీగా వస్తోంది అని వక్తలు అభిప్రాయ పడ్డారు. అనంతపురం జిల్లా కేంద్రం లోని కోర్టు రోడ్డులో ఉన్న స్వాతంత్ర్య సమర యోధులు పప్పూరు రామాచార్యులు విగ్రహం వద్ద శనివారం రాయలసీమ జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తమ హక్కుల సాధన కోసం తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం, హంద్రీనీవా కాలువ వెడల్పు, గుండ్రేవుల వేదవతి ప్రాజెక్టులను నిర్మించడం, కృష్ణనదిపై తీగెల వంతెన నిర్మాణం బదులుగా బ్రిడ్జి కం బ్యారేజీ వెంటనే నిర్మించానలి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతం నుంచి తరలించే ప్రయత్నిస్తున్న లోకాయుక్త, హెచ్ఆర్సి, కర్నూలు నేషనల్ లా యూనివర్సిటీ, కడపలోని అనంత ప్రగతి గ్రామీణ బ్యాంక్ హెచ్ ఆఫీస్ బిల్డింగ్‌ను, కొప్పర్తికి కేంద్రం కేటాయించిన టెక్నాలజీ సెంటర్‌ను అమరావతికి తరలించడాన్ని రాయలసీమ ప్రాంత ఉద్యమకారులైన తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, రామ్‌కుమార్‌లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ జిల్లా నేత రామ్‌కుమార్, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, లాయర్ ప్రకాష్, రాయలసీమ ఉద్యమకళాకారులు సిగిలిరేవు రామాంజినేయులు, ఇతర మిత్రులు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, అల్తాఫ్, నాగేంద్ర, పుట్లూరు బాస్కర్‌రెడ్డి, నూర్ మహ్మద్ పాల్గొన్నారు.

# ఆలయం అద్భుతం..

# అభివృద్ధి మాటేమిటి?

## శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యేతో శృంగేరి పీఠాధిపతి మాటా మంతి



శ్రీకాళహస్తిలో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతీ స్వామికి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** సుమారు 12 సంవత్సరాల తరువాత శృంగేరీ పీఠానికి సంబంధించిన పీఠాదిపతుల సామాజిక సంస్కరణ పాదయాత్ర ప్రారంభం అయ్యింది. శనివారరం శృంగేరీ పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతీ స్వామి దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు స్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆయనకు జీవనది స్వర్ణముఖి నది వద్ద స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు. వేదపండితులు, అర్చకులు స్థానికులు ఘనస్వాగతం పలికారు.ఆలయంలోని కంచుగడప నుంచి ప్రవేశించిన విధుశేఖర్ భారతీస్వామి స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డితో మాటా మంతి సాగించారు. ఆలయం సౌందర్యంను గమనించిన శృంగేరీ పీఠాధిపతి విధుశేఖర సరస్వతి మాట్లాడుతూ ఆలయం నిర్మాణం అత్యధ్భుతం అన్నారు.ఇలాంటి ఆలయాలు ఉత్తరభారతంలో లేదన్నారు. అయితే ఇక్కడ అభివృద్ధి కూడా గణనీయంగా ఉన్నట్లు అని పిస్తుందన్నారు. ఆలయంలో పరిపాలనను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి స్వామి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన తండ్రి మొదట శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. తాను ఆలయం అభివృద్ధికి భక్తుల సదుపాయాలకు సంబంధించి పలు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు స్వామిజీకి వివరించారు.ఆలయంలో సంప్రదాయాలు బాగున్నాయని ఆచార వ్యవహారాలు చక్కగా ఉన్నాయని శృంగేరీ పీఠాధిపతి అభినందించారు.

**స్వామిజికి ఘనస్వాగతం:** శ్రీకాళహస్తి దివ్యక్షేత్రానికి శృంగేరీ పీఠాధిపతి రాక సందర్భంగా పట్టణంలోని తేరువీధిలో నిత్యకళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేసారు. మామిడి తోరణాలు, అరటి చెట్లతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. స్వర్ణముఖి నది వద్ద ఆయనకు స్వాగతం ఏర్పాటు చేసారు. అక్కడ నుంచి దేవస్థానం సమాచార కేంద్రం మీదుగా తేరువీది బిక్షాల గాలిగోపురం లోంచి రంగుల గోపురం మీదుగా పాతాళ వినాయకుని దర్శించుకొని కంచుగడప వద్దకు వచ్చారు. ఆయన రాక సందర్భంగా ఓం కార నాదంతో కాషాయ జెండాలతో ముస్తాబు చేసారు.కాగా ఆయనకు పూర్ణకుంభంతో వేదపండితులు, ఆలయాధికారులు, రాజకీయ నాయకులు స్వాగతం పలికారు.స్వామిజీ దర్శనం కోసం భక్తులు తహ తహ లాడారు.

పలుమార్లు భక్తులు స్వామి ప్రసన్నం కోసం తోసులాట చోటు చేసుకుంది.

**అంతరాలయ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన శృంగేరీ పీఠాధిపతి భక్తి శ్రద్దలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. కాగా స్వామి శిఖర దర్శనం చేసుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో సత్కరించారు.ఆలయ ఇఓ బాపిరెడ్డి,శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దంపతులు శేష వస్త్రాలను స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, ఎఇఓలు లోకేష్ రెడ్డి, శ్రీ హరి, హేమమాలిని, ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎసి కస్తూరి,శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు రాజకీయ రంగినేని చెంచయ్యనాయుడు, కంఠారమేష్,బి.రేణుకాదేవి,వాకచర్ల గుర్రప్పశెట్టి తదితర నాయకులున్నారు.

# దుర్గమ్మ శక్తితోనే పరమేశ్వరుని కర్తవ్య నిర్వహణ

## - దుర్గమ్మ అనుగ్రహంతోనే అర్జునుడికి విజయం

## - కనకదుర్గానందలవారి ప్రవచనామృతంలో బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు





శ్రీరంగశాయి కీర్తనకు కూచిపూడి నృత్యశైలితో అలరిస్తున్న కళాకారిణి



నిత్యాన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 16, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి అనుగ్రహంతోనే పరమేశ్వరుడు కర్తవ్య నిర్వహణ చేస్తుంటాడని, శ్రీ మహాభారతంలో అర్జునుడి విజయం వరించడానికి దుర్గమ్మవారి అనుగ్రహమే కారణమని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు వెల్లడించారు. శనివారం విజయవాడ కెబిఎన్ కళాశాలలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఎస్‌కెపివివి హిందూహైస్కూల్ కమిటీ సంయుక్త నిర్వహణలో జరిగిన శ్రీ కనకదుర్గాలహరి ప్రవచనామృత కార్యక్రమం ఆద్యంతం దుర్గమ్మ వైభవాన్ని చాటింది. అపర శంకరులు జగద్గురువు ఆదిశంకరాచార్య విరచిత కనకదుర్గాలహరి శ్లోకాలను ఆశువుగా వల్లిస్తూ వాటి అర్థాన్ని సరళభాషలో భక్తులకందించారు. దుర్గ నామస్మరణతో కష్టాలన్నీ పటాపంచలవుతాయని వివరించారు. సృష్టిలోని ప్రతి అణువులోనూ దుర్గమ్మవారి శక్తి దాగివుందని ప్రవచించారు. శక్తిచైతన్యాన్ని గుర్తించే ఆత్మచైతన్యాన్ని సాధించడమే శ్రీ అమ్మవారి ఉపాసనలో దాగివున్న మర్మమని సూక్ష్మీకరించారు. శ్రీ అమ్మవారి సౌందర్యమే శాశ్వతమని మిగిలినవన్నీ అశాశ్వతాలేనన్నారు. శ్రీ అమ్మవారికి చేసే భక్తితో మనం చేసే పూజలన్నీ సమాజహితమే పరమార్థం కావాలని సూచించారు. ఈ ప్రవచన కార్యక్రమం ఆదివారం కూడా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఇఓ తెలిపారు. ముందుగా ఈ ప్రవచానమృత కార్యక్రమానికి బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య, కెబిఎన్ కళాశాల కార్యదర్శి టి శ్రీనివాసు లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రవచన కార్యక్రమం అనంతరం గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు. దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శనివారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

# బిహెచ్ఇఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలి

## కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్





**వెంకటగిరి, నవంబర్ 16, (ప్రభాతవార్త)** మన్నవరం గ్రామం వద్ద బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ, దుగరాజపట్నం ఓడరేవు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ తెలిపారు. వెంకటగిరి పట్టణం పోలేరమ్మ గుడి కూడలి వద్ద బీహెచ్ఈఎల్, దుగరాజపట్నం ఓడ పనులను ప్రారంభించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ, అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్రపతి ఆమోద ముద్రతో ప్రారంభించినట్లు తెలిపారు. అయితే వీటి పనులను అర్థాంతరంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆపినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు బిహెచ్ఇఎల్ ఫ్యాక్టరీ పనులను మొదలు పెట్టించకపోగా పోగా పోలవరం అమరావతి కృష్ణా నీళ్ల పెన్నకు తెప్పిస్తానని ఏవేవో చెబుతు కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు బిజెపి తెలుగుదేశం ప్రభుత్వాలు తీసుకెళ్లినట్లు విమర్శించారు. బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ పనులు పూర్తయితే నిరుద్యోగ సమస్య తీరుతుందని తెలిపారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఆకలితో అలమటిస్తున్నట్లు తెలిపారు. పేద చిన్న రైతు కుటుంబంలో పుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ ఫ్యాక్టరీ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ముందుగా పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### శివరాత్రికి సన్నాహాలు:

### మైక్రో విధానాలతో సదుపాయాలు

## పాలకమండలిలో వివిపిలకు అవకాశం

**శ్రీకాళహస్తి,నవంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణపై స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులు, ఆలయ అర్చకులు, వేదపండితులతో శనివారం సమావేశం హాలులో సమీక్షించారు. శివరాత్రికి సంబంధించి గత ఐదేళ్ళలో జరిగిన విధానాలు, చేసిన ఖర్చులకు సంబంధించి ఒక్కొక్క అంశానికి సంబంధించి చర్చించారు. ఆలయ ప్రాధన్యత, ప్రాశస్త్యంను మిక్కిలి ఇనుమడింపజేయుటకు ఆర్థికంగా ఆలయాన్ని మరింత బలోపేతం చేయటానికి సంబంధించిన చర్చలు జరిపినట్లు సమావేశానంతరం శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి, ఇఓ టి.బాపిరెడ్డి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి ప్రధానార్చకులు సంబంధం గురుకుల్స్ వివరించారు. ఆలయ సమావేశం హాలులో అధికారులతో సమీక్షించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను తెలిపారు.

# స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్‌గా జీవీ రెడ్డి



**విజయవాడ.నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గా జీవీ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 3వ అంతస్థు లో ఏపీఎస్ఎఫ్ఎల్ కార్యాలయంలో ం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ కనెక్షన్లను రెండేళ్ల కాలంలో యాభై లక్షలకు పెంచుతామన్నారు. నాకు చైర్మన్ గా అవకాశం కల్పించిన పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురంధేశ్వరి లకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 2014లో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపి ఫైబర్ నెట్ ను ప్రారంభించారన్నారు. ఇది సర్వీస్ ప్రొవైడర్ కేబుల్ నెట్ వర్క్ అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక ఏపీఎస్ఎఫ్ఎల్ అని అన్నారు. ఇప్పటి వరకు ఆరు లక్షల కేబుల్ కనెక్ష న్లు మాత్రమే ఉన్నాయన్నారు. వీలైనంత వరకు క్వాలిటీ సర్వీస్ లు ఇచ్చి ప్రజల ఆదరణ పొందుతామన్నారు. ప్రైవేట్ కంపెనీ సర్వీస్ ప్రొవైడర్లకు పోటీగా ప్రజలకు సర్వీస్ లు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం లో ఏం జరిగింది, ఏం చేశారనే అంశాల పై త్వరలోనే ఆధారాలతో మాట్లాడతానన్నారు. ఎపి ఫైబర్ నెట్ ను ప్రజలకు చేరువ చేయడంలో తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇంటర్ నెట్, ఫోన్, కేబుల్ పూర్తి క్వాలిటీ తో అందిస్తామన్నారు. నేడు వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది సహజంగా మారి పోయిన తరుణంలో నెట్ కనెక్షన్ అందరికీ ఆవశ్యకమైందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఈ సేవలు అందాల్సి న అవసరం ఉందన్నారు.

2014 లో ప్రారంభ సమయంలో బాగా కనెక్షన్లు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల చాలా మంది ప్రైవేటు సంస్థ లకు కనెక్షన్ల కోసం మళ్లారన్నారు. మళ్లీ పూర్తి క్వాలిటీ తో ప్రసారాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. యాభై లక్షల కనెక్షన్లు రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో అక్రమాల పై అధ్యయనం చేసిన తరువాత స్పందిస్తానన్నారు.

ప్రజలకు నాణ్యమైన ప్రసారాలు అందచడం పైనే ప్రస్తుతం మా ఆలోచనలు, ప్రణాళికలు ఉన్నాయన్నారు. చైర్మన్ ను అభినందించిన వారిలో రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, గాలి భానుప్రకాష్, బీఎన్ విజయ్ కుమార్, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, కొండ్రు మరళీ మోహన్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, నాయకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పాతూరి నాగభూషణం తదితరలు ఉన్నారు.

# మూడుముక్కలాటతో అమరావతికి ఎలాంటి పెట్టుబడి పెట్టే సంస్థలు రాలేదు

## - మీడియాతో మంత్రులు పి,నారాయణ, పి. కేశవ్



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ?గత ప్రభుత్వ క్షుద్రరాజకీయాలు, మూడు ముక్కలాటతో అమరావతికి ఎలాంటి పెట్టుబడి పెట్టే సంస్థలు రాలేదని మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్‌మీడియాతో అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అమరావతికి వచ్చేందుకు సంస్థలు ఆసక్తిగతంలో భూకేటాయింపులు చేసిన సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఆర్డీయేకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.అమరావతికి పెట్టుబడులు రాబట్టే అంశంపైమంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలుసమావేశం నిర్వహించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామనని తెలిపారు.గత ప్రభుత్వం ఆడిన మూడుముక్కలాట తో అమరావతిలో భూములు పొందిన సంస్థలు నిర్మాణాలు ప్రారంభించేందుకు ముందుకు రాలేదన్నారు మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో అమరావతిలో భూములు కేటాయించిన వివిధ సంస్థలతో సంప్రదింపులు జరపా లని సీఆర్డీఏ అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు..సచివాలయంలోని రెండో బ్లాక్ లో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. రాజధానిలో భూకేటాయింపులకు సంబంధించి ఆరుగురు మంత్రులు, అధికారులతో మంత్రివర్గ ఉపసంఘం ప్రభుత్వం..ఈ ఉపసంఘం మొదటి సమావేశం సచివాలయంలో ఏర్పాటుచేసింది,ఈ సమావేశం నిన్న జరిగింది. ఇందులో అనేకంశాలపై చర్చించామన్నారు.. రాజధానిలో 201419 మధ్య కాలంలో సుమారు 130 సంస్థలకు సీఆర్డీఏ భూకేటాయింపులు చేసింది..ఏయే సంస్థలకు ఎక్కడెక్కడ ఎంతెంత భూకేటాయింపులు చేసారనే దానిపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించినట్లు మంత్రి తెలిపారు...గతంలో భూములు కేటాయించిన సంస్థలతో చర్చించాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించామన్నారు.గత ప్రభుత్వ మూడుముక్కలాటతో భూములు పొందిన సంస్థలు నిర్మాణానికి ముందుకు రాలేదన్నారు...అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వారికి నమ్మకం వచ్చిందన్నారు.

## పోలీసు బ్యాడ్జీల్లో మార్పులు..

## ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖ బ్యాడ్జీల్లో మార్పులు చేస్తూ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఇటీవలే పోలీసు బ్యాడ్జీల్లో వున్న టీఎస్ పేరును టీజీగా మారుస్తూ నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఇందులో భాగంగానే పోలీసు బ్యాడ్జీల్లోనూ మార్పులు తేవాలని నిర్ణయించింది. బ్యాడ్జీలు ఎలా ఉండాలో కూడా సూ చిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పోలీసు శాఖలో ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లు విధిగా ధరించే టీఎస్‌పి (తెలంగాణ స్టేట్ పోలీస్) బ్యాడ్జీల స్థానంలో ఇకముందు టీజిపి (తెలంగాణ పోలీస్) బ్యాడ్జీలుంటాయి. టీఎస్ఎస్‌పి (తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు బలగం) స్థానంలో టీజీఎస్పీ (తెలంగాణ ప్రత్యేక పోలీసు బలగం), డిఎస్‌పిలు, అదనపు ఎస్పీలు వాడే బ్యాడ్జీలు టీ ఎస్పీఎస్ స్థానంలో టీజీపీఎస్‌గా వుంటాయి.

ప్రస్తుతము న్న బ్యాడ్జీలను వెంటనే మార్చేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేసింది. గతంలో ఉమ్మడి ఎపి నుంచి విడిపోయి తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్ర పోలీసులు ఎపిపి స్థానంలో టిఎస్‌పితో పాటు ఇప్పుడున్న బ్యాడ్జీలను ధరించగా ఇకముందు కొత్తగా తయారైన బ్యాడ్జీలను ధరించాల్సి వుంటుంది.

# సామాజిక న్యాయం, లౌకిక విలువలు పెంచేది కాంగ్రెస్ మాత్రమే

### 400 యేళ్ల సిక్కు

### గురుద్వారాలో

### మంత్రి ఉత్తమ్‌కుమార్ పూజలు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** దేశంలో సామాజికన్యాయం, లౌకిక విలువలు పొందించి మనిషిని మనిషిగా చూసే సమసమాజ నిర్మాణం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని తెలంగాణ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం నాందేడ్ లోని 400 యేళ్ల క్రితం నిర్మించిన సిక్కు గురు ద్వారాలో ఆయన పూజలు నిర్వహించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చందనం రంగు తలపాగ, కండువా భుజంపై వేసుకొని మహారాజ రంజిత్‌సింగ్ నిర్మించిన దేవాలయంలో ప్రార్థన చేశారు. అనరతం ఆయన మాట్లాడుతూ ఇక్కడే సిక్కుల చివరి గురువు ఇక్కడే జీవితాంతం నివాసం ఉండే వాడని ఆయన నడయాడిన నేలపై తిరగడం అదృష్టంగా భావిస్తు న్నానని అన్నారు. మహారాష్ట్రలో ప్రస్తుతం జరిగే ఎన్నికలు కేవలం మహారాష్ట్రకు మాత్రమే కాదు ఆర్థిక రాజధాని ముంబాయికి కొత్త పాలకులు ఎన్నుకొనే పవిత్ర కార్యక్రమమని అందుకే దేశం మొత్తం ఆసక్తితో దీనిని చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమం కోసం ఓటు వేస్తారో లేక విద్వేషం నింపి సమాజాన్ని దేశాన్ని ఆర్థికంగా ఎదుగకుండా చేసే శక్తులకు ఓట్లు వేస్తారో ఆలోచించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి సుమారు 203 సీట్లు గెలిచే అవకాశం ఉందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు. గుజరాత్‌కు మహారాష్ట్ర పరిశ్రమలను తరలించినా ఇక్కడి బిజెపి కూటమి ప్రభుత్వం అడ్డుకోలేదని ఒక వేళ ఇక్కడ బిజెపియేతర పాలకులు ఉంటే మీ నుంచి పరిశ్రమలు గుజరాత్‌కు తరలిపోయేవా అని ప్రశ్నించారు. తెలంగాణలో వ్యవసాయం అభివృద్ధికి రెండులక్షల రూపాయలు రుణాలు మాఫీచేశామని, ప్రతి మహిళకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ ఇస్తున్నామని అంతేకాదు నవోదయ వంటి మేలికరకం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. మహారాష్ట్రపై కాంగ్రెస్ దార్శనికతను ఎత్తిచూపుతూ పార్టీ ఐదు హామీలను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# పార్ట్‌టైం ఉద్యోగం పేరిట హైదరాబాదీకి టోకరా

## సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన ఇద్దరు మోసగాళ్లు

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** పార్ట్ టైం ఉద్యోగం పేరిట హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తికి లక్షా 61 వేల 378 రూపాయలు టోకరా వేసిన ఇద్దరు చీట ర్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి ధార కవిత శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌కు మూడు నెలల క్రితం తెలంగాణ ఐడి పేరిట ఒక మెసేజ్ వచ్చింది. ఇందులో పార్ట్ టైం ఉద్యోగాలు వున్నాయని వుంది. ఆసక్తి వున్న వా రు సంప్రదించాలని కోరారు. దీంతో ఈ వ్యక్తి ఫోన్‌లో మెసేజ్ పంపిన వ్యక్తులతో మాట్లాడాడు. అనంతరం వారు చెప్పినట్లుగా మొదట కొంత మేర పెట్టుబడులు పెట్టా డు. ఇందులో కొంతమేర లాభాలు రావడంతో బాధితుడికి నమ్మకం కలిగి మోసగాళ్లు చెప్పినట్లుగానే లక్షా 61 వేల 378 రూపాయలు వారి ఖాతాలో జమాచేశాడు. దీ ని తరువాత మరింత పెట్టుబడులు పెట్టాలని సదరు మోసగాళ్లు కోరారు. అయితే తనకు లాభాలు చూపాలని బాధితుడు కోరగా ఫోన్‌లో డిస్‌ప్లేలో చూపారు. అయితే వీటిని డ్రా చేసుకునే అవకాశం ఇవ్వలేదు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టిన సైబర్ క్రైం పోలీసులు ఈ మోసానికి పాల్పడ్డ వ్యక్తులు మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కొప్పరగాంకు చెందిన కృష్ణ బాబన్ రావు పవార్ (43), రమాకాంత్ జీవన్ ధన్వాడే (30)గా తేలింది. వీరి కోసం ఆరా తీయగా అప్పటికే పారిపోయారు. అయితే వీరిపై నిఘా వుంచగా ఈ నెల 15వ తేదీన నగరం లోని గచ్చిబౌలికి ఇద్దరు వచ్చి స్థానిక బ్యాంకులో ఖాతాలు తెరిచేందుకు ప్రయత్నిస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ఇద్దరిని విచారించగా తమ నేరాన్ని అం గీకరించారు. వీరి వద్ద నుంచి ఒక లాప్‌టాప్‌తో పాటు 10 సెల్‌ఫోన్లు, తొమ్మిది డెబిట్ కార్డులు, 11 చెక్ బుక్కులు, షెల్ కంపెనీలకు చెందిన మూడు స్టాంపులు లభ్య మయ్యాయి. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ తరహా మోసాల పట్ల అన్ని వర్గాల వారు అప్రమత్తంగా వుండాలని డిసిపి కవిత కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు

## వివేక్ రామస్వామి కీలక సంకేతాలు

### వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీగా కరోలిన్ లేవిట్

**వాషింగ్టన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్ ట్రంప్ తన కేబినెట్‌లో భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి కీలకబాధ్యతలు కేటాయించారు. ఈక్రమంలోనే వివేక్ వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. అగ్రరాజ్య ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీగా కోతలు విధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఫ్లోరిడాలోని ట్రంప్ ఎస్టేట్ మారలాగోలో జరిగిన ఒక కార్యక్రమంలో వివేక్ రామస్వామి కూడా పాల్గొన్నారు. అక్కడే వివేక్ మాట్లాడుతూ లక్షలమంది ఫెడరల్ బ్యూరోక్రాట్లను బ్యూరోక్రసీనుంచి సామూహికంగా తొలగించే స్థాయిలో తనతోపాటు ఎలాన్ మస్క్ కూడా సిద్ధంగా ఉన్నామని, అలా ఈ దేశాన్ని పరిరక్షించాలనుకుంటున్నట్లు ఉద్యోగాల కోతలపై ముందే సంకేతాలిచ్చారు. ఎలాన్ మస్క్ గురించి తెలుసోలేదో కానీ ఆయన ఉలి తీసుకురాలేదు. రంపం తెచ్చారు. మేం దాన్ని బ్యూరోక్రసీకి వాడాలనుకుంటున్నామని నాలుగేళ్లలో మన దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతూ వచ్చిందని, మనం ఇపుడు పతనం అంచున ఉన్నామని ఆయన గుర్తుచేసారు. ఈపరిస్థితుల్లో మనం ఎంత మాత్రం కొనసాగకూడదని మందిరాంజులు ముందున్నాయన్నారు. అమెరికాలో కొత్తపొద్దు పొడుస్తోందని నిబద్ధత, కఠిన క్రమంతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మేం సిద్ధం అవుతున్నామన్నారు. జాతితో సంబంధం లేకుండా నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ఆశయమని రామస్వామి అన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ తన గెలుపుకోసం కృషిచేసిన వారిని కీలక పదవుల్లో నియమిస్తున్నారు. ఈక్రమంలోనే టెస్లా



అధిపతి ఎలాన్‌మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిలకు తన కమిటీలో చోటు కల్పించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డోజ్)కు సంయుక్త సారథులుగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో వీరు కీలక మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ డోజ్ విభాగం కోసం ఉద్యోగుల నియామకాలు కూడా ప్రారంభించారు. ఈ క్రమం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది. మస్క్, వివేక్‌లు 80 గంటలు పనిచేసేవారు హై ఐక్యూ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పోస్టులో స్పష్టం చేయడం చర్చనీయాంశంగా మారింది.


ఇపుడు శ్వేతసౌధం మీడియా కార్యదర్శిగా పిన్నవయస్కురాలైన మహిళను నియమించారు. 27 ఏళ్ల కరోలిన్ లేవిట్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగానే కరోలిన్ తన బాధ్యతలు చేపడతారు. అమెరికా చరిత్రలోనే ఈ బాధ్యతలు నిర్వర్తించనున్న అతిచిన్న వయస్కురాలు లేవిట్ అని తేలింది. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రచారానికి జాతీయ మీడియా కార్య దర్శిగా కరోలిన్ పనిచేసారు. అంతకుముందు ట్రంప్ హయాంలో వైట్‌హౌస్‌లో అసిస్టెంట్‌ప్రెస్ సెక్రటరీగా కూడా పనిచేసారు.



# భారత్ అధికారులతో అర్ష్ దల్లా అరెస్టుపై చర్చలు

## కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ

**ఒట్టావా, నవంబరు 16:** భారత ప్రభుత్వం టెర్రరిస్టుగా ప్రకటించిన ఖలిస్థానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక మంత్రివర్గ సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోందని కాబట్టి ఆ విషయమై ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు. అక్టోబరు 27, 28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిపిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, అపహరణ సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలు కేసులను జాతీయవిచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది, గుర్తుతెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.



## తమిళనాడులో పెరుగుతున్న శీతాకాలం వైరస్‌లు

**చెన్నై, నవంబరు 16:** శీతాకాలం ప్రవేశించి ఉధృతంగా చలిపెరగడంతో వైరస్ కేసులు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. 75శాతానికి పైగా ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతున్నట్లు వైద్య అధికారులు గుర్తించారు. తమిళనాడులోని 38 జిల్లాల్లో 326 మందిపై పరీక్షలునిర్వహిస్తే ఇన్‌ఫ్లుయేంజా ఎహెచ్‌వన్‌ఎన్1, ఎహెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయేంజా బితో సహా పదిరకాల వైరస్‌లను గుర్తించారు. ఎక్కువగా జలుబు దగ్గు శ్వాసకోస ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 75.4శాతం మందికి జలువు సోకిందని, ఇందుకు వైరస్‌లే కారణమని 44శాతం మందికి ఇన్‌ఫ్లుయేంజా వైరస్‌లు సోకినట్లు వైద్య అధికారులు తెలిపారు. అంటువ్యాధుల రేటు అంత భారీ స్థాయిలో లేకపోవడంతో ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్లుగా కాకుండా ఒపిడి విభాగంలోనే చికిత్సలు అందిస్తున్నారు. రోగులు కూడా ఔట్‌పేషెంట్ చికిత్సకే మొగ్గుచూపిస్తున్నారు. వర్షాకాలంలో ఈవైరస్ ఎక్కువగా వ్యాపిస్తుందని భయపడేంత నష్టం లేదని ప్రజారోగ్యశాఖ స్పష్టం చేసింది.

# గత పాలకుల పాలసీలు ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే

## ప్రధాని నరేంద్రమోడీ ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ఓటుబ్యాంకు రాజకీయాలకోసమే గత ప్రభుత్వాలు పాలసీలు తెచ్చాయని తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వం పైప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం జరిగిన ఒక సదస్సులోప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదం తదితర అంశాలను తమ ప్రభుత్వం ఎలా ప్రతిఘటిస్తున్నదీ వివరించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోడీ వీక్షించారు. తర్వాత మాట్లాడుతూ ఆ సమయంలోభారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారని, కానీకాలం మారిందని, ఇపుడు ఉగ్రవాదులు వారి సొంత గడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారని, భయం భయంగా బతుకుతున్నారని, ఇక వారు మనల్ని ఎప్పటికీ భయపెట్టలేరని చెప్పిన మోడీ అదే సమయంలో విపక్షాలపై విమర్శల దాడిచేసారు. ఇపుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయని కానీఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశం ఇచ్చారని, గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాలకోసం పాలసీలను తీసుకొచ్చాయని, ఆపరిస్థితిని మేం పోగొట్టామని ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని, మా విధానాలతోప్రజలను ఆశావహ దృక్పథంవైపు నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రజలచేత



ప్రజలకొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల కోసం ఎక్కువగా ఖర్చుచేయాలని వారి కోసం ఎక్కువగా పొదుపుచేయాలనేదే మా విధానం అని మోడీ అన్నారు.



# డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చే యోచన లేదు

## అమెరికాకు ఇరాన్ సందేశం

**టెహ్రాన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్‌పై వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. దీని వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు రావడంతో అగ్రరాజ్యం గట్టిగా హెచ్చరించింది. ఈ క్రమంలోనే టెహ్రాన్ స్పందిస్తూ.. తమకు అలాంటి ఉద్దేశం లేదని చెప్పింది. ఈ మేరకు బైడెన్ సర్కారుకు సందేశం పంపినట్లు తాజాగా న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. దంతో అప్పట్లో ఆయన ప్రచార బృందం ఓ ప్రకటన విడుదల చేసింది. 'యుఎస్‌లో అస్థిరత, గందరగోళాన్ని సృష్టించాలని ఇరాన్ ప్రయత్నిస్తుంది. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కచ్చితమైన ముప్పు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ కార్యాలయం హెచ్చరించింది' అని అందులో పేర్కొంది. ట్రంప్ హయాంలో 2020లో జరిగిన ఇరాన్ మేజర్ జనరల్ ఖాసీం సులేమానీ హత్యకు ప్రతీకారంగానే టెహ్రాన్ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే ఈ యేడాది సెప్టెంబరులో బైడెన్ ప్రభుత్వం టెహ్రాన్‌కు గట్టి హెచ్చరికలు చేసింది. ట్రంప్‌నకు హానీ తలపెట్టాలని చూస్తే దాన్ని యుద్ధాన్ని ప్రేరేపించే చర్యగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది.


దీనికి ఇరాన్ స్పందిస్తూ అక్టోబరులో తమ వివరణ పంపించినట్లు తాజా కథనం వెల్లడించింది. 'సులేమానీ హత్య నేరపూరిత చర్యే. అయితే దీనిపై మేం అంతర్జాతీయ న్యాయ మార్గాల్లోనే పోరాటం చేస్తాం.అంతేగానీ, హింస్మాతక ఘటనతో ప్రతీకారం తీర్చుకోవాలనుకోవట్లేదు. ట్రంప్‌ను హత్య చేసే ఉద్దేశం మాకు లేదు' అని ఇరాన్ తమ సందేశంలో పేర్కొన్నట్లు తెలు స్తోంది. ఈ మెసేజ్‌ను ఇరాన్ అధికారులు కూడా ధ్రువీకరించినట్లు సదరు కథనం తెలిపింది. దీనిపై అగ్రరాజ్య అధికారులు ఇంకా స్పందించనప్పటికీ టెహ్రాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నుంచే ఈ సందేశం వచ్చినట్లు సమాచారం.

# మంత్రులు,ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడి

## కిడ్నాప్‌లు, హత్యలపై ధ్వజమెత్తిన మణిపూర్ ప్రజలు



**ఇంపాల్, నవంబరు 16:** కిడ్నాప్‌కు గురయిన మహిళలు, పిల్లల హత్యలపై పెల్లుబికిన నిరసనతో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడులు చేసారు. న్యాయంకోసం డిమాండ్‌చేసారు. కుకీ, మైయిటీ జాతుల వైరంలో రగులుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. గతవారం జిరిబామ్‌లోని బోకోబెరాలో కుకీ మిలిటెంట్లు దాడిచేసారు. కొందరు మహిళలు, పిల్లల్ని కిడ్నాప్ చేసారు. ఈ సందర్భంగా భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది కుకీ మిలిటెంట్లు చనిపోయారు. కిడ్నాప్ అయిన ఒకే కుటుంబానికి చెందిన మహిళలు, పిల్లలతోసహా ఆరుగురిని కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్యచేసారు. ముగ్గురి మృతదేహాలు శుక్రవారం రాత్రి నదిసమీపంలో కనిపించాయి. మృతుల్లో ఒక మహిళ ఒకచిన్నారి ఉన్నారు. దీనితో మైయిటీ వర్గానికి చెందిన ప్రజలు రాజధాని ఇంఫాల్‌లో శనివారం భారీ నిరసన చేపట్టారు. తమ వర్గం హత్యలపై న్యాయ విచారణచేయాలని డిమాండ్ చేసారు. ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేసారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రి సపమ్ రంజన్ నివాసంపై గుంపు దాడికి పాల్పడింది. పశ్చిమ ఇంఫాల్ జిల్లాలోని సగోల్ బంద్‌ప్రాంతంలో సీఎం ఎన్ బీరేన్‌సింగ్ అల్లుడు బిజెపి ఎమ్మెల్యే ఆర్కే ఇమో నివాసం ముందు కూడా ఆందోళనకారులు నిరసన తెలిపారు. హత్యలపై ప్రభుత్వం స్పందించాలని నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. అలాగే కైషామ్‌థాంగ్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే సపం నిషికాంత సింగ్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి నిరసనకారులు చేరుకున్నారు. అయితే రాష్ట్రంలో ఆయన లేరని చెప్పడంతో ఆ ఎమ్మెల్యేకు చెందిన పత్రికా కార్యాలయం భవనంపై దాడిచేసారు. ఈ నిరసనల క్రమంలో మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో నిరవధిక నిషేధిత ఆంక్షలు ప్రకటించారు. ఇంఫాల్ వెస్ట్, ఈస్ట్,బిష్ణుపూర్, తౌబాల్, కక్సింగ్, కాంగ్‌పోక్సి, చుర్‌చంద్‌పూర్‌లో రెండురోజులపాటు, మొబైల్ ఇంటర్నెట్ సేవలు బంద్ చేసారు.



# మస్క్‌కు రష్యాతో ఉన్న సంబంధాలపై విచారణ చేపట్టాలి

## డెమొక్రటిక్ సెనేటర్ల డిమాండ్

**వాషింగ్టన్, నవంబర్ 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంకోసం స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా కృషి చేశారు. దీంతో ఆయనకు ట్రంప్ కీలక బాధ్యతలు అప్పగించారు. మస్క్‌తో పాటు భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ సంయుక్త సారథులుగా నియమించారు. మరోవైపు మస్క్‌పై డెమోక్రటిక్ నేతలు గుర్రుగా ఉన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఆయన బంధంపై సమీక్ష చేపట్టాలని ఇద్దరు డెమోక్రటిక్ సెనెటర్లు బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌ను డిమాండ్ చేశారు. రష్యన్ అధికారులను మస్క్ గత రెండేళ్లుగా కలుస్తున్నారని నివేదికలను ఉటంకిస్తూ వీటిపై సమీక్ష చేపట్టాలని సెనెటర్లు జీన్ షాహిన్, జాక్ రీడ్ జస్టిస్ డిపార్ట్‌మెంట్, పెంటగాన్ సంస్థలకు లేఖ రాశారు. ఈ ఇద్దరు సెనెటర్లు ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఈ సంబంధాలు జాతీయ భద్రతకు ముప్పు అని వారు పేర్కొన్నారు. స్పేస్ ఎక్స్‌కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాలపై దర్యాప్తు చేపట్టాలని కోరారు. బిలియన్ డాలర్ల మేర మస్క్ లబ్ధి పొందారని ఈ వ్యవహారం ఆయన విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని వారు లేఖలో పేర్కొన్నారు. రష్యా ప్రభుత్వ అధికారులకు, సెక్యూరిటీ క్లియరెన్స్ ఉన్న ఏ వ్యక్తికి మధ్య సంబంధాలైనా అమెరికా భద్రతను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మాస్కోతో మస్క్ సంబంధాలపై గత నెల వాల్‌స్ట్రీ జర్నల్ కథనాలు ప్రచురించిన అనంతరం చాలామంది డెమోక్రటిక్ నేతలు ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని బహిరంగంగా కోరుతున్నారు. అయితే దీనిపై దర్యాప్తు చేపట్టాలని అధికారులకు లేఖరాయడం ఇదే తొలిసారి. ఈ వ్యవహారంపై ఇటు స్పేస్ ఎక్స్‌గానీ, అటు పెంటగాన్ గానీ స్పందించలేదు. అయితే ఈఆరోపణలు ఎవరు చేస్తున్నారో తాను కనిపెడతానని ఎక్స్ వేదికగా మస్క్ స్పందించారు.

## శిరోమణి అకాలిదళ్ చీఫ్ పదవికి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా



**చండీఘడ్, నవంబరు 16:** శిరోమణి అకాలి దళ్‌పార్టీ అధ్యక్షపదవికి సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ రాజీనామాచేసారు. ఆ పార్టీప్రతినిధి డాక్టర్ దల్జీత్‌సింగ్ చీమా ఈ విషయాన్ని ప్రకటించారు. ఇటీవలే సిక్కుమత పెద్దలు సుఖ్‌బీర్‌ను ధనకాయ్‌గా డిక్లేర్‌చేసారు. ఆకేసులో ఆయనకు శిక్షపడాల్సి ఉంది. సిక్కుమత సూత్రాలను ఉల్లంఘించినవారిని ధనకాయ్‌గా పిలుస్తారు. ఆకేసులో దోషిగా తేలితే ఆ మతాచారం ప్రకారం శిక్షలువేస్తారు. ఇటీవలే సుఖ్‌బీర్ కుడిపాదానికి ఇటీవల సర్జరీ కూడా జరిగింది. పార్టీ వర్కింగ్ కమిటీకి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామాను అందించినట్లు సీనియర్ నాయకుడు దల్జీత్‌సింగ్ తెలిపారు. దీనితో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు రూటు క్లియర్ అయిందని అన్నారు. తన నాయకత్వంపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సుఖ్‌బీర్ ధన్యవాదాలు తెలిపారు. శిరోమణి అకాలిదళ్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని పార్టీ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షపదవికి ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని పార్టీచీఫ్ దల్జీత్ తెలిపారు. చివరిసారిగా 2019 డిసెంబరు 14న ఎన్నికలు జరిగాయని, వచ్చేనెల డిసెంబరు 14తో ఐదేళ్ల కాలపరిమితి ముగుస్తుందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలోనే అధ్యక్షుడు రాజీనామాచేసారని, నవంబరు 18న వర్కింగ్ కమిటీ సమావేశం అయి రాజీనామాపై పరిశీలనచేసి ఎన్నికలపై ప్రకటన చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఎవరైనా పోటీచేయవచ్చని సభ తుదినిర్ణయం తీసుకుంటుందని ఎవరికి మెజార్టీ ఉంటే వారు అధ్యక్షుడిగా ఎన్నికవుతారని చెప్పారు. పంజాబ్‌లో కీలక అంశాలను పరిష్కరించడంలోనూ రాజకీయ సవాళ్లను ఎదుర్కొనడంలోను సాద్ పార్టీ విమర్శలపాలవుతోంది. ఈక్రమంలో బాదల్‌రాజీనామా కీలక పరిణామంగా చెపుతున్నారు. పార్టీ పునరుజ్జీవనానికి ప్రాధాన్యతా క్రమాలను మరోసారి హైలైట్‌చేస్తూ పటిష్టం కావడానికి ఇదొక అవకాశమని చెపుతున్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌వల్లే ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

## 10మంది శిశువుల మృతిపై పలువురు ప్రముఖుల తీవ్రవిచారం

**లక్నో, నవంబరు 16:** ఉత్తరప్రదేశ్‌లోని ఝూర్సీ జిల్లా మహారాణి లక్ష్మీబాయి వైద్యకళాశాల ఆసుపత్రిలో జరిగిన ఘోర ప్రమాదం కలకలం రేపింది. ఈ ఘటనలో అభంశుభం తెలియని 10 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారన్న వార్త కోట్లాది హృదయాలను కలచివేసింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ విషాదం వేళ ఆసుపత్రి వర్గాలు వ్యవహరించిన తీరు విమర్శలకు తావిచ్చింది. డిప్యూటీ సిఎం బ్రజేశ్ పాఠక్ రాకకు ముందు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసి సున్నం చల్లడంపై కాంగ్రెస్ పార్టీ అధికార బిజెపిపై విమర్శలు గుప్పించింది. సంబంధిత వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అగ్నిప్రమాదంలో చిన్నారులు మృత్యువాత పడి బాధిత కుటుంబాలు గుండెలవిసేలా రోదిస్తుంటే డిప్యూటీ సిఎం రాక



కోసం సాదరస్వాగతం పలికేందుకు రోడ్లు శుభ్రం చేసి, సున్నం చల్లు తున్నారు అంటూ కాంగ్రెస్ సంబంధిత వీడియోను పోస్ట్‌చేసింది. అప్పటి వరకు మురికి కూపంలా ఉన్న ఆసుపత్రి ఆవరణను డిప్యూటీ సిఎం రాక వేళ శుభ్రం చేశారని స్థానికులు పేర్కొన్నారు. విషాదం వేళ ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇదీ అంటూ మండిపడింది. చిన్నారుల మరణం కంటే తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మండిపడింది, యుపిలోని ప్రభుత్వ ఆసుపత్రులు అవినీతికి, నిర్లక్ష్యానికి నిలయాలుగా మారాయని మరో విపక్ష పార్టీ సమాజ్‌వాది ఆరోపించింది. చిన్నారులను రక్షించడానికి ఆసుపత్రిలో ఎలాంటి ఏర్పాట్లు లేవని ఆరోపించింది. ప్రజలు చనిపోతున్నా ఆ పార్టీకి ఏమీ పట్టదంటూ పార్టీ అధికార ప్రతినిధి జుహీసింగ్ విమర్శించారు. ఈ ఘటనపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విచారణకు ఆదేశించారు. ఆసుపత్రి పర్యటనకు విఐపి ఏర్పాట్లు చేయడంపై విమర్శలు వెల్లువెత్తిన వేళ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ స్పందించారు. తాను ఆసుపత్రికి వెళ్లేటప్పటికి ఆ ఏర్పాట్లు చేశారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత ఏర్పాటు చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మెజిస్ట్రేట్‌ను ఆదేశించామన్నారు.

# ఢిల్లీలో ప్రారంభించిన దేశంలోనే తొలి మహిళా బస్ డిపో



**న్యూఢిల్లీ, నవంబరు16:** దేశంలోని తొలి మహిళా బస్‌డిపోను రాష్ట్ర రవాణా మంత్రి కైలాష్ గహ్లోత్ ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని సరోజిని నగర్‌లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే. దీనికోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని ఇకపై డ్రైవర్లుగాను తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా దేశంలోని తొలి మహిళా బస్ డిపోను ప్రారంభించడం మంచిదే. అయినా ప్రస్తుతం రవాణా రంగంలో పనిచేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని అయినా ఒక్కోసారి సమాయానికి పనిప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాస్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఢిల్లీలో 90కిలోల కొకైన్ స్వాధీనం

## అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ రూ.900 కోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశరాజధాని నగరంలోనే నార్కోటిక్స్ అధికారులు 80 కిలోల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ కొకైన్‌విలువ రూ.900 కోట్లుగా ఉంటుందని అంచనా వేసారు. ఎన్సీబి గుజరాత్ ఎటిఎస్ అధికారులు అదేరోజు 7800 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. గుజరాత్ దాడుల్లో ఎనిమిది మంది ఇరాన్ జాతీయులను అరెస్టుచేసారు. ఢిల్లీలోని నాంగ్లోయి, జనక్‌పురి ప్రాంతాల్లో దాడులు జరిపిన నార్కోటిక్స్ అధికారులు ఇద్దరిని అరెస్టు చేసారు. ఒక కొరియర్ కార్యాలయనుంచి ఈ కన్‌సైన్‌మెంట్‌ను స్వాధీనంచేసుకున్నారు. వాస్తవానికి ఈ మొత్తం ఆస్ట్రేలియాకు పంపించాల్సి ఉంది. ఈ కొకైన్‌వెనుక భారీ అంతర్జాతీయ మాఫియా హస్తం ఉందని నార్కోటిక్స్ అధికారులు చెపుతున్నారు. ఢిల్లీ, సోనిపట్‌కు చెందిన ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ప్రస్తుతం విచారణచేస్తున్నారు. దేశరాజధానిలో డ్రగ్స్ పట్టుకోవడం కొత్తేమీకాదు. అక్టోబరు2వ తేదీ పోలీసులు 560 కిలోల కొకైన్‌ను, 40 కిలోల హైడ్రోపోనిక్ మారిజువానాను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ మొత్తం విలువ 5620 కోట్లవరకూ ఉంటుంది. దక్షిణ ఢిల్లీలోని మహిపాల్పూర్‌లో ఉన్న ఒక గోదామునుంచి ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ కేసులో కింగ్‌పిన్ అయిన తుషార్ గోయల్‌ను అరెస్టుచేసారు. ఢిల్లీ కాంగ్రెస్ ఆర్టీఐ సెల్‌కు ఛైర్మన్‌గా కొనసాగు తున్నాడు. ఈ వివాదం రానురాను రాజకీయ రంగు కూడా పులుముకుంది. ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడిచేసారు. డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ నేతలున్నారని, ఈ సొమ్మును ఎన్నికల కోసం వినియోగిస్తోందని మోడీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

## రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో 40 నిమిషాల పాటు గాలిలోనే విమానం

**పాట్నా, నవంబరు 16:** పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో ల్యాండ్ అవ్వాల్సిన ఇండిగోవిమానం దాదాపు 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై ట్రాక్టర్‌తో గడ్డి కోస్తుండగా అది మొరాయించింది. ట్రాక్టర్ బురదలో కూరుకుపోవడంతో దానిని అక్కడి నుంచి క్లియర్ చేయడానికి సిబ్బంది 20 నిమిషాలపాటు శ్రమించారు. ఆ సమయంలో కోల్‌కతా నుంచి పాట్నా



వెళ్లే విమానం ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే రన్‌వేకు సమీపంలో ట్రాక్టర్ ఉండడంతో విమానం 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. దీనివల్ల ల్యాండింగ్ ఆలస్యమైంది. దీనిపై విమానాశ్రయం అధికారులు స్పందిస్తూ ప్రయాణికులకు కలిగిన అలస్యానికి, అసౌకర్యానికి క్షమాపణలు తెలియచేశారు.

# విజయన్ పార్టీకి పోటెత్తిన సభ్యత్వాలు

**చెన్నై, నవంబరు 16:** తమిళ చలన చిత్ర నటుడు తమిళగ వెట్రికళగం అఊధినేత విజయ్ పార్టీ స్థాపించి తొలి మహానాడు విజయవంతంగా ముగిసి నెలరోజులు కూడా పూర్తికాకుండానే టివికె పార్టీలో సభ్యత్వాలుజోరందుకున్నాయి. నిర్వాహకుల అంచనాలను పటాపంచలుచేస్తూ సభ్యత్వం కోటికి చేరుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారిస్తూ టివికెనేత విజయ్ తొలి మహానాడును విక్రమ్‌వాడిలోనిర్వహించి పార్టీ సిద్ధాంతాలుప్రకటించారు. అక్టోబరు 27న మహానాడు జరిగే సమయానికి ఆ పార్టీలో సుమారు 75 లక్షలకుపైగా సభ్యత్వాలున్నాయి. మహా నాడు ఏర్పాట్ల వల్ల సభ్యత్వ నమోదును కొన్నిరోజులపాటు నిలిపివేసారు. మహానాడు ముగిసిన కొద్ది రోజుల తర్వాత మళ్లీ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగా ఆపార్టీ నేతలు కూడా ఊహించనివిధంగా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మూడురోజుల క్రితం ఒకే సమయంలో లక్షలాదిమంది ఆన్‌లైన్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడంతో పార్టీయాప్ సర్వర్ క్రాక్ అయి స్తంభించిపోయింది. తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సర్వర్ చక్కదిద్దడంతోమళ్లీ సభ్య త్వం ముమ్మరంగా సాగింది.

## సీతం కళాశాలలో అలేఖస్ పూల్ క్యాంపస్ డ్రైవ్




**మాధవదార, నవంబర్, 16, ప్రభాతవార్త**

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అలేఖస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ఎం.బి.ఏ మరియు బి.బి.ఏ విద్యార్థులు లకు పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడినది.దీనికి విజయనగరం జిల్లా నుంచి పలు కాలేజీల విద్యార్థిని విద్యార్థులు హాజరు అయ్యారు. వీరికి జూమ్ మరియు గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించి 40 విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఈ ఎంపిక ప్రక్రియను అలేఖస్ డైరెక్టర్ ఆపరేషన్స్ పి వినీల మరియు హెచ్ ఆర్ మేనేజర్ ఎస్ లక్ష్మి రేణుక నిర్వహించేరు.సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఎం.బి.ఏ మరియు బి.బి.ఏ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. దానికి వారు ఎల్లప్పుడూ తయారు అయ్యి ఉండాలని విద్యార్థులకు తెలియజేసేరు. అలేఖస్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి వి రామ మూర్తి మాట్లాడుతూ ఎం.బి. ఏ మరియు బి.బి.ఏ విద్యార్థులకు మరిన్ని అవకాలను కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమాన్ని డీన్ ప్లేసెమెంట్స్ మరియు మానేజ్మెంట్ హెచ్ ఓ డి పర్యవేక్షణలో నిర్వహించేరు.

## పల్లె పండగ పనుల్లో నాణ్యత పాటించాలి



**ఆనందపురం, నవంబర్, 16, ప్రభాతవార్త**

పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో డాక్టర్ జానకి అధికారులకు సూచించారు. మండలంలోని దబ్బంద, మామిడిలోవ, తర్లువాడ, రామవరం గ్రామాలలో ఆమె శనివారం పర్యటించారు. నిర్మిస్తున్న తారు రోడ్లు, సిమ్మెంట్ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలను అనుచరించి పనులు చేపట్టాలని చెప్పారు. సంక్రాంతి నాటికి ప్రారంభించిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మండల ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇన్నోవేషన్ ద్వారా విద్యకు సాధికారత

### ప్రిన్సిపాల్, మల్ల వాణిశ్రీ




**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**

ఇన్నోవేషన్ ద్వారానే విద్యకు సాధికారత వస్తుందని స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మళ్ళ వాణిశ్రీ పేర్కొన్నారు. శనివారం నగరంలోని మద్రిపాలెం ఫెయిర్ ఫీల్డ్ మారియట్ హోటల్లో జరిగిన ఆర్ద్రాం మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన "ఫ్యూచర్ ఫార్వర్డ్ ఎడ్యుకేషన్" వర్క్‌షాప్ అండ్ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ సమ్మిట్ అవార్డుల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎడ్ టెక్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తే విద్యార్థుల లెర్నింగ్ సులువవు తుందన్నారు. పర్సనలైజ్డ్ లెర్నింగ్ అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆమె పలువురు అధ్యాపకులు, విద్యారంగ నిపుణులతో చర్చించారు. విద్యార్థుల అభ్యాస అనుభవాలను, ఏకాగ్రతను, పఠనాశక్తిని సమీకరించేందుకు ఇవి బాగా ఉపయోగ పడతాయన్నారు. పరివర్తనాత్మక విద్య కోసం వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి ఈ ఈవెంట్ సంబంధిత నిపుణులను ఒకచోట చేర్చిందన్నారు. తాము తమ స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్‌లో అగ్రగామిగా ఉండాలనే ధృఢ నిశ్చయంతో పని చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యారంగ నిపుణులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు

### టీసీఆర్ అండ్ టీమ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన సిబ్బంది



**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వం సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ మిషన్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్ల నుండి జంజాతీయ గౌరవ్ దివస్ గిరిజన స్వాభిమాన ఉత్సవాలను రాష్ట్రంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నారు.. అదే విధంగా ఈ ఏడాది గిరిజన స్వాభిమాన ఉత్సవాలను నవంబర్ 15 నుంచి 26 వరకు నిర్వహించడం జరుగుతుందని టీసీఆర్ అండ్ టీమ్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాణి మంద తెలియజేశారు.. ఈ సందర్భంగా శనివారం టీసీఆర్ అండ్ టీమ్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు,వారి నిస్వార్థమైన త్యాగాలు, దేశం కోసం వారి బలిదానాలను స్మరించుకుంటూ వారి గుర్తుగా మొక్కలు నాటడం జరిగిందనీ డాక్టర్ రాణి మంద తెలిపారు.. అనంతరం సిబ్బంది మొక్కలు నాటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి అర్పించారు.

## ఎన్నికల కమిటీల నియామకంలో అన్ని వర్గాలకూ ప్రాధాన్యత



**గాజువాక, నవంబర్, 16, ప్రభాతవార్త**

గాజువాక నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన శనివారం అసెంబ్లీ స్థాయి బిజెపి సంస్థాగత ఎన్నికల సన్నాహక కార్యశాల జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి బీజేపీ విశాఖ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పూడి తిరుపతి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. కమిటీల నిర్మాణంలో అత్యధికంగా ఉన్నటువంటి కార్యకర్తలు అందరినీ భాగ స్వామ్యం చేస్తూ పార్టీ అభివృద్ధి, నిర్మాణంలో భాగస్వాములుగా చేయాలని చెప్పారు. గాజువాక నియోజకవర్గం ఇటీవల జరిగిన సభ్యత నమోదులో 37వేల పైచిలుకు సభ్యత్వలు చేసినందుకుగాను గాజువాక నాయకులను కార్యకర్తలను అభినందించారు ఈ సంస్థ గత కార్యశాల మండల వారీగా ఈనెల 18వ తారీకు లోపు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్రి లలిత, అనిత, సిరసపల్లి నూకరాజు, బాట శ్రీను నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు

- **దక్షిణాది రాష్ట్రాల నుంచి 70 మంది వ్యవసాయ రంగ నిపుణులు, అధికార ప్రతినిధులు రాక**
- **ఏర్పాట్లపై సమీక్షలో భాగంగా వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**

ఈ నెల 18, 19వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రాంతీయ స్థాయి సదస్సు జరుగుతుందని, దీనికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వ్యవసాయ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలు, చేపడుతున్న ప్రాజెక్టులు తదితర అంశాలపై సదస్సు జరుగుతుందని, దక్షిణాది రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి నుంచి వ్యవసాయ రంగ నిపుణులు, అధికార ప్రతినిధులు సుమారు 70 మంది భాగస్వామ్యం కానున్నారని తెలిపారు. 18వ తేదీ తొలి రోజు స్థానిక రాడిసన్ బ్లూ హోటల్ లో వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు, సంస్కరణలు, నూతన వంగడాలు, నూతన వ్యవసాయ విధానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై చర్చ ఉంటుందని, భవిష్యత్తు కార్యాచరణపై మేధోపరమైన చర్చ సాగుతుందని పేర్కొన్నారు. రెండో రోజు 19వ తేదీన భీమిలి మండలం మజ్జిపేట గ్రామంలో వ్యవసాయ రంగ నిపుణులు, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేస్తారని, ప్రకృతి వ్యవసాయ విధానాలు, ఇతర విధానాల ద్వారా పంటల సాగును పరిశీలిస్తారని వివరించారు. అదే గ్రామంలో వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, అలాగే డ్రోన్ ల వినియోగం, ఆవశ్యకతను తెలిపే విధంగా డెమో ఉంటుందని వెల్లడించారు.జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, కేంద్ర, రాష్ట్రాల వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఈ మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి రెండు రోజుల సదస్సును విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే అతిథులను ఆహ్వానించేందుకు, సహకరించేందుకు ఎయిర్ పోర్టు, రాడిసన్ బ్లూ హోటల్ వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. రాడిసన్ బ్లూ హోటల్ వద్ద ప్రధాన వేదికగా జరిగే ప్రాంతీయ సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమన్వయ లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ పోర్టు పరమైన ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. క్షేత్రస్థాయి పర్యటన రోజున ప్రత్యేక వాహనాల ద్వారా నిపుణులను, అధికారులను మజ్జిపేట తీసుకెళ్లాలని అక్కడ పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతాపరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ చేయాలని చెప్పారు. సమావేశంలో ఏడీసీపీ రాజ్ కమల్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, వ్యవసాయ ఉన్నతాధికారులు, స్థానిక వ్యవసాయ శాఖ జేడీ అప్పలస్వామి, డీడీలు, ఏడీలు, లైజన్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రగడ

**ఎలమంచిలి, నవంబర్, 16, ప్రభాతవార్త**

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించే సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవాలని తిరుమల రావడం జరిగిందని అన్నారు.

## క్రైస్తవ ఆస్తుల పరిరక్షణపై సమావేశం

### రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులుగా జాన్ వేస్లీ



**జగదాంబ, నవంబర్, 16, ప్రభాతవార్త**

గురుద్వారా దగ్గర క్రైస్ట్ చర్చి నందు, క్రిస్టియన్ మైనారిటీ కౌన్సిల్ ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్. బొల్లవరపు జాన్ వెస్లీ, ఎం. సుధాకర్, జేమ్స్ కుంపట్ల తదితర క్రైస్తవ నాయకులు సమక్షంలో ఏడీఎఫ్ ఇండియా స్టాటిజిక్ లిటిగేషన్ న్యూఢిల్లీ,సభ్యులైన సుప్రీం కోర్ట్ న్యాయవాదులు సెంబా మొరాంగ్, రోబిన్ క్రిస్టోఫర్ సిబిసిఎన్సీ ఆస్తుల పరిరక్షణ, నిర్వహణ మరియు క్రైస్తవులపై జరుగుతున్న దాడుల విషయమై చర్చించడం జరిగింది. ఇటీవల కొన్ని ఇతరమత సంస్థలు చర్చిలపై సర్వే చేయడం, చర్చి నిర్మాణ పర్మిషన్ నిర్వహణ విషయంలో ప్రైవేట్ పోలీసింగ్ చేస్తూ వెంబడించడం వంటి ఘటనలు,మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా క్రైస్తవ మైనార్టీలకు విపరీతమైన అభద్రతలకు గురవుతున్న పరిస్థితులపై పరిష్కారం కొరకు న్యాయవాదులతో సమావేశం లో చర్చించారు. ఈనెల 12న తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో చింతా డేవిడ్ రాజారెడ్డినీ అక్రమంగా అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించిన విషయాన్ని ఏకగ్రీవంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని మరియు ఆ సమయాలలో బాధిత క్రైస్తవులకు అండగా నిలబడి లీగల్ మరియు సంఘ పరంగా నిలచి బాధిత కుటుంబాలకు మద్దతునివ్వాలని తీర్మానం చేశారు. అనంతరం నూతనంగా వైయస్సార్సీపి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులుగా నియమించబడిన డాక్టర్ బొల్లవరం జాన్ వెస్లీ క్రిస్టియన్ మైనార్టీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సత్కరించారు.

## రాణీ చంద్రమదేవి ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**

పెదవాల్తేరు పరిధిలోని రాణీ చంద్రమదేవి ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ విభాగం, ల్యాబ్, వార్డులను పరిశీలించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై అధికారులను ఆరా తీశారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో కాసేపు మాట్లాడారు. వైద్యాధికారులు, సిబ్బంది వ్యవహార శైలి, వైద్య సహాయంపై వారిని అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ఆసుపత్రిలో కలియ తిరిగారు. అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్యుల హాజరు పట్టీ, ఇతర రికార్డులను పరిశీలించారు. అవుట్ పేషెంట్, ఇన్ పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విభిన్న ప్రతిభావంతులకు, రోగులకు అందించే పరికరాలను పరిశీలించారు. ఈ క్రమంలో వైద్యాధికారులతో వివిధ అంశాలపై మాట్లాడారు. రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వారి పట్ల ప్రేమగా మెలగాలని హితవు పలికారు. వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పలు సమస్యలను, అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

## ఏయూ ఉమెన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**



ఆంధ్ర యూనివర్సిటీ అంతర్ కళాశాల ఉమెన్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు విశాఖ జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కాలేజీ వేదిక గా నిలిచింది. శనివారం ఆంధ్ర యూనివర్సిటీ పరిధి లోని వివిధ కళాశాలల కు చెందిన ఉమెన్ బాస్కెట్ బాల్ టీమ్స్ మధ్య జరిగిన పోటీల్లో మొదటి బహుమతి ని. మిసెస్ ఏ వి ఎన్ కాలేజీ టీమ్ సొంతం చేసుకోగా, రెండో బహుమతి డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల టీమ్ సొంతం చేసుకుంది, మూడో స్థానం లో శ్రీ ప్రగతి కళాశాల జట్టు నిలిచింది. ఆంధ్ర యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ , ఏ యూ ఎస్ డి సి డైరెక్టర్ ఆచార్య విజయ్ మోహన్ , సెయింట్ జోసెఫ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైజి లు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ఈ పోటీలు నిర్వహణ జరిగింది.

# ఎస్సీ సబ్‌ప్లాన్ బడ్జెట్ రూ.34 వేల కోట్లకు పెంచండి

**జగదాంబ, నవంబర్, 16, ప్రభాతవార్త**

గత ప్రభుత్వం రద్దు చేసిన అన్ని సంక్షేమ పథకాల పునరిద్దరనకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు పెంచి తదనుగుణంగా ప్రధాన బడ్జెట్ అంచనాలు మార్చాలని విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో సవరణలు ప్రతిపాదిస్తూ ఈ రోజు పలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మూసివేసిన ఎస్సీ కార్పొరేషన్ తెరవడం సంతోషమే కానీ కేవలం 341 కొట్లు కేటాయించడం సరికాదని దాన్ని 1,000 కోట్లకు పెంచాలన్నారు... విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేస్తూ విద్యుత్ బడ్జెట్ కు 17 వేల కోట్లు కలిపి 25వేల 115 కోట్ల కు పెంచాలని డిమాండ్ చేశారు ఎస్సీల ఉచిత విద్యుత్తు ను 300 యూనిట్లకు పెంచి ఆ బడ్జెట్ ను 450 కొట్లు గా మార్చాలని , పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం , చంద్రన్న పెళ్లి కానుక, భూమి కోనుగోలు వంటి ఇతర పథకాలకు మరో 2,600 కొట్లు , శిథిలమైన హాస్టల్ భవనాలు నిర్మాణం కోసం 6,000 కొట్లు , మెస్ చార్జీలు, ఇతర మౌలిక సదుపాయాలు, 1,500 కొట్లు తో కలిపి రద్దు పథకాల అమలు కోసం 8,000 కొట్లు కలిపి మొత్తం సాంఘిక సంక్షేమశాఖ కు సబ్ ప్లాన్ వాటా మొత్తం 34,228 కోట్లకు పెంచాలన్నారు... ధరల నియంత్రణకు ప్రైస్ కంట్రోల్ ఫండ్ కి 4




వేల కోట్లు సాదారణ వెల్ఫర్ నిదికి మారో 1,000 కోట్లు కేటాయించాలనీ సుమారు 10 సవరణలను ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు ప్రకటించారు . అలాగే సబ్ ప్లాన్ నోడల్ కమిటీల్లో దళిత సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.. పై సవరణలు ఏ యే శాఖలకు ఎంతెంత అనేది నిర్మాణాత్మకంగా లెక్కలతో సహా చూపిస్తూ మొత్తం బడ్జెట్ అంచనాలను 2,94,427 కోట్లను 3,32,198 కోట్లకు సవరించాలని పేర్కొన్నారు . ఇవన్నీ సభలో అడిగే అవకాశం ఉన్న ప్రతిపక్షం సభకు రానని అలిగి కూర్చోవడం ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని , రాజ్యాంగాన్ని అవమానించ డమేనని తక్షణమే వైసిపి 11 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోడదాసి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఎస్పీ , ఏ ఐ డీ ఆర్ ఎఫ్, డి హెచ్ పి ఎస్, కేవిపిఎస్, కే ఎన్ పి ఎస్ , భీమ్ సేన్ వార్, అలుమినా, ఆర్ కే పి, డి కే ఎసెస్, డి హెచ్ ఎస్ ఎస్, దళిత సేన తదితర సంఘాల నుండి ఎన్ రాజు, పట్టా రమేష్ , వేణు గోపాల్, గొల మాల అప్పారావు , కే చిన్నారావు, రాజేంద్ర ప్రసాద్, ఎమ్ కోటి, మంగ వేణి మాట్లాడరు... విదసం నాయకులు జాజి ఓంకార్, నిర్మల, కస్తూరి వెంకట రావు, గుడి వాడ ప్రసాద్, కుమార్, బాస్కర్, రాజు, ఈశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు...

### చంద్రబాబుని నిర్బంధించిన వారిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రతిపక్ష నేతగా విశాఖ పర్యటన నిమిత్తం తేదీ-27-2-2020 న విమానశ్రయానికి చేరుకున్నప్పుడు ఉత్తర నియోజకవర్గం వైసీపీ నాయకుడు కేకే రాజు , కోలా గురువులు , మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు , తదితరులు విశాఖ విమానాశ్రయానికి రౌడీషీటర్స్ తో చేరుకుని చంద్రబాబు నాయుడుని అప్రజాస్వామికంగా నిర్బంధించి ఇబ్బందులు పెట్టి ఆయన ప్రాథమిక హక్కును హరించిన వారిపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరుతూ శనివారం ఉదయం టూ టౌన్ సీఐ తిరుమలరావు కి ఫిర్యాదు చేయడం జరిగింది . ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి రేపు ఎఫ్ఐఆర్ ఇస్తామని సీఐ తిరుమల రావు తెలియజేశారు. సీఐ ని కలిసినవారిలో విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరిడాక్టర్ చక్రవర్తి మరియు లీగల్ సెల్ అధికారి ప్రతినిధి డివిఎస్కే వరప్రసాద్ ఉన్నారు.

## కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గం కో- ఆర్డినేటర్‌గా కేవి సూర్యనారాయణ నియామకం

**గాజువాక, నవంబర్, 16, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజకవర్గాలకి సమన్వయ కమిటీ ఇంచార్జ్ లను నియమించింది. పార్టీ బలోపేతం నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి నియోజకవర్గాలకి కో-ఆర్డినేటర్ల నియమించారు, భవిష్యత్ కార్యాచరణ, అలాగే ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా నియోజకవర్గం సమన్వయకర్తలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈనేపథ్యంలో భాగంగా విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్తగా కేవి సూర్యనారాయణకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె వి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కల్గిన జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొంతమంది స్వార్ధ పరుల వలన పార్టీ ఉనికిని కోల్పోయిందని తిరిగి పూర్వ వైభవానికి తనవంతు కృషి చేస్తానని తనకు ఈ పదవి ఇచ్చిన ఏపీసీసీ అధ్యక్షులు షర్మిల రెడ్డి కు అధిష్టానానికు అలాగే తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన నాయకులకు తదితరులకు కృతజ్ఞతలు అని అన్నారు.

## అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం

**జగదాంబ, నవంబర్, 16, ప్రభాతవార్త**



పోర్ట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ వినాయక ఆలయంలో గల ఉపాలయంలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామికి శైవ ఆగమ సాంప్రదాయంలో మంగళ ధ్వని వేదమంత్రములతో ఆలయ అర్చకులు గురుస్వామి శ్రీ బాలానంద శివాచార్య స్వామి వివిధ రకముల పుష్పములతో పుష్పాభిషేకాన్ని వేదక్తంగా నిర్వహించారు . ముందుగా శ్రీలక్ష్మి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించి అనంతరం సన్నిధిలో గల అయ్యప్ప స్వామికి వివిధ రకాల పుష్పములతో పుష్పాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు , భక్తులు పాల్గొని పుష్పాభిషేకాన్ని తిలకించి అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ శ్రీ గురుపాద సేవా సమితి సభ్యులు స్థానికులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు .

## గ్రంథాలయంలో విద్యార్థులతో సాహితీ సదస్సు



**ఆనందపురం, నవంబర్, 16, ప్రభాతవార్త**

ఆనందపురం శాఖా గ్రంథాలయంలో శనివారం వారోత్సవాలు సందర్భంగా హైస్కూల్ విద్యార్థులతో ఆధునిక కవులు, వారి రచన శైలి అను అంశం పై సాహితీ సదస్సు నిర్వహించారు. ఆధునిక కవులు గురించి వారి రచన శైలిల గురించి విశ్లేషించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బీవీఎస్ అప్పారావు, తెలుగు స్కూల్ అసిస్టెంట్ మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణ అవగాహన శిబిరాల పోస్టర్ ఆవిష్కరణ



**జగదాంబ, నవంబర్, 16, ప్రభాతవార్త**

బాలల హక్కుల పరిరక్షన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19.నుండి 21 వరకు బాలల హక్కుల పై అవగాహన శిబిరాలు బాల వికాస ఫౌండషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు ఇందుకు సంబంధించిన పోస్టర్ ను శనివారం ఎం వి.పి కాలనీ లో గల ఎస్ వి వి పి డిగ్రీ కళాశాల ప్రాంగణం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదేశ్వర రావు సంస్థ వ్యవస్థాపక గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశ రావు ఆవిష్కరించ్చారు 19న బి వి ఎఫ్.స్కూల్ లో 20 న ఎ యూ సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ లో 21,న అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్ లోను అవగాహన శిబిరాలు నిర్వహించి బాలల హక్కుల పై అవగాహన కల్పిస్తారు .మరియు వివిధ పోటీలు నిర్వహిస్తారు ఈ పోస్టర్ ఆవస్కరణ కస్యక్రమం లో ప్రిన్సిపాల్ జగదేశ్వర రావు.నరవ ప్రకాశ రావు డాక్టర్ బాబ్జి డాక్టర్ అప్పారావు ప్రియాంక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



**గాజువాక, నవంబర్, 16, ప్రభాతవార్త**

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మల్కాపురం శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయాల అభివృద్ధిలో యువత పాత్ర పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మల్కాపురం హైస్కూల్ విద్యార్థులు, మల్కాపురం జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమం పై గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ ప్రసంగించారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన ఎస్.ఆర్. రంగరాజన్, అయ్యంకి వెంకట రమణయ్య తదితరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి కె. సత్తిరాజు, మల్కాపురం హైస్కూలు ఉపాధ్యాయురాలు ఉమ,గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఎకనామిక్స్ అధ్యాపకులు మహేష్ తదితరులు ప్రసంగించారు.

## అద్దాలు వాడడంతో కంటిపై నేరుగా సూర్యకాంతి పడదు

**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**



ఎండలో ఎక్కువగా తిరిగేవారికి కంటి పాపపై నేరుగా సూర్య కాంతి పడకుండా చూసుకోవాలని వాటికోసం రేబాన్ చేంజ్ అనే పేరుతో కొత్త అద్దాలు ధరించి కంటిని కాపాడుకోవాలని ఎస్సీ లోరు లక్స్యోటిక అధికారి లీడర్ఇకో బుఫా తెలిపారు. ప్రతి వ్యక్తికి ప్రధానమైనటువంటి అవయం కల్లు అని అటువంటి కంటిని కాపాడుకోవడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు . వీటికోసం నల్ల అద్దాలు వాడాలని సూచించారు. వీటి కోసం 8 వినూత్న రంగులు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వీటిని ధరించడం వల్ల వ్యక్తి యొక్క హుందాతనం పెరుగుతుందని ఆయన సూచించారు.

vsp vaarttha edition 17.11.2024_vsp vaarttha edition 17.11.2024.qxd 11/16/2024 10:14 PM Page 2




## లంకవానిపాలెం గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం విజయవంతం

వివరాలు 8లో..



## నారా రామ్మూర్తినాయుడు మరణంపై స్పీకర్ అయ్యన్న దిగ్భ్రాంతి



వివరాలు 8లో..



# మునగపాక అనధికార లే అవుట్లపై.. అధికారుల ఆకస్మిక తనిఖీలు

**అనకాపల్లి, నవంబర్, 16, ప్రభాతవార్త**

మునగపాక గ్రామ పరిధిలో అనధికార లేఅవుట్లుపై ఎట్టకేలకు అధికారులు దృష్టి సారించారు. కొందరు రియల్టర్లు కన్వర్షన్ లేకుండానే అనధికార లేఅవుట్లు వేసి విక్రయించేస్తున్నారు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారితీసింది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర స్థలంగా మార్పు చేసేందుకు అవసరమైన కన్వర్షన్ ఫీజు చెల్లించకుండానే లేఅవుట్లు వెలుస్తున్నాయి. ప్లాట్లను దర్జాగా విక్రయించేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. స్థానిక మునగపాకలో రాజధాని గ్రీన్ సిటీ దొడ్డి అప్పల నాయుడు లే అవుట్ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు చేపడుతున్నారన్న ఆరోపణలపై అధికారులు స్పందించారు. ఇరిగేషన్ డిపార్టుమెంట్ అనుమతులు లేకుండా కాలువను ఆనుకునే వేసిన లే అవుట్లును పరిశీలించారు. మైనింగ్ అధికారులు, సంభందిత అధికారులు దొడ్డి అప్పలనాయుడు అక్రమ లే అవుట్ ను సందర్శించి తనిఖీ చేసి అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేసారు.

## విశాఖ విమానాశ్రయంలో చంద్రబాబుని నిర్బంధించిన వారిపై చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

### ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన టిడిపి మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి



**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రతిపక్ష నేతగా విశాఖ పర్యటన నిమిత్తం విమానశ్రయానికి చేరుకున్నప్పుడు ఉత్తర నియోజకవర్గం వైసీపీ నాయకుడు కేకే రాజు , మాజీ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ , కోలా గురువులు , మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు , ఆళ్ల శివ గణేష్ తదితరులు విశాఖ విమానాశ్రయానికి రౌడీషీటర్స్ తో చేరుకుని చంద్రబాబు నాయుడు ని అప్రజాస్వామికంగా నిర్బంధించి ఇబ్బందులు పెట్టి ఆయన ప్రాథమిక హక్కును హరించిన వారిపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరుతూ నేను శనివారం ఉదయం ఎయిర్పోర్ట్ జోన్ పోలీస్ స్టేషన్లో సీఐ చంద్రశేఖర రావు కి ఫిర్యాదు చేయడం జరిగింది . ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి రేపు ఎఫ్ఐఆర్ ఇస్తామని సీఐ చంద్రశేఖర రావు తెలియజేశారు




## విశాఖ వేదికగా దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు


6 లో..



## విఆర్ఎస్ లాజిస్టిక్ బస్సు ఢీకొని బాలుడు మృతి

8 లో..

# శివాజీ పాలెంలో.. ఉద్రిక్తత...



**విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త**

స్థానిక కార్పొరేటర్ పీతల మూర్తి చిరు వ్యాపారులపై కక్ష కట్టాడు.. తన కార్పొరేటర్ పలుకుబడితో హైకోర్టులో పిటిషన్ వేసి జీవీఎంసీ అధికారులను బెదిరించి వార్డులో తోపుడుబళ్లను తొలగించడంపై చిరువర్తకులు ఆయన ఇంటిని ముట్టడించారు... పరిస్థితి ఉద్ధృతంగా ఉంది.. నిత్యం భూ కబ్జాలు, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీల అవినీతిపై గొంతు చించుకొని అరిచి పబ్బం గడుపుకొనే పీతల మూర్తి చిల్లర నాయకుడని మరోసారి నిరూపించాడు. రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటున్నా చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నాడు. ఇప్పటికే ఓ చిరు వ్యాపారస్తురాలు గుండెపోటుతో చనిపోయారు. మూర్తి యాదవ్ మా పాలిట రాక్షసుడు, పవన్ కళ్యాణ్ మా దేవుడు అంటూ, మమ్మల్ని కాపాడాలని చిరు వ్యాపారులు వేడుకుంటున్నారు. ఓట్లు వేసి కార్పొరేటర్ గా గెలిపించడమే, తాము చేసిన తప్పని వ్యాపారులు వాపోతున్నారు. మోడీ ప్రభుత్వం వీధి వ్యాపారుల జోలికి వెళ్ళవద్దని, స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ అమల్లోకి తెచ్చింది. బహుశా ఆ చిల్లర నాయకుడికి తెలియదేమోనని జన సైనికులు అంటున్నారు. సామాన్య ప్రజలపై విశ్వరూపం చూపించిన ఎవరికైనా సరే రాజకీయంగా పతనం తప్పదని ప్రజా సంఘాల నాయకులు కామెంట్ చేస్తున్నారు.

6లో



## శ్రీవారిని దర్శించుకున్న ప్రగడ

## రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న గండి బాబ్జి

వివరాలు 8లో..



# స్వచ్ఛతగా.. సుందరంగా..

## 'తుంగ్లాం హిందు స్మశానవాటిక'

- రెండు ఎకరాలలో... రూ.2 కోట్లతో ఆధునీకరణ
- హర్షం వ్యక్తం చేసిన 69వ వార్డు ప్రజలు
- వార్డ్ ను ఆదర్శంగా తీర్చుదిద్దుతా
- 69వ వార్డ్ కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి





గాజువాక, నవంబర్, 16, ప్రభాతవార్త

బ్రతికున్నంతకాలం హుందాగా అందరికంటే పైస్థాయిలో ఉండాలనే తపన.... తినే తిండి.. కట్టుకునే బట్ట.. నివసించే గూడు... నడిపే వాహనం... ఇలా అన్ని అందంగా... ఖరీదుగా... ఉండాలనే ఆరాటం. చివరకు సినిమాహాల్ కూడా బాల్కనీలోనే కూర్చోవాలనే తపన. దీనికోసం ఎక్కడికైనా వెళతాడు... దేనికైనా సిద్ధపడతాడు... మనిషి....కాని చివరి మజిలీ స్థానంపై నిర్లక్ష్యం.... ప్రాణం పోయాక ఎవరు చూస్తారులే అన్న తప్పుడు ఆలోచన... అది ఎలా ఉన్నా వరవాలేదులే అనే మనస్తత్వం..... వెరసి రుద్రభూములు నిర్లక్షానికి గురవుతున్నాయి. వసతుల లేమి తో వెల వెల బోతున్నాయి. అందుకు భిన్నంగా ఆలోచించిన ఓ నాయకుడు ఊరుకోసం... జనం.. కోసం నడుంబిగించాడు. అనుకున్నదే తడవుగా స్థానికులు, యువత సహకారం, ప్రభుత్వ నిధులతో స్వచ్ఛతగా... సుందరంగా... "తుంగ్లాం హిందు స్మశానవాటిక"ను తీర్చిదిద్దాడు.....ప్రజలతో నీరాజనాలు అందుకున్నాడు...ఆయనే జీవీయంసీ 69వ వార్డు కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి. తుంగ్లాంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలు సైతం దహనసంస్కారాలకు ఉపయోగించే తుంగ్లాం హిందు స్మశాన వాటికను జీవీయంసీ అధికారులు పట్టించుకోకపోవడంతో లోనంతా పిచ్చిమొక్కలు పెరిగి అడివిని తలిపిస్తుంది. దహనసంస్కారాలకు వచ్చిన వారికి నిలువ నీడలేక, కనీసం అవసరంమైన నీరు కూడా లేక అనేక ఇబ్బందులు ఎదర్కోనేవారు. సుమారు రెండుఎకరాల విస్తీరణలో ఉన్న స్మశాన వాటికలో అడుగు పెట్టాలంటే చుక్కలు చూడవలసిన పరిస్థితి. ఒక ప్రక్క తుప్పలు, మరోప్రక్క విష సర్పాలు.. రాత్రులు అసాంఘిక కార్యకలాపాలు... అటువంటి స్మశాన వాటికను ఊరుకోసం.... జనంకోసం... ఎలాగైన ఆధునీకరించాలని, అన్ని వసతులు కల్పించాలని, స్మశాన వాటికకు వచ్చినవారికి ఎటువంటి ఇబ్బంది రాకుండా అన్ని అందుబాటులో ఉండాలనే ఆలోచనతో సుమారు రూ.2కోట్ల ప్రభుత్వ నిధులతో కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి పర్యవేక్షణలో ఆధునీకరించారు. ప్రహరీని అందంగా అందమైన రంగులతో, అందమైన బొమ్మలతో తీర్చిదిద్దారు. పూర్తి స్థాయినీటి సదుపాయాలను కల్పించారు. సేద తీర్చుకునేందుకు కర్మకాండ నిర్వహించేందుకు అన్ని విధాలుగా తీర్చిదిద్దారు. ప్రవేశమార్గాన్ని సైతం పార్కును తలపించేలా నిర్మించారు. ఒక్కమాటలో చెప్పాలంటే గాజువాక నియోజకవర్గంలో ఏ స్మశాన వాటిక "తుంగ్లాం హిందు స్మశాన వాటికకు సరిలేదు అనడంలో అతిసయోక్తిలేదు. దీంతో వార్డు ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంత వాసులుకూడా హర్షం వ్యక్త %శీ% చేస్తున్నారు. కార్పోరేటర్ కాకిగోవిందరెడ్డికు నీరాజనాలు పలుకుతున్నారు. తాను బ్రతికున్నంత వరకు ఊరు..కోసం జనం కోసం సేవచేస్తానని, తనను ఇంతకాలం ఆదరించిన వార్డు ప్రజలకు ఏమి చేసిన ఋణం తీరదని, ప్రజల కష్టాలను తీర్చి.. వార్డును ఆదర్శంగా తీర్చిద్దిడమే ప్రధాన లక్ష్యం అని వార్డు కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి ప్రభాత వార్త ప్రతినిధితో ముచ్చటించారు.







## పోటీ పరీక్షల్లో విజయం సాధించే వరకు
## ప్రయత్నాన్ని విరమించుకూడదు

**ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతుల ప్రారంభంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త

పోటీ పరీక్షల్లో విజయం సాధించే దిశగా ప్రిపరేషన్ ప్రయాణం కొనసాగాలని, ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యలో విరమించకూడదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ డీఎస్సీ అభ్యర్థులనుద్దేశించి పేర్కొన్నారు. ప్రణాళికాయుతంగా చదువుకోవాలని, విజయం సాధించే వరకు విశ్రమించకూడదని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఎంవీపీ కాలనీ బీసీ స్టడీ సర్కిల్ లో ఏర్పాటు చేసిన ఉచిత డీఎస్సీ శిక్షణ తరగతులను శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యం నిర్దేశించుకొని కష్టపడి చదివితే సానుకూల ఫలితాలు వస్తాయని, ఆ దిశగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ప్రణాళికాయుత కృషి చేయాలని హితవు పలికారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధాకానివ్వకూడదని చెప్పారు. శిక్షణ కాలంలో 75 శాతం హాజరు ఉన్న అభ్యర్థులకు నెలకు రూ.15,00 స్టైపెండ్, డీఎస్సీ మెటీరియల్ కోసం రూ.1,000 అందజేస్తామని వివరించారు. నోటిఫికేషన్లతో సంబంధం లేకుండా ప్రిపరేషన్ కొనసాగించాలని, వర్తమాన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమన్నారు. యోగా, ధ్యానం, వ్యాయామాలు చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించి ఉపశమనం పొందవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అభ్యర్థులంతా సద్వినియోగం చేసుకొని డీఎస్సీలో విజయం సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ క్రమంలో కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ లోని వివిధ విభాగాలను సందర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులతో మాట్లాడారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం మత్తులో మందుబాబులు




మాధవదార, నవంబర్, 16, ప్రభాతవార్త

వాస్తవానికి ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాధవధార.. ఇది మద్యం దారాఅని గ్రామంలో పలువురు ప్రభాత వార్త ముందు వాపోయారు. మద్యం సేవించడం వలన శరీరంలోని అన్ని అవయవాలకు హానికరంఅని డాక్టర్లు చెప్తున్నా, మద్యం బాబులు వినకుండా తమ ఆరోగ్యాలను చెడగొట్టుకుంటున్నారు. 50 వార్డులో దిగువ, ఎగువ, మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారు. ఎక్కువ అమ్మ కాలు జరుగుతున్న ఉద్దేశంతో విశాఖపట్నంలో ఏ వార్డులో లేని మద్యం దుకాణాలు, బార్లను ఎక్సైజ్ అధికారులు ఇక్కడ ఏర్పాటు చేయడం కోసమేరూపు. మద్యం వ్యాపారం పూర్తిగా లాభాల్లో నడవాలంటే బెల్ట్ షాపులు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకోవడానికి మద్యం వ్యాపారులు ఆస్కారం ఇస్తున్నారు. ఈ ప్రాంతంలో 24/7 మద్యం లభ్యమవుతుందని, అయితే కొంచెం ఎక్కువ ధర చెల్లించి మందుబాబులు మద్యం వినియోగిస్తున్నారు. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మద్యం విక్రాయాలు తగ్గాలంటే ప్రాంతంలో బార్లు వైన్ షాప్ల సంఖ్య తగ్గించాలని స్థానికులు కోరుతున్నారు.

## మనస్థాపానికి గురై యువకుడి ఆత్మహత్య



ఆనందపురం, నవంబర్, 16, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని వేములవలస చెందిన ఓ యువకుడు మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సిఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేములవలస గ్రామానికి చెందిన సారిక అప్పలనాయుడుకు భార్య రమణమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అందులో పెద్దమ్మాయికి వివాహం కాగా ఆమెభర్తతో విజయనగరంలో ఉంటోంది. కాగా ఆమె గర్భం దాల్చగా పురుడు నిమిత్తం ఈ నెల 10న విజయనగరంలోని ఆసుపత్రిలో చేరింది. అదే రోజు ఆమె బిడ్డకు జన్మనివ్వగా తల్లి రమణమ్మ ఆమెకు తోడుగా ఆస్పత్రిలో ఉంటోంది. ఇదిలా ఉండగా ఈ నెల 15న అప్పలనాయుడు ఆస్పత్రికి వెళ్లి పాపను ఆస్పత్రి నుంచి పంపించి వేయవలసిందిగా డాక్టర్లను కోరగా నిరాకరించారు. దీంతో అమ్మాయిని ఇంటికి తీసుకు పోతానని భార్య రమణమ్మతో గొడవ పడ్డాడు. అనంతరం ఆమె వద్ద వంద రూపాయలు తీసుకొని ఇంటికి వెళ్లి పోతున్నట్టు భార్య రమణమ్మ కు చెప్పి అప్పలనాయుడు వేములవలస చేరుకున్నాడు. అదే రోజు రాత్రి ఇంటి వద్ద పురుగులు మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. అతను వాంతులు చేసుకోవడాన్ని గమనించిన అతని చిన్న కుమార్తె తల్లి రమణమ్మ కు సమాచారమిచ్చింది. అనంతరం చికిత్స కోసం కేజిహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అప్పలనాయుడు శనివారం మృతి చెందాడు. కేసుని ఏఎస్ఐ పైడిరాజు దర్యాప్తు చేస్తున్నారు.

## భారతదేశం సూపర్ ఫుడ్ సబల మిల్లెట్స్



విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త

రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామెఆజీరావు 88వ జయంతి సందర్భంగా భారతదేశపు సూపర్ ఫుడ్ సబల మిల్లెట్స్ ఆహార ఉత్పత్తులను ఆవిష్కరించింది. ఈసందర్భంగా సబల మిల్లెట్స్ డ్కెరెక్టర్ సహరి చెరుకూరి మాట్లాడుతూ తృణధాన్యాల్లోని సంపూర్ణతను ఆరోగ్యకరమైన జీవనానికి హామీ ఇస్తుంది. సంప్రదాయ భారతీయ ఆహార పదార్ధాలు ఆధునిక పంటల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడానికి విస్తృతమైన పరిధశోధనల ద్వారా రూపొందించిన సమతుల్య ఆహారం ఇది అన్నారు. ఆరోగ్య వంతమైన భారతీయ సమాజాన్ని ఆవిష్కరించాలని కలలు గన్న ఆయన దూరదృష్టికి నివాళులు అర్పిస్తున్నాం అని పేర్కొన్నారు. ఇందులో వివిద రాష్ట్రాలలో వినియెఆగించే కిచిడీ మిల్లెట్ కుకీలు హెల్త్ బార్స్ మంచ్, నూడల్స్ ఉంటాయి. తృణ ధాన్యాలతో ఎంతో అధికంగా పోషకాలు ఉంటాయి ఇంకా ప్రొటీన్ ఫైబర్ కూడ ఎక్కువే అందుకే వీటిని సూపర్ ఫుడ్ గా పరిగణిస్తున్నాం అని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరైన అతిధులు సబ మిల్లెట్స్ ఉత్పత్తులను రుచి చూశారు. సబల మిల్లెట్స్ ప్రత్యేకతలను సహరి అతిధులకు వివరించారు. బ్రాండ్ లోగో, బ్రాండ్ ఫిల్మ్ ఈకామర్స్ వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సబలమిలెట్స్.కమ్ ను ఆవిష్కరించారు. తృణధాన్యాలతో లభించే ప్రయెఆజనాలు, రుచులు, చిట్కాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఒక డిజిటల్ ప్రచారాన్ని ఈసందర్భంగా సబల మిల్లెట్స్ ప్రారంభించింది. సబల మిల్లెట్స్ ఉత్పత్తులన్నీ సంస్థ అధీకృత ఇ%×%కామర్స్ వెబ్సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సబలమిలెట్స్.కమ్లో అందుబాటులో ఉన్నాయి. ఈ వెబ్సైట్ ద్వారా సబల మిల్లెట్స్ ఆహార పదార్ధాలను వినియెఆగదారులు ఎంతో సులువుగా కొనుగోలు చేయవచ్చు అని తెలిపారు.

## రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న గండి బాబ్జి

విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపీ సి ఓ జి ఎఫ్ ఎల్ చైర్మన్ గండి బాబ్జి ప్రజల నుండి వినతులు స్వీకరించారు

## నారా రామ్మూర్తినాయుడు మరణంపై
## స్పీకర్ అయ్యన్న దిగ్భ్రాంతి

నర్సీపట్నం నవంబర్, 16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు మరణంపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా పేర్కొన్నారు. నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారన్నారు. 1994 నుండి 1996 వరకు తనతో సహచర శాసనసభ్యుడిగా పనిచేశారని, ఆయన విశిష్టమైన సేవలు మరవలేనివని స్పష్టంచేశారు. నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు స్పీకర్ అయ్యన్న తెలిపారు. రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని స్పీకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## లంకవానిపాలెం గ్రామంలో
## స్వచ్ఛత హి సేవ కార్యక్రమం విజయవంతం

అనకాపల్లి, నవంబర్, 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా,కె.కోటపాడు మండలం,లంకవానిపాలెం గ్రామంలో సర్పంచ్ వేచలపు దొరబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల అధికారులు ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉపాధి హామీ పథకం కూలీలు, సచివాలయం సిబ్బంది,పంచాయితీ సెక్రటరీ రమ్య జ్యోతి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి కార్యక్రమం యొక్క ఆవశ్యకతను వివరించారు. తమ పరిసరాలను, మన గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని సర్పంచ్ దొరబాబు తెలిపారు. గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలని పేర్కొన్నారు. మన స్వచ్ఛత మన బిడ్డల ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది అని తెలియచేసారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల అధికారులు ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బంది గ్రామంలోని ప్రతి మారుమూలలో వున్న డ్రెయిన్లను తొలగించి శుభ్రపరిచారు. సర్పంచ్ దొరబాబు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న శానిటేషన్ సిబ్బందిని పేరుపేరునా అభినందించారు. గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి సిబ్బంది చేస్తున్న సేవలు ప్రసంసించదగినవి అని కొనియాడారు

## సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ఆపింఛన్లు పంపిణీ




అగనంపూడి, నవంబర్, 16, ప్రభాతవార్త

జివిఎంసీ 85వ వార్డు పెదమడక లో నున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కారణాల వలన ప్రభుత్వ పింఛనుల పంపిణీ జరిగింది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి రవాణా ఖర్చులు అందజేశారు. అలాగే ఆరోగ్యం సహకరించక ట్రస్ట్ ప్రతినిధులు పింఛను అందజేశారు. పేద విద్యార్థికి ఫీజు నిమిత్తం 3వేలు నగదు అందజేశారు. ఈసేవాకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మారా మస్తాన్ రెడ్డి, కార్యదర్శి జామి గణేష్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గుదే సుశీల గజేంద్రరావు ట్రస్ట్ ప్రతినిధులు ఎమ్ ఉమామహేశ్వరరావు పూడి నరేష్ పాల్గొన్నారు.

## విఆర్ఎస్ లాజిస్టిక్
## బస్సు ఢీకొని బాలుడు మృతి

విశాఖ క్రైం, నవంబర్, 16, ప్రభాతవార్త

విఆర్ఎస్ లాజిస్టిక్ కు చెందిన బస్సు ఢీకొట్టడంతో విద్యార్థి మృతి చెందిన ఘటన శనివారం విశాఖ జిల్లా కూర్మన్నపాలెం డొంకాడ కాలనీ జాతీయ రహదారిపై జరిగింది. దుగ్గా పవన్ కుమార్ అనే 7 సంవత్సరాల విద్యార్థిని విఆర్ఎస్ లాజిస్టిక్ చెందిన బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనపై దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రపంచ సిఓపిడి దినముపై అవగాహన

### డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు



మధురవాడ, నవంబర్, 16, ప్రభాతవార్త

ప్రాణాదారమైన ఊపనిరికి ఉరిచేసి మనిషిని మృత్యుముఖంలోకి తీసుకువెళ్ళే ప్రాణాంతకమైన జబ్బు ఈ సిఓపిడి ముఖ్యమైనది. ఊపరిరితిత్తులలో గాలి మార్గాలతో పాటు గాలి గదులు కూడా ఉంటాయి వీటి ఆకృతి చెడిపోయి ఇవి సాగిపోయి వదులుగా తయారవడం వలన అడ్డంకులు తలెత్తి ఊపిరితిత్తుల సామర్థ్యం గణనీయమంగా తగ్గి ఫలితంగా శ్వాస కష్టం కావడం దగ్గు, పిల్లి కూతులు వంటి విఈసఓసిడిలో కనబడతాయి మన ఆరోగ్యం బాగా ఉండాలంటే తినే తిండి త్రాగే నీరు మనం పీల్చే గాలి కూడా స్వచ్ఛంగా ఉండాలి ఈ సిఓపిడి ఆస్తమా కి దగ్గర సంబందం కలదు. ఇది ఎవరికి ఎక్కువ వస్తుందన్నగా పొగ తాగేవారికి అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వంటల కట్టెలపొయ్యి వాడు పిడకలను వాడి, వచ్చే పొగనున పీల్చడం వలన దుమ్ము దూళి వాతావరణ కాలుష్యం వలన రసాయన వాయువులు వెదజల్లే కర్మాగారాల దగ్గర ఉన్న వ్యక్తులు వడ్రంగులు శిల్పులు సిమెంట్ ఫ్యాక్టరీ లోను, గనులను పనిచేసే కార్మికులకు వచ్చే అవకాశం ఎక్కువ ప్రారంభం లో ఎటువంటి లక్షణాలు కనపడవు సిఓపిడి లక్షణాలు ఏమనగా సిఓపిడి వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఎక్కువ వీడని దగ్గు, ఊపిరి వదలాలంటే నరకప్రాయం సిఓపిడి ఉన్నవారిలో చాలా కాలం ఎటువంటి లక్షణాలు కనబడువు కొంతకాలం బాగానే ఉండి కొద్దిరోజులకు మళ్లీ సమస్య మెఉదల్కె కాలం గడుస్తున్న కొద్దీ సిఓపిడి జబ్బు చాపకింద నీరులా కొనసాగుతూ చివరికి ప్రాణాదారమైన శాసన వ్యవస్థను నీర్వర్యం చేస్తుంది. పిల్లి కూతలు దగ్గుతో పాటు కఫం ఎక్కువ వస్తుంది. ప్రపంచంలో దాదాపు 329 మిలియన్ల మంది ఈ సమస్యతో బాదపడుతున్నారని శాస్త్రజ్ఞాల అంచనా ముఖ్యంగా ఈసీఓపిడి వచ్చే కాంప్లికేషన్స్ ఏమనగా హార్జ్ ఎటాక్ బ్రెయిన్ స్ట్రోక్ పల్మనరీ ఎంబోలిజం మెఉదలుగునవి ముఖ్యమైన లక్షణాలు ఏమనగా ఆయాసం వంటి ఊపరితిత్తులు పరీక్ష, కొన్ని రకాల రక్త పరీక్షలు నివారణ చికిత్స ఏమనగా దూమపానం కచ్చితంగా మానివేయాలి. కాలుష్య కారకాలకు దూరంగా ఉండాలి, ఈ సిఓపిడిపి నివారణ లేదు కేవలం నియంత్రణలో మాత్రమే పెట్టగలను చలివాతావరణంలో ఈ వ్యక్తులు ఉండరాదు ఏసీ వాడకం తగ్గించాలి మంచి పోషకాహారం తీసుకోవాలి, వేడి వేడి ఆహార పదార్ధాలు తినాలి చలికాంలో శరీరాన్ని స్వెట్టర్ వేసుకుంటే వెచ్చగా ఉండే టట్లు చూసుకోవాలి ప్రారంభంలోనే వైద్యుని సంద్రిస్తే దీనిన కొంతవరకైనా నియంత్రించవచ్చు పై విధంగా సిఓపిడి పై అవగాహన లో భాగంగా పై విధంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖ జిల్లా సామాజిక ప్రజా వైద్యుఉ డాక్టర్ కుప్పిల సురేష్‌బాబు సమాజ సేవలో భాగంగా అవగాహన తెలిపారు.

## సమాజానికి దిక్సూచి లాంటి జర్నలిస్టులు

**ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జయచంద్ర**

**విశాఖ టుడే దినపత్రిక అధినేత మహేష్‌కు ఘన సన్మానం**

**ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు**

విశాఖపట్నం, నవంబర్, 16, ప్రభాతవార్త



సమ సమాజానికి రూపకర్తలు జర్నలిస్టులని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. జయచంద్ర అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవ సందర్భంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను విజయనగరం లోని గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు జాతీయ పత్రికా దినోత్సవ వేడుకను ఘనంగా ఈసందర్భంగా విశాఖలో సీనియర్ జర్నలిస్టు విశాఖ టుడే పత్రిక అధినేత మహేష్‌బాబు ను ఘనంగా సన్మానించారు. ఈనేపథ్యంలో జయచంద్ర మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే వృత్తి జర్నలిజమని అటువంటి వృత్తిని ఎంచుకుని సమాజానికి మేలు చేయడం ఎంతో గొప్పవిషయమని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని జర్నలిజంలో కొనసాగడం కొందరికే సాధ్యమని అటువంటి వ్యక్తులలో సాధ్యమని అటువంటి వ్యక్తులలో విశాఖ టుడే మహేష్ ఒకరని తెలిపారు. ఏపీ గ్రంథఆలయం సంఘం అధ్యక్షులు గురుప్రసాద్ మాట్లాడుతూసీనియర్ జర్నలిస్టులను సన్మానించుకోవడం గర్వంగా ఉందని అన్నారు. గత 20సంవత్సరాలుగా గ్రంధాలయం వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వారోత్సవాల సందర్భంగా ఎంతో మంది ఉపాధ్యాయులను , విద్యార్థులను సన్మానిస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా జర్నలిస్టులను కూడా సన్మానిస్తూ మని పేర్కొన్నారు. ఈఏడాది వారోత్సవాల సందర్భంగా జర్నలిస్& మహేష్‌ను సన్మానిస్తున్నామని ఇతనితోపాటు విద్యార్థులను ఉపాధ్యాయులను సన్మానిస్తున్నమని తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎం సుభద్ర దేవి విజయనగరం జిల్లా డీపీఆర్ఓ రమేష్, జిల్లా గ్రంధాలయం సంస్థ కార్యదర్శి లక్ష్మీ మాట్లాడుతూ విశాఖ టుడే పత్రికా రంగానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వివిద పాఠశాల పిల్లలు ఉపాధ్యాయులు పొల్గొన్నారు.

## ఉద్యోగ సాధనే లక్ష్యంగా కష్టపడిచదవాలి : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త

ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా చేసుకొని చదవాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. డిఎస్సి ఉద్యోగ నియామక పరీక్షకు హాజరయ్యే వెనుకబడిన తరగతులు(బి.సి.), షెడ్యూల్ కులాలు (ఎస్.సి.), షెడ్యుల్ తెగలు (ఎస్.టి.) ఈ.బి.సి కులాలకు చెందిన అభ్యర్థులకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గౌరీ గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన మెగా డిఎస్సి ఉచిత శిక్షణ శిబిరాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ లక్ష్యం నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. లక్ష్యం నుండి దృష్టి మరల్చుకూడదన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ యుగంలో దానిని మన అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియాకు బానిస కాకూడదన్నారు. విద్యకు, ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నదని, దానిలో భాగంగా ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డి ఎస్ సి ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెట్లో మెరిట్ ప్రాతిపాదికన రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేసి, శిక్షణా కేంద్రంలో 220 మంది అభ్యర్థులకు శిక్షణ ఇస్తామన్నారు. బయోమెట్రిక్ హాజరు నమోదుతో శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో 75 శాతం హాజరు నమోదు ఉన్న అభ్యర్థులకు నెలకు పదిహేను వందల రూపాయలు స్టైపెండ్, డీఎస్సీ మెటీరియల్ కోసం వేయి రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకొని డిఎస్సిలో విజయం సాధించాలని కల్కర్ విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారిణ, మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ కేంద్రం డైరక్టర్ కె.రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో భాగంగా మెగా డిఎస్సి ప్రకటించిందని, పరీక్షకు హాజయ్యే వెనుకబడిన తరగతులు(బి.సి.), షెడ్యూల్ కులాలు (ఎస్.సి.), షెడ్యుల్ తెగలు (ఎస్.టి.), ఈ.బి.సి కులాలకు చెందిన ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులకు ఈ కేంద్రం ద్వారా ఉచిత డిఎస్సి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావు నాయుడు మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలో గల మారుమూల గిరిజన తెగకు చెందిన చినిమిగిరి అనే బాలిక చదువే ధ్యేయంగా చేసుకొని ఒరిస్సా రాష్ట్ర గ్రూప్ వన్ అధికారిగా ఉద్యోగం సాధించిందని, ఇతరులకు స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. ఆమె వారి తెగలో చదువుకున్న మొదటి బాలికగా చరిత్ర సృష్టించిందన్నారు. ఎటువంటి సదుపాయాలు లేని అటువంటి వారు పట్టుదలే ధ్యేయంగా విజయం సాధించగా, ప్రస్తుతం మన ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నదని వాటిని వినియోగించుకొని విజయం సాధించాలని తెలిపారు. సమావేశం అనంతరం ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంటు ప్రొఫెసర్ ఎ.అర్జున అప్పారావు రూపొందించిన ఏకలవ్వ కరెంటు ఎఫైర్స్ పుస్తకాన్ని జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ విజిలెన్స్ కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.జోగారావు, శ్రీ గౌరీ లైబ్రరీ సంఘం అధ్యక్షులు కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు అంగీకరించకుంటే న్యాయ పోరాటమే



అనకాపల్లి, నవంబర్ 16, ప్రభాత వార్త

న్యాయమైన తమ డిమాండ్లను జిల్లా కలెక్టర్ ఆమోదించకుంటే న్యాయ పోరాటం చేస్తామని అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్ విస్తరణ నిర్వాసితులు స్పష్టం చేశారు. స్థానిక పిఎసిఎస్ ఆవరణలో శనివారం మునగపాక రోడ్డు విస్తరణలో భూమి, గృహాలు, ఇంటి స్థలాలు కోల్పోతున్న రైతులు, గృహ నిర్వాసితులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వారం రోజుల క్రితం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది భూములు కోల్పోతున్న బాధితులతో సమావేశం ఏర్పాటు చేశారని, గతంలో ఇంటి స్థలం గజానికి 18504 రూపాయలు, పంట భూమి గజానికి 11 వేల చెప్పున చెల్లించే విధంగా రెవిన్యూ సిబ్బంది కుదుర్చుకున్నారని అన్నారు. సకాలంలో రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయకపోవడం వలన సుమారు రెండేళ్ల కాలం గడిచిపోయింది. అప్పుడు మునగపాక లో ఇంటి స్థలానికి గజానికి 6000 రిజిస్ట్రేషన్ వేల్యూ ఉండగా అప్పటి వేల్యూ ప్రకారం 1+2 రేటిలో18,500 నష్టపరిహారం నిర్ణయించారు. నేడు రిజిస్ట్రేషన్ వేల్యూ పెరిగి 8 వేల రూపాయలు అయ్యిందని తెలిపారు. ఇప్పటి రిజిస్ట్రేషన్ వేల్యూ ప్రకారం సుమారు 24 వేల రూపాయలు అవ్వగా ఇదే రేటులో నష్టపరిహారం పంపిణీ చేయాలని అధికారులను మేము తెలియజేయడం జరిగిందని అన్నారు. అయితే అధికారులు గత రెండేళ్ల కిందట నిర్ణయించిన 18,500 ఇస్తామనడంతో దానికి మేము అంగీకరించలేదు. అయితే అధికారులు వేరొక సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పి, నేటికీ సమావేశం ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సిబ్బంది పంపించిన బాధితుల నుండి ఆధార్, బ్యాంకు ఖాతా నెంబరు వంటి ప్రూఫ్స్ పనులు చేస్తూ ఈ రేటుకు అందరూ అంగీకరిస్తున్నారని నమ్మబలికిస్తున్నారని అన్నారు. ఈ విషయమై ఈరోజు ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులందరూ ఒకే మాట పైకి వచ్చి ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ వేల్యూ ప్రకారం నష్టపరిహారం పంపిణీ చేయాలని, రానున్న రోజుల్లో సుమారు 25 సంవత్సరాల పాటు ఈ విషయమై విస్తరణ చేపట్టకూడదని, ఇల్లు కోల్పోతున్న బాధితులకు తప్పనిసరిగా ఇంటి స్థలం ఇవ్వాలని నే విధంగా సమావేశంలో చర్చించుకుని అందరూ ఏకాభిప్రాయంగా ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు కలెక్టర్ దీనికి అంగీకరించకుంటే న్యాయ పోరాటానికి సిద్ధపడాలని అందరం ఏకాభిప్రాయానికి వచ్చామని తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రగడ



ఎలమంచిలి, నవంబర్ 16, ప్రభాతవార్త

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించే సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవాలని తిరుమల రావడం జరిగిందని అన్నారు.

## యువజన ఉత్సవాలు ద్వారా యువత ప్రతిభకు గుర్తింపు : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త :

యువజన ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా యువత తమ ప్రతిభను ప్రదర్శించి, గుర్తింపు పొందవచ్చునని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం (ఎన్వైకె) ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గౌరీ గ్రంధాలయంలో "యువ ఉత్సవ్ 2024 వేడుకలను శనివారం ఉదయం జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యువతలో ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన, సృజనాత్మకత, మరియు సామూహిక చైతన్యాన్ని, దేశ భక్తిని పెంపొందించుటకు యువజన ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహించే పోటీలలో యువత మంచి ప్రదర్శన కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయి వేదికలలో అనకాపల్లి జిల్లాకు గుర్తింపు, పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా యువత వారి సాంప్రదాయ కళలు, నృత్యాలు, సంగీతం, నాటకాలు వంటి అంశాల్లో తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని, ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా యువత నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చునని తెలిపారు. యువత భారతదేశ అభివృద్ధికి, ఐకమత్యానికి పాటుపడాలని పిలుపు నిచ్చారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి జి.మహేశ్వరావు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యం, బానిసత్వం వలసవాద మనస్తత్వాలను తొలగించడం, వారసత్వం, ఐక్యత, సంఘీభావం, పౌరులలో కర్తవ్య భావం (పంచప్రమాణాలు) ప్రధాన అంశాలుగా యువశక్తి పెంపుదలలో భాగంగా జిల్లా స్థాయిలో సైన్స్ మేళా (వ్యక్తిగతం, గ్రూపు), యువ రచయితల పద్యాలు, పెయింటింగ్, ఫోటోగ్రఫీ, డిక్లమేషన్, సాంస్కృతిక, సంప్రదాయక ప్రదర్శనల పోటీలు నిర్వహించడం జరిగిందని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూనికలు, కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ కె.తామస్ రవి కుమార్, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఎన్వైకే రాష్ట్ర సలహా కమిటీ మాజీ సభ్యుడు కాండ్రేగుల వెంకటరమణ, ఇండియన్ మార్కిటెమ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫసర్ డాక్టర్ ఎం.జోగారావు, వివిధ పాఠశాలల విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## గంజాయి వినియోగం వలన తీవ్ర నష్టాలు :కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు



కసింకోట, నవంబర్ 16, ప్రభాతవార్త:

గంజాయి వినియోగించడం వలన తీవ్ర నష్టాలు చవి చూడవలసి వస్తుందని కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు చెప్పారు. శనివారం కశింకోట విశ్వ భారతి జూనియర్ కళాశాలలో సంకల్పం కార్యక్రమం లో భాగంగా గంజాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ స్వామి నాయుడు, ఎస్ ఐ కే మనోజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గంజాయి స్మగ్లింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలకు యువత దూరంగా ఉండాలన్నారు. యువత గంజాయి ఉపయోగించడం వలన తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి మత్తుకు అలవాటు పడ్డ యువత వారి భవిష్యత్తు అంధాకారంలోకి పోతుందని అన్నారు. గంజాయి తాగడం, ఆ మత్తులో స్మగ్లింగ్ చేయడం వలన యువత జైలు పాలు అవుతున్నారని ఈ సందర్భంగా విద్యార్థులకు చెప్పారు. ఇంకా గంజాయి వినియోగం వల్ల కలిగే నష్టాలు గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చట్టవిరుద్ధమైన గంజాయి సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల కలిగే చట్టపరమైన చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని విద్యార్థులకు వివరించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో మాస్ క్లీన్ నెస్ డ్రైవ్.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కమిషనర్..




ఎలమంచిలి నవంబర్ 16 ప్రభాతవార్త

పురపాలక సంఘంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ2024 కొనసాగింపు కార్యక్రమంలో పట్టణంలోని నెహ్రూ నగర్ సచివాలయం ఎస్సీ కాలనీ రింగ్ రోడ్డు పార్క్ ఏరియా నందు మాస్ క్లీన్లీనెస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా తుప్పలను చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.జె. ఎస్.పి.రాజు మాట్లాడుతూ వారంలో ఒకరోజు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇలాంటి కార్యక్రమాలు అనేకం మున్సిపాలిటీలో జరగాలని, ఈ పార్కులో తుప్పలు తొలగించి చెత్తను క్లీన్ చేయించి ఓపెన్ జిమ్ ఉన్నందున ప్రజలందరూ జిమ్మును ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండుటకు సహకరిస్తుందని ,పార్కులో ఎటువంటి చెత్తాచెదారాలు వేయకుండా ఉండాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు,ఎలమంచిలి మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ అల్లు స్వామి నాయుడు



కశింకోట,నవంబర్16, ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలపవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించవద్దన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే అత్యాశకు ఆశపడి ఎంతోమంది లక్షలాది రూపాయలను పోగొట్టుకున్నారని చెప్పారు. అత్యాశకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని సిఐ స్వామినాయుడు పేర్కొన్నారు.

## 108 ఉద్యోగులు సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



కశింకోట,నవంబర్16, ప్రభాతవార్త:

ఆపదల్లో ఉన్న ప్రజల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమించే తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఈనెల 25వ తేదీ నుంచి 108 సేవలు నిలుపుదల చేస్తామని 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పైలెట్ అప్పికొండ రామకృష్ణ,అర్.శివ, ఈ.ఎం.టీ ఎస్.చంద్రమోళిలు శనివారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. వినతిలో 108 ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వానికి పలు దఫాలుగా వినతులు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనె ల25వ తేదీ నుంచి 108 సేవలను బంద్ చేస్తామని చెప్పారు.

## కార్తీక పౌర్ణమి జ్వాలాతోరణంలో అపశృతి



అనకాపల్లి, నవంబర్ 16, ప్రభాత వార్త

శ్రీ సాంబమూర్తి కోవెల వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు నిర్వహించిన జ్వాలాతోరణం కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది. జ్వాలాతోరణం ప్రబల భక్తులపై పడడంతో అక్కడ దగ్గరగా చూస్తున్న వారిపై పడడంతో పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. బాధితులను పరామర్శించడానికి 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు గాయపడిన వారిని పరామర్శించారు. అక్కడ డ్యూటీ డాక్టర్ నాయుడుతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే విధంగా సహకారం అందించాలని కోరారు. గాయపడిన మినరాన శ్రీనివాస్, ఏడువాకుల శ్రీను, బి.సంతోష్‌తో మాట్లాడి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పీలా గోవింద సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి వారికి సహకారం అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాకుళం గణపతి, తలారి లక్ష్మీప్రసాద్, చింతపల్లి కొండబాబు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పద్యపఠనం పోటీలలో విద్యార్థినికి ప్రథమస్థానం



నక్కపల్లి, నవంబరు 16,,ప్రభాతవార్త

బాలలదినోత్సవాన్ని పురస్కరించుకుని పి.ఆర్.టి.యు. వారి ఆధ్వర్యంలో నర్సీపట్నం కేంద్రంగా నిర్వహించిన జిల్లాస్థాయి బాలల విజ్ఞాన ప్రతిభాపోటీలలో సీనియర్స్ విభాగంలో పద్యపఠనం పోటీలలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని జెరీనా కౌసర్ ప్రథమస్థానం సాధించినట్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు తెలిపారు.ఈనెల 14న సాయంత్రం నర్సీపట్నంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో స్థానిక మండల విద్యాశాఖాధికారులు, జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షులు డి.గోపీనాథ్ చేతులమీదుగా జ్ఞాపిక ను, ప్రశంసాపత్రమును అందజేశారని ఆచార్యులు తెలియజేశారు. శనివారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆయన ప్రత్యేకంగా అభినందించి మరికొంతమంది చిన్నారులు స్ఫూర్తి పొందాలన్నారు. ఇది పాఠశాలకు గర్వకారణమన్నారు.గత కొంతకాలంగా పద్యపఠనంలో శిక్షణ అందించి విద్యార్థుల ను పోటీలకు తయారుచేసిన తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులను ఆయన అభినందించారు. విజేత గా నిలిచిన జెరీనా కౌసర్‌ను గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, పాఠశాల కమిటీ ఛైర్మన్ మరియు ఉపాధ్యాయులు ఎస్.ఫాల్గుణ రావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవి,రమేష్ బాబు పాల్గొన్నారు.


## గ్రంథాలయోద్యమకారులకు నివాళులు



నక్కపల్లి, నవంబరు16, ప్రభాతవార్త

గ్రంథాలయ ఉద్యమకారుల కృషి ఫలితమే నేడు గ్రంథాలయాలను విద్యార్థులు, యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుంటున్నారని చిన దొడ్డిగల్లు హైస్కూల్ హెచ్.ఎమ్ కవిత అన్నారు.. శనివారం మండలంలో చినదొడ్డి గల్లు హైస్కూలు లో గ్రంథాలయోద్యమకారులు అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్.ఆర్.రంగనాధన్ లకు గ్రంథాలయ అధికారి కె.జనార్దన్ ఆధ్వర్యంలో హెచ్.ఎమ్ కవిత చేతులమీదుగా ఉద్యమకారులకు పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పుస్తక పఠనంపై ఆసక్తి అలవరచుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయుడు శ్రీను, పాఠకులు ఇందిర, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెల్లో స్వచ్ఛతాహీ సేవ..



నక్కపల్లి, నవంబరు16, ప్రభాతవార్త

మండలంలోని స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనుల్లో భాగంగా మండలంలోని జి .జగన్నాధపురం , చీడిక గ్రామాల్లో చెత్తను తొలగించారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, సచివాలయ, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది ,వెలుగు ఏబీఎన్ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను పరిశీలించిన ఎంపీడీవో



కసింకోట, నవంబర్ 16, ప్రభాతవార్త:

ఇటీవల ఎమ్మెల్యే ప్రారంభించిన అభివృద్ధి పనులను కస్ని కోట ఎంపీడీవో వివి రవికుమార్ శనివారం పరిశీలించారు. ఈ నెలాఖరుకు గోకుల షెడ్లు, సీసీ రోడ్లు పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లును ఆదేశించారు. వెదురుపర్తిలో సిసి రోడ్లు, గోకుల షెడ్లు, కసింకోట సత్తెమ్మ కాలనీలో సిసి రోడ్డు, కొత్తపల్లిలో గోకుల్ షెడ్, పేగాడలో సిసి రోడ్డు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఏపీవో ఎం శ్రీనివాసరావు, టెక్నికల్ అధికారులు శివాని ,కుమారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు




## గిరిజన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన



నక్కపల్లి, నవంబరు 16,,ప్రభాతవార్త

మండలంలోని ఉన్న చీడిక గ్రామపంచాయతీ అభివృద్ధి విషయమై " ధర్తి అబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్" కోసం అవగాహన ఐఇసి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం 17 శాఖల ద్వారా గిరిజనులకు విజన్ నుండి మిషన్ కు అనే నినాదంతో అన్ని రకాల సౌకర్యాలు గ్రామపంచాయతీ స్థాయిలో ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిణి నాగ శిరీష హాజరై గిరిజనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు వారు తయారు చేసే అనేకమైన వ్యవసాయ ఉత్పత్తి పైన ఏ విధంగా వాటిని విక్రయించాలి వాటికున్న ప్రాధాన్యత వివరించారు. ముందుగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆమె పరిశీలించి ఆ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈఓఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నరసింహారాజు, ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఎనర్జీ ఎస్ ఏ పీ ఓ భాగ్యలక్ష్మి, ఐ సి డి ఎస్ పి ఓ శ్రీవిద్య తోపాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పేకాట శిబిరంపై దాడులు ఆరుగురు వ్యక్తుల అరెస్ట్

నక్కపల్లి, నవంబరు 16,,ప్రభాతవార్త

ఎస్ రాయవరం మండలం ఎస్. రాయవరం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఒక శిబిరంపై శనివారం అక్కడ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో జరిగిన ఆ దాడుల్లో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 9040 నగదు స్వాధీనం చేసుకున్నామని స్థానిక విలేకరులకు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు అవగాహన అత్యవసరం



అనకాపల్లి, నవంబరు 16, ప్రభాతవార్త

పరిశ్రమలలో ప్రమాదాలను నివారించడానికి, అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఎదుర్కోవడానికి కార్మికులు అవగాహన కలిగి ఉండాలని జాతీయ విపత్తు స్పందన దళం 10వ బెటాలియన్ టీం కమాండరు వై. సత్యనారాయణ తెలిపారు. శనివారం పరవాడలో గల ఇండియన్ ఆయిల్ కార్పొరేషను మరియు సువెన్ ఫార్మా కర్మాగారాలలో సిబ్బందికి, కార్మికులకు ప్రమాదాల సమయంలో పాటిం చవలసిన జాగత్తలు, తక్షణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరుగకుండా భద్రతా ప్రమాణాలు పాటించడం కార్మికుల మొదటి కర్తవ్యంగా భావించాలని తెలిపారు. పీపీఈ ఉపయోగం, ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, పని ప్రాంతం పరిశుభ్రత, నిర్వహణ, ప్రమాదసూత్రాలను గుర్తించడం, నియమాలు, ప్రోటోకాళ్లకు అనుగుణంగా పని చేయడం, నియంత్రణ పద్ధతులు, ఫైర్ డ్రిల్స్ నిర్వహించడం, ప్రథమ చికిత్స గురించి అవగాహన తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

## భూములు సర్వే ..



నక్కపల్లి, నవంబరు 16,,ప్రభాతవార్త

మండలంలోని చిన్నతీనార్ల గ్రామ రెవెన్యూ పరిధిలో ఎన్ఏఓబి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో పాటు జిల్లా పరిపాలన విభాగానికి సంబంధించిన అధికారి పర్యవేక్షణలో తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో భూములు సర్వే శనివారం నిర్వహించారు. ఈ గ్రామానికి సంబంధించిన భూములు వివరాలను సర్వేర్ సత్తిబాబు అధికారులకు వివరించారు వీఆర్వో ఉన్నారు.

## గంజాయితో ఒక వ్యక్తి అరెస్టు



గొలుగొండ నవంబర్ 16,ప్రభాతవార్త

16కేజీల గంజాయితో యువకుడు పట్టుబడినట్లు కృష్ణదేవి పేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపారు. స్కూటీపై వస్తున్న యువకుడిని తనిఖీ చేయగా గంజాయి బయటపడింది అన్నారు. పాత కృష్ణా దేవి పేట సమీపంలో బంగారంపేట దారిలో నిర్వహించిన తనిఖీల్లో 16 కేజీలు గంజాయితో యువకుడు పట్టుబడ్డారు. పట్టుబడిన యువకుడు కృష్ణా జిల్లా మచిలిపట్నం గ్రామానికి చెందిన కాగిత జస్వంత్ ను స్టేషన్కు తరలించామణి అన్నారు. గంజాయి తో పాటు స్కూటీ సెల్ ఫోను స్వాధీనం చేసుకొని కేసు ఏమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వెంటనే ఆపాలి : సిపిఎం




నక్కపల్లి, నవంబరు 16,ప్రభాతవార్త

రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. శనివారం నక్కపల్లిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముందుగా పలు జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారు. ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారు. ఇప్పుడు విద్యుత్ వినియోగదారుల అనుమతిలేకుండా నివాస గృహాలకు మీటర్లు బింగించడానికి ప్రయత్నిస్తున్నారని ఇది దారుణం అన్నారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట లో స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ప్రజలు అడ్డుకున్నారు. జిల్లాలో ఎక్కడా స్మార్ట్‌మీటర్లు బిగించినా ప్రజలందరూ ప్రతిఘటించాలని సిపిఎం కోరుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు అన్నారు. వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించి ఈనాడు నాడు మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చివారే నేడు మీటర్లు బిగిస్తుండం ప్రజలను మోసం చేయడమే అవుతుంది అన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేయాలన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని. స్మార్ట్ మీటర్లు ఆపాలని. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. స్మార్ట్ మీటర్లపై ఎక్కడికక్కడ ప్రజలు ప్రతిఘటించాలి. ప్రజా ప్రతినిధులను నిలదీయాలని. స్మార్ట్ మీటర్లు ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళనలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సిపిఎం కోరారు. నాయకులు ఎం.సత్యనారాయణ,కోడా కాశి రావు ఎం బాపూజీ పి దావీదు రాజు సిహెచ్ అప్పలరాజు ఉన్నారు.

## కామ్రేడ్ ముద్దా తమ్మయ్యకి ఘన నివాళులు



నక్కపల్లి, నవంబరు 16,ప్రభాతవార్త

నక్కపల్లికి చెందిన సిపిఎం నాయకులు కామ్రేడ్ ముద్దా తమ్మయ్య వర్ధంతి సందర్భంగా శనివారం నక్కపల్లిలో ఆయన స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నక్కపల్లి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ ముద్దా తమ్మయ్య ఆనాటి ప్రభుత్వం తీసుకున్న కల్లు నిషేధానికి వ్యతిరేకంగా కల్లు గీత కార్మికులకు అండగా ఉండి పోరాడుతున్నారని తమ్మయ్యపై తీవ్రమైన నిర్బంధానికి గురిచేసి ఇరవై మూడు సంవత్సరాల వయసులో ఆయన కు కరెంట్ షాక్ ఇచ్చి హత్య చేసిందని తెలిపారు. ఆయన అతి చిన్న వయసులోనే ఈ ప్రాంతంలో ప్రజలు హృదయాలలో చెరగని ముద్ర వేశారని,ఈ ప్రాంత సమస్యలు పైన,ఈ ప్రాంతం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.నేడు మనం ఈ ప్రాంతం అభివృద్ధికు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే గౌరవం, ఆయన ఆశయాన్ని సాదించడం అవుతుందని తెలిపారు.నాయకులు కొప్పిశెట్టి వీరబాబు, అడ్డూరిలోవరాజు, పెద్దిరెడ్డి రమేష్,అల్లాడ తాతారావు,ముద్దా రాజు, కోసూరి నాని బాబు,బత్తుల రమణ,దేవర వీరబాబు,సకుర అప్పారావు ,బొక్స్ రాము తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల గుండె అవేదన..

**ఎటపాక, నవంబర్ 16, ప్రభాతవార్త**

ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధి కోసం వారి జీవన ఉపాధి కోసం ప్రతి ఏటా ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేస్తుంటే ఉంటే కొందరు వ్యక్తులు మాత్రం వారి చట్టాలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు అన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి..ఏజన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వారికి కల్పించింది సమాజంలో వారు కూడా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి అని ప్రతి ఏటా ఏదో ఒక సంక్షేమ పథకం ప్రభుత్వం ప్రవేశ పెడుతుంది. ఉన్నత స్థాయి అధికారులు నుండి క్రింది స్థాయి అధికారులు వరకు వారి వినతులను ప్రక్కన పెడుతున్నారు. గిరిజనేతరులు అమాయక గిరిజనులను మోసం చేస్తూ వారి ఆర్థిక మానసిక పరిస్థితుల్ని ఆసరా చేసుకొని వారితో గిరిజనేతరులు అక్రమ సంబంధాలు పెట్టుకొని వారినీ వివాహం చేసుకొని వారి ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి అవకాశాన్ని గిరిజనేతరులు అనుభవిస్తున్నారు.ఇంత జరుగుతున్నా కూడా కొన్ని గిరిజన ప్రజా సంఘాలు అలాగే ఉన్నత స్థాయి అధికారులు కూడా తెలిసి కూడా వారికి కొమ్ము కాస్తున్నారు అన్న విమర్శలు కూడా లేకపోలేదు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు ల్లో కూడా గిరిజ నేతరులు ముందు అడుగు లో ఉన్నారు.ఏజన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ఉన్నత స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని పలువురు ఆరోపిస్తున్నారు.



**మడివి నెహ్రూ.. ఏపీ ఆదివాసీ జేఏసీ సెంట్రల్ కమిటి మెంబర్..**

ఆదివాసీల శీగి రిజర్వేషన్ ఉద్యోగ ఫలాలను దోచుకుంటున్న అక్రమ శీగి ఉద్యోగులను వెంటనే ఉద్యోగాలనుండి తొలగించాలి. వారి, వారి కుటుంబంలోని ఇతర శీగి సర్టిఫికెట్లు కూడా రద్దు చేయాలి. వారిపై క్రిమినల్ అలాగే శీది/శీగి ఎట్రాసిటి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.



**బంగారు వెంకటేశ్వర్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు**

ఏజన్సీ ప్రాంతాల్లో అమాయక గిరిజనులను మోసం చేస్తూ వారి ద్వారా నకిలీ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు పొంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని అలాగే వారిని ఉద్యోగం నుండి తొలగించాలి అని అన్నారు.గతంలో ఎన్నో సార్లు ఉన్నత స్థాయి అధికారులు దృష్టి కి తీసుకువెళ్ళి ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న దాఖలాలు కూడా లేవు అని అవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాజవొమ్మంగి నక్కదాడిలో నలుగురు గిరిజనులకు గాయాలు

**రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త**





శనివారం పొలాలకు వెళుతున్న నలుగురు గిరి జనులను నక్క దాడి చేసి కాళ్ళు ప్రాంతాల్లో గాయ పర్చి నట్లు వాతంగి పంచాయితీ ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ తెలిపారు. గాయ పడిన గిరిజనుల్లో కంచెం మణి, కంచెం నాగేశ్వరరావు, కొర్రాబు రాంబాబు, సాదనపల్లి మల్లేష్ ఉన్నారు. ఈనలుగురిని జడ్డంగి ఆసుపత్రికి తరలించారు. పి.హెచ్.సి డా.నాగార్జున టిటి, ఏఆర్వీ ఇంజక్షన్ లను చేసి ప్రాథమిక చికిత్సను అందించారు. ప్రాణాపాయం లేదని డా.నాగార్జున అన్నారు. పొలాలకు వెళ్ళే రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి వై.స్.ఎంపిపి జుర్రా రాజేశ్వరి తెలిపారు.

## అధికారులు తీరుపై సభ్యులు అగ్రహం

**దుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 16ప్రభాతవార్త**



మండల సర్వసభ్య సమావేశానికి సమయపాలన పాటించని అధికారులపై గైర్హాజరైన అధికారులపై స్థానిక మండల ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు వారి తిరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ బాకా.ఈశ్వరి అధ్యక్షతన సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 11 గంట లకు హాజరు కావలసి ఉండగా కొన్ని శాఖ అధికారులు ఆలస్యంగా 12 గంటల తర్వాత హాజరయ్యారు. అది కూడా మండల స్థాయి అధికారులు హాజరు కాకుండా అసిస్టెంట్లను సమావేశానికి పంపించడంతో సభ్యులు తప్పు పట్టారు. ప్రతి సమావేశానికి నిత్యం ఇలాగే జరుగుతుందని ఇప్పటికైనా మార్చుకోవాలని ఎంపీపీ, జడ్పిటిసి తోపాటు వైసీపీలు ఎంపీటీసీలు సర్పంచులు మూకుమ్మడిగా అధికారుల తీరుపై మండిపడి తక్షణమే సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకుంటారా లేదా స్పష్టమైన సమాధానం చెప్పాలంటూ ఎంపీడీవోకు పట్టుబట్టి నిలదీశారు దీంతో స్పందించిన ఎంపీడీవోఎవరైతే గైరా జారురయ్యారు. పంచాయతీ పరిధి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగిన ప్రోటోకాల్ పాటించి పంచాయతీ సర్పంచ్ ఎంపీటీసీలు వార్డు సభ్యులకు ఆహ్వానించకుండా వేరే వారితో అభివృద్ధి పనులు ప్రారంభించడం సరికాదని ఇప్పటినుంచి అయినా ప్రోటోకాల్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను నిలదీశారు. అంగన్వాడి కేంద్రాల్లో కూడా సమయపాలన పాటించి నిర్వహణ కొనసాగించే విధంగా చర్యలు తీసుకొని గుడ్లుతోపాటు ఇతర పౌష్టికాహార సరుకులు వచ్చినప్పుడు స్థానిక వార్డు సభ్యులు కానీ సర్పంచ్ లకు కానీ ఎంపీటీసీలకు సమాచారం అందిస్తే వాటి నాణ్యత పై పరిశీలించడానికి అవకాశం ఉంటుందని సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎంపీడీవోను సభ్యులు కోరారు. ఎంపీపీ బాకా ఈశ్వరి,జడ్పిటిసి సిహెచ్ జానకమ్మ, వైస్ ఎంపీపీలు పి లలిత ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఎంపీటీసీలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు




**దుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 16ప్రభాతవార్త**

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక ప్రభుత్వం కళాశాల విద్యార్థులు బాలికల పాఠశాల విద్యార్థినిలు సుమారు 40 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పెరుగుతుందని చెప్పారు. హై స్కూల్ ఉత్తీర్ణత అయిన తర్వాత ఆ పైన ఇంటర్మీడియట్ తో పాటు ఉన్నత చదువులు చదవడానికి కావలసిన పుస్తకాలు ఉందా టైంలో అందుబాటులో ఉన్నాయని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి మంచి ఉన్నత చదువులకు వెళ్లే విధంగా చూసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ సుబ్బారావు, ఉద్యోగుల విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి మార్జిన్లలో ఆక్రమణలు తొలగించాలి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, నవంబర్16 ,ప్రభాతవార్త**



పాడేరు జిల్లా ప్రధాన కేంద్రంగా మారినప్పటి నుంచి రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా రహదారి మార్జిన్లలో వ్యాపారులు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించికోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఉదయం ఎస్పి అమిత్ బర్దర్ తో కలసి పాత బస్ స్టాండ్ నుండి ఆర్టిసి బస్ స్టాండ్ వరకు గల రహదారిని పరిశీలించిన కలెక్టర్ ఆర్ అండ్ బి రహదారి నుండి జాతీయ రహదారిగా మార్పు చెందిన నేపధ్యంలో రంపచోడవరం నుంచి బొడ్డవర కూడలి వరకు వంద మీటర్ల విస్తీర్ణం జరుగుతుందని, ప్రస్తుతం ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్నందున తొలగించాలని ఆదేశించారు. ఐతే వ్యాపారులందరికి ముందుగా అవగాహన కల్పించాలని, నోటీసులు జారీ చేయాలని సూచించారు. పలు షాపులు పరిశీలించిన కలెక్టర్ ఆయా ప్రాంతాలలో స్థలం ఆక్రమించి కట్టుకున్నవారిపై ఆగ్రహం వ్యక్త పరిచారు. జి+వన్ నిర్మాణానికి నిభందనలు ప్రకారం రుసుము చెల్లిస్తే అనుమతులు ఇచ్చి క్రమబద్ధీకరించాలని పంచాయతి అధికారులను ఆదేశించారు. పాదేరుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ముందుగా అవగాహన కల్పించడమ జరుగుతుందని, తరువాత నోటీసులు జారీ చేస్తామని, స్పందించకపోతే నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఎస్పి అమిత్ బర్ధర్, పోలీస్ ఇన్స్పెక్టర్ ఆర్ అండ్ బి ఇఇ బాల సుందర బాబు, డిపిఒ లవ రాజు, తహసిల్దార్ వి.త్రినధారావు నాయుడు, సర్పచ్ కే.ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## మెరకచింత డిప్యూటీ వార్డెన్ సస్పెన్స్ ప్రదానోపాధ్యునికి షోకాజ్ నోటీస్

### ఇంచార్జ్ ఉప సంచాలకులు రజని

**పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త:**

హుకుంపేటమండలం మెరకచింత ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ ఎం.పి కోటేశ్వర రావును సస్పెండ్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు ఎల్. రజని ఉత్తర్వులు జారీ చేసారు. అదేవిధంగా అదే పాఠశాలలో ప్రదానోపాధ్యయురాలుగా పని చేస్తున్న ఎస్. శాంత కుమారికి షోకాజ్ నోటీస్ జారీ చేసారు. వివరాలలోకి వెళ్తే... 15వ తేదీ అర్ధ రాత్రి పాఠశాలకు చెందిన 20 బస్తాల బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా బాకూరు గ్రామస్తులు పట్టుకుని సీజ్ చేయడం జరిగింది. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న ఇంచార్జ్ ఉప సంచాలకులు నేరుగా వెళ్లి విచారణ జరపగా ఆ బియ్యం మెరకచింత పాఠశాలకు చెందినవిగా గుర్తించి ప్రాథమిక విచారాణ ప్రకారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ సూచనల మేరకు డిప్యూటీ వార్డెన్ ను సస్పెండ్ చేయడంతో పాటు హెచ్ఎం ను సంజాయషీ కోరినట్లు ఎల్, రజని తెలిపారు. పూర్తి విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఆమె వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులను కలిసిన తెలుగు యువత నాయకులు



**ఎటపాక, నవంబర్ 16, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోల వీరాంజనేయ స్వామి ని కలిసి ఏజన్సీ ప్రాంతాలలో అర్హత కలిగిన ప్రతి పేద వారికి గృహాలు కేటాయించాలని కోరారు. స్పందించిన అందరికి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి కలిసి ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో త్రీఫేస్ లైన్ కావాలని కోరగా వెంటనే స్పందించి పాడేరు ఎస్సీ తో మాట్లాడి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించినారు. జల వనరుల శాఖ మాత్యులైన శ్రీ నిమ్మల రామానాయుడు కలిసి పోలవరం నిర్వహిస్తున్న సమస్యల గురించి వివరించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇప్పించాలని కోరారు. ఎటపాక నుండి కన్నాయి గూడెం వరకు ఐదు కిలోమీటర్ల పరిధిలో కరకట్ట మంజూరు చేయాలని కోరారు. స్పందించి తగు చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు నలజాల శ్రీకాంత్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల .రంజిత్ కుమార్, ఎటపాక మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్, ఎటపాక మండల ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఘనమైన గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తాం..

**పాడేరు, నవంబర్16, ప్రభాతవార్త**



ఆదివాసీల ఘనమైన గిరిజన సంస్క ృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తామని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. బీహార్ రాష్ట్రం జమూయి జిల్లాలో జన జాతీయ గౌరవ దివస్ భాగంగా నిర్వహించిన గిరిజన యోధుడు, భగవాన్ బిర్సా ముండా 150 జయంతి వేడుకలలో శుక్రవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జన జాతీయ గౌరవ దివస్ వేడుకలలో మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్ర ప్రదేశ్ నుండి పాడేరు ఐటిడిఏ పరిధిలోని ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ నేతృత్వంలో అరకు వ్యాలీ మండలం కొత్తభల్లు గూడ ఆదివాసీ గిరిజనులు పాల్గొనే అవకాశం లభించింది. గత జనవరి నెలలో కొత్తభల్లు పంచాయతీలో పి.యం జన్ మన్ కార్యక్రమానికి ముందు, తరువాత ఆదివాసీ గిరిజన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, తాగునీటి పథకాలు, రహదారుల నిర్మాణాలు, విద్యుత్ సదుపాయాలు, గృహ నిర్మాణాలు, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీపై రూపొందించిన ఆల్బమ్ ను ఆదివాసీ గిరిజన బృందం నుండి స్వాభి గంగ చేతుల మీదగా ప్రధాన మంత్రికి బహూకరించారు. స్వాబి గంగ తో సుమారు అరగంట సేపు ప్రధాని ముచ్చటించారు. గిరిజన ప్రాంతంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రధాన మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరకు మ్యూజియం క్యూరేటర్ మురళి ,మ్యూజియం సిబ్బంది గణపతి, విడివికె ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీ.వో ఇవ్వాలి



**పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త:**

మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీ.వో ఇవ్వాలని కోరుతు ఐ టి డి ఎ వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ, అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్కి వినతి పత్రం అందజేశారు. అంగనవాడి, వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. నాగమ్మ, వి భాగ్యలక్ష్మి, సిఐటియు సహకార దర్శి ఎల్ .సుందర రావు మాట్లాడుతూ మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవో వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా కేంద్రం వద్ద ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీలకు గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం వెంటనే అమలు చేయాలని, పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన వాడే మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్నారు. అంగన్వాడి సెంటర్స్ నిర్వహణకు వర్కర్ పని, హెల్పర్ పని చేయడం వలన పని భారం పెరిగింది. మినీ వర్కర్స్ లకు ప్రమోషన్ ఇవ్వాలని, జీవో ఉన్న సక్రమంగా అమలు కావడం లేదు. ఎన్నికల మందు కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు చెయ్యాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. లేనిచో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిసెంబర్ 12వ తారీకు నుంచి భారీ ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి 11 మండలాల ప్రాజెక్టులు లీడర్స్ పాలు కావడం జరిగినది.ఇంద్ర, పెం టమ్మ, అప్పలకొండ, రాములమ్మ, అప్పల నర్స, కొండమ్మ, నిర్మల, సుజాత, అంగనవాడి కార్మికులు పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తినాయుడు మరణం టీడీపీ పార్టీకి తీరని లోటు: జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త:**

అల్లూరి సీతారామరాజు జిల్లా కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు గుండె పోటుతో మరణించడం తెలుగుదేశం పార్టీకి నారా కుటుంబానికి తీరని లోటని రామ్మూర్తినాయుడు మరణం తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యామని నారా వారి కుటుంబానికి మనో ధైర్యం ఇవ్వాలని భగవంతునికి ప్రార్థిస్తున్నానని జీసీసీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## మారుమూల గ్రామాల్లో టీడీపీ సభ్యత నమోదు

**కొయ్యూరు,నవంబర్16 ప్రభాతవార్త**



మండలంలోని చిట్టింపాడు పంచాయతీ మారుమూల గ్రామాల్లో లింగాపురం గోపవరం గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. శనివారం పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్ఛార్జ్ గడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు, టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో టిడిపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ సభ్యత్వం చేయించుకోవడం వలన వచ్చే లబ్ధి లబ్ధిదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందడం వలన ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన ఎడల మట్టి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు, బీమా కింద ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వబడునని ఇది సభ్యత్వం కార్డు ఉన్నవారికి వర్తిస్తుందని ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివరించారు. కావున అర్హులందరూ టిడిపి సభ్యత నమోదు చేయించుకోవాలని ఆ గ్రామస్తులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాడి వెంకటేశ్వర్లు, కూడా సత్తిబాబు, పాంగి లక్ష్మణరావు, గెమ్మెలి నర్సింగరావు, కూడా బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి.. కూటమికి రెండు కళ్ళు : జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్



**కొయ్యూరు, నవంబర్16, ప్రభాతవార్త**

సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఈ రెండు కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని టిడిపి నేత, రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. మండలం లోని రేవళ్లు పంచాయితీలో కంటారంలో నాలుగు లక్షల నిధులతో 105 మీటర్ల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం, తదితర పనులు చేసేందుకే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సంక్షేమం అభివృద్ధి ప్రస్తుత కూటమి ప్రభుత్వం హయాంలోనే జరుగుతున్నాయని, గ్రామంలోని ఏ సమస్య ఉన్న తమ వద్దకు తీసుకువస్తే దానిని పరిష్కార దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. రేవళ్లు సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, బిజెపి నేత మేడి బోయిన చక్కరావు (చిన్న) టిడిపి నేతలు మట్టపర్తి అప్పలరాజు, అప్పారావు తదితర నేతలు పాల్గొన్నారు

## పివిటిజి" గ్రామాల్లో జన్మన్ వెలుగులు



**కొయ్యూరు, నవంబర్16 ప్రభాతవార్త**

ప్రభుత్వం ఆదివాసీ గ్రామాల్లో పివిటిజి లబ్దిదారులకు మంజూరు చేసిన "జనమన్ "గృహాల నిర్మాణాలు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ మేరకు మండలంలోని అంతాడ పంచాయితీ లో ఉన్న గంపరాయి, టేకురాయి, పివిటిజి గ్రామాల్లో ఊపందు కున్నాయి. అంతాడ సర్పంచ్ సుర్ల చంద్రరావు, ఏఈ గోవింద్ ఆధ్వర్యంలో వారం రోజులుగా కల్పించిన అవహగనతో ఆయా గ్రామాల్లో మంజూరైన 48 ఇళ్లలో శనివారం నాటికి 40 ఇళ్ళు పునాదులు పూర్తి కాగా మిగిలిన లబ్బిదారులకు సర్పంచ్ చంద్రరావు చొరవ తీసుకుని జనమన్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ఆయా గ్రామాల్లో గృహ నిర్మాణ శాఖ అధికార్లు తో పర్యటించి ముమ్మరంగా ప్రారంభం చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇదే పంచాయితీ లో అసంపూర్తిగా నిర్మించి ఉన్న ఇళ్ల ను నిర్మించేలా గృహ నిర్మాణ శాఖ సిబ్బంది లబ్దిదారులకు సూచించారు. కాగా ఇప్పటికే పునాదులు పూర్తి చేసిన 15 మందికి పెమెంట్ అందించగా మిగిలిన వారికి రెండు రోజుల్లో బెస్మెంట్ బిల్లు ను లబ్దిదారులకు బ్యాంక్ ఖాతా లో జమ చేయనున్నట్టు ఏ ఈ గోవింద్ తెలిపారు. ఈ జన్ మన్ ఇళ్ల పరిశీలించిన వారిలో డిజిటల్ అసిస్టెంట్ దినేష్, వర్క్ ఇన్స్పెక్టర్ గిరీష్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.




## పల్లాల రామలక్ష్మి సూచనలతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

**వి.ఆర్.పురం, నవంబర్ 16, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ రంపచోడవరం నియోజకవర్గం సమన్వయ కర్తగా నియమితులైన మాజీ జడ్.పిటిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పల్లాల రామలక్ష్మి సూచనలతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని, ఆ పార్టీ వి.ఆర్.పురం మండల అధ్యక్షులు అండిమేని లీలకృష్ణ నాగేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో లీలకృష్ణ నాగేంద్ర ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. పల్లాల రామలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. రామలక్ష్మి కి ఆ పదవి వరించెందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శతకం.బుల్లి బాబు కు, పదవి కల్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్ షర్మిలరెడ్డి, రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ జగతా.శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు కుంజా.రమేష్, కడుపు.సత్యనారాయణ( క్రాంతి), సయ్యద్. సర్ఫరాజ్, మడకం.జానయ్య, కారం.దేవరాజు, తెల్లం.సాయిబాబు, కుంజా.శ్యామల, మడకం సుబ్బలక్ష్మి, కుంజా.గాంధీ, మస్కపల్లి కిషోర్, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో,మోటర్ వాహన డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ

**పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త:**




ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చలో విజయ వాడ కార్యక్రమాన్ని జయప్రదం కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఏఐటియు సి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో ఆటోలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు జిల్లా కో కన్వీనర్ అమర్ నువ్వు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కార దిశగా పెద్ద ఎత్తున ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించగా ఎన్నికలకు ముందు టిడిపి ప్రభుత్వం ప్రచారంలో భాగంగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి ఐదు నెలల పైబడి గడుస్తున్నప్పటికీ ఆటో కార్మికుల కోసం కనీసం ఒక్క మాట కూడా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం దారుణమని అన్నారు. అలానే ఆటో మరియు మోటర్ వాహన డ్రైవర్లకు,కార్మికులకు ప్రభుత్వం పిఎఫ్ ,ఈఎస్సీఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో మరియు మోటర్ డ్రైవర్లకు పెనాల్టీలు పెంచేటువంటి 21, 31 జీవోలను తక్షణమే రద్దు చేస్తానని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది నేటికీ రద్దు చేయలేదు. తక్షణమే 21, 31 జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జరిమానాలు భారీ ఎత్తున ఆటో మరియు మోటార్ కార్మికులపై విధిస్తున్నారని తక్షణమే జరిమానాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు అన్నా మున్నా,కూడా శాంతి బాబు, ఆనంద్, గణేష్, వెంకటరమణ, వంశి, లక్ష్మణ్,, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్గా పల్లాల రామలక్ష్మి

**రంపచోడవరం, నవంబర్ 16,ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు నియమించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా పల్లాల రామలక్ష్మి నియమితమైనట్లు రామలక్ష్మి ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి నియోజకవర్గ కోఆర్డినేటర్గా నియమించినందుకు పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఎస్.బుల్లిబాబు లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నియోజవర్గంలో పార్టీ బలోపేతం బలోపేతం చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

## పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర ఆలయం వద్ద ఘనంగా శాస్త్రీయ నృత్య ప్రదర్శన



**పాడేరు,నవంబర్16, ప్రభాభాతవార్త:**

పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయం ప్రాంగణం వద్ద శాస్త్రీయ నృత్య ప్రదర్శన, అన్నమయ్య సంకీర్తన ఘనవలి ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం వాగ్దేవి నృత్య లయం, హంస వాహిని శ్రీ మాధవ సంగీత ఆలయం, స్థానిక చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాడేరు ఆధ్యాత్మిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వారికి మెమొంటోస్, ప్రశంసా పత్రాలు ఆలయం తరపున అందజేసారు. ఆధ్యాత్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో మరిన్ని శాస్త్రీయ నృత్య ప్రదర్శన జానపద కలలు విద్యా వైజ్ఞానిక రంగాల్లో కృషి చేసిన వారికి ప్రోత్స హిస్తామని తెలియజేశారు.ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, శిక్షకులు సౌందర్య సురేష్, మ్యూజిక్ టీచర్ వెంకట గణపతి గసాడి, కటారి వెంకట రమణ, ముఖ్య కార్య నిర్వాహకులు, దేశి ది బాబురావు, కొట్టగుల్లి రామారావు, వంతిని రాజబాబు, బత్తుల రాజు, బొడ్డు ముక్కందరావు, సిద్ధ నాది కొండలరావు, గౌరీ శంకర్ నాగు,శివరాత్రి శ్రీను, సత్యవరపు సోమరాజు కోనే శివ, సలుగు మోహన్, ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు

## నేడు సాయిబాబా అలయంలో అభిషేకాలు, అన్నదానం

**రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి సాయిబాబా ఆలయ 23 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఉదయం నుండే ఆలయంలో పాలాభిషేకం, పుష్పాభిషేక పూజలు జరుగుతాయని అన్నారు. మధ్యాహ్నం 12 నుంచి భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. సాయిబాబాను దర్శించుకొని ఆశీస్సులు పొందాలని కోరుతున్నారు..

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**అరకులోయ, నవంబర్ 16, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంధాలయ వారోత్స వాలు సందర్భంగా నిర్వ హించే వివిధ పోటీలకు సంబం ధించిన కరపత్రాన్ని శనివారం కళాశాలలో ఆవిష్కరిం చారు. 57వ గ్రంధాలయ వారోత్స వాలు సందర్భంగా మహిళ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, పద్య పోటీలు, క్విజ్ తదితర పోటీలు నిర్వహి స్తున్నారు. ఈ మేరకు ఆ ఫోటోలకు సంబంధించిన కర పత్రాన్ని కళాశాల అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు తెలిపారు. విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కళాశాల అధ్యాపకులు ధర్మారావు, బాలరాజు, డాక్టర్ బలరాం, ప్రసాద్, దివ్య, మోనికా, డాక్టర్ స్వర్ణలత, సంధ్య, అన్నపూర్ణ, శోభన్, అఖిల్, సరస్వతి, లాలికుమారి, రోజారాణి అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సారా బట్టీపై పోలీసులు దాడులు..

**రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త**

శనివారం రాజుపేట గ్రామ శివారున అటవీ ప్రాంతంలో సారా బట్టీపై రాజవొమ్మంగి ఎస్. ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు దాడులను నిర్వహించారు. 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 లీటర్లు సారాతో ఇద్దరిని పట్టుకున్నామని ఎస్.ఐ నరసింహమూర్తి తెలిపారు. సారాతో పట్టుబడిన ఇద్దరిని అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్.ఐ అన్నారు.సారా తయారీ, రవాణా, అమ్మడం నేరమని అన్నారు. అలా చేస్తే చట్టపరంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందని ఎస్.ఐ అన్నారు.

## డ్రాయింగ్, పెయింటింగ్ విద్యార్థులలో సృజనాత్మక శక్తి వృద్ధి



మాకవరపాలెం నవంబర్ 16 (ప్రభాతవార్త)

విద్యార్థి దశ నుండే డ్రాయింగ్ పెయింటింగ్ వంటి శిక్షణలలో పోటీలు నిర్వహించడం వలన వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీసిందుకు వీలు కలుగుతుందని గౌతమి కళా సమితి వ్యవస్థాపకుడు పి.రంగరాజు అన్నారు. ఈ మేరకు శనివారం మాకవరపాలెం శాఖ గ్రంథాలయంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఈరోజు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి గౌతమి లలిత కళా సమితి వ్యవస్థాపకులు పి.రంగరాజు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థుల మధ్య వివిధ పోటీలు నిర్వహించడం ఎంతో మంచిదన్నారు. వివిధ కళల పట్ల విద్యార్థుల్లో పోటీలు నిర్వహించడం వలన వారిలో దాగి ఉన్నటువంటి సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో గౌతమి కళా సమితి కార్యదర్శి ఎం శేషగిరిరావు ఏపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షులు ఎన్ శ్రీరామ్మూర్తి శాఖగ్రంథాల అధికారి వి చంద్రకళ డ్రాయింగ్ పోటీల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం

నక్కపల్లి, నవంబరు 16,,ప్రభాతవార్త



జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా కమిటీ సారధ్యంలో పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక 50 పడకల ఆసుపత్రిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ ల ఆధ్వర్యంలో రోగులకు పరామర్శించి రొట్టెలు పంపిణీ పంపిణీ చేశారు. జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలను శుభాకాంక్షలు తెలుపుకొని జర్నలిస్టులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.శిరీష సీనియర్ పాత్రికేయులు డి.రాంబాబు,ప్రెస్ క్లబ్ కోశాధికారి నవర రమణాచార్యులు, మురళి కృష్ణ, పులిగి పెంటయ్య, కె వెంకటేష్ గిడుతూరి బాబ్జీ లకు శుభాకాంక్షలు తెలిపారు.

## నాటు సారా నిర్మూలనపై... ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయంపై అవగాహన



గొలుగొండ నవంబర్ 16, ప్రభాతవార్త

నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా గొలుగొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయ కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. కృష్ణాదేవి పేటలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి మధుసూదన్ నాటుసారా అమ్మకాలను నిర్మూలనే లక్ష్యంగా ప్రజలను చైతన్య పరిచి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాటుసారాతో గ్రామానికి జరుగు అనర్థాలు కుటుంబాలు విచ్ఛిన్నం పై వివరించారు. నాటుసారా అమ్మడం,రవాణా చేస్తూ పట్టుబడిన వారిని చట్ట ప్రకారం అమలు జరిగే శిక్షలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా నాటుసారా అమ్మితే ఎక్సైజ్ అధికారులకు సమాచారం చేరవేయాలని ఆటువంటివారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ ఐ రహీమ్,సిబ్బంది పాల్గొన్నారు.

## మాకవరపాలెం మండలంలో జోరుగా సాగుతున్న అభివృద్ధి పనులు



మాకవరపాలెం నవంబర్ 16 (ప్రభాతవార్త)

మాకవరపాలెం మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని రామన్నపాలెం శెట్టిపాలెం గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనులను ఆమె పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ అసెంబ్లీ స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆదేశాల మేరకు మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా పనులు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు రామన్నపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

గొలుగొండ నవంబర్ 16 (ప్రభాతవార్త)



చోద్యం హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు నూకరాజును ఘనంగా సన్మానించారు. పాఠశాల నుండి ఎంతో మంది విద్యార్థులను మండల స్థాయి జిల్లా స్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే విధంగా శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్నారని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధకు పాఠశాలకు తీసుకొస్తున్న గుర్తింపుకు ఉపాధ్యాయులంతా కలిసి సన్మానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళి



ఎలమంచిలి నవంబర్ 16 ప్రభాతవార్త:

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని గ్రంథాలయం=లో శనివారం గ్రంథాలయ ఉద్యమ నేతలు పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య డా.ఎస్. ఆర్. రంగనాథన్, చిత్రపటాలకు ఆదారి పూరీ జగన్నాధ్ రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ డిగ్రీ కళాశాల,సన్యాసి బాబు రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఆనంద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాల ప్రాముఖ్యతను గురించి ప్రజలను చైతన్యవంతులు చేయుటకు గ్రంథాలయ ఉద్యమం ప్రారంభించి అనేక గ్రంథాలయాలు స్థాపించి ప్రజలకు చైతన్యవంతులుగా చేయడానికి కృషి చేశారని అన్నారు గ్రంథాలయాలు విద్యార్థుల ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు గ్రంథాలయాల్లో వివిధ పుస్తక విభాగాలు విద్యార్థులకు పరిచయం చేశారు. లీ. సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ దుర్గారావు, పాఠకులు, పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవ



గొలుగొండ నవంబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రం గొలిగొండలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం నిర్వహించే స్వచ్ఛ హీ సేవలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అపారిశుధ్యాన్ని తొలగించారు. ఉన్న పిచ్చి మొక్కలు తొలగిస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను కుప్పలుగా వేసి శనివారం తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెంట్ బి సత్యనారాయణ వెలుగు ఎ పి ఎం కరుణానిధి, ఇంచార్జి విఐపీఆర్ డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆవరణలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

మాకవరపాలెం, నవంబర్ 16, ప్రభాతవార్త



మాకవరపాలెం మండల పరిషత్ సమావేశాలు ప్రతి శనివారం శుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరం మట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి పాల్గొన్న కార్యక్రమంలో మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి స్వచ్ఛ సేవా బాలదొర ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శనివారం ఆయా గ్రామాల పరిధిలోని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా మండల కేంద్రం మాకవరపాలెంలోని మండల కార్యాలయ సముదాయం పారిశుద్ధ్య మెరుగు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా చెత్తాచెదారం తొలగించే కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి స్వచ్ఛ సేవా బాలరాజు కార్మికులతోపాటు చెత్త చెదారం తొలగింపులో పూర్తిస్థాయిలో నిమగ్నమై పనిచేయడం అభినందనీయం

## గిరిజన విద్యార్థులు ఐఏఎస్ అధికారులుగా ఎదగాలి: జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు,నవంబర్16, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థులు ఐఏఎస్ అధికారులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాల యంలో లోచలపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమం పాఠశాల, తలార్ సింగి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థు లతో కలిసి కాఫీ తాగారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులు చేస్తున్న వృత్తులపై పిల్లలకు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతుంటారని వారికి సహాయకారిగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన గురించి చెబుతూ నేను రైతు కుటుంబం నుంచి వచ్చానని చెప్పారు. స్వగ్రామం చెన్నైలోని మానూరు గ్రామమని అన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదివానని చెప్పారు. కొంతకాలం ఒక కంపెనీలో విధులు నిర్వహించాలని అనంతరం సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యానని తెలియజేశారు. సివిల్స్ సర్వీసెస్‌కు దేశవ్యాప్తంగా 12 నుండి 13 లక్షల మంది హాజరవుతారని సివిల్స్ లో సాధించిన ర్యాంకుల ఆధారంగా సర్వీసులు వస్తాయని ఐఏఎస్ ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ అధికారిగా నియమిస్తారని చెప్పారు.తనకు ఇద్దరు అన్నలు ఒక సోదరి ఉన్నారని తెలియజేశారు. అన్నలు డిగ్రీ వరకు చదువుకుని స్వగ్రామంలో వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. సోదరికి వివాహం జరిగి చెన్నైలో ఉంటున్నారని చెప్పారు. క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడలు ఆడతానని అన్నారు. విద్యార్థులు ఆడుతున్న క్రీడల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ్య పుస్తకాలు కాకుండా ఏఏ పుస్తకాలు ప్రశ్నించారు. ఇప్పటినుండి పుస్తకాలు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఎంతో పలికారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్. రజిని, లోచలపుట్టు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థునులు పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తినాయుడు మరణంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, నవంబర్ 16,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు మరణంపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా పేర్కొన్నారు. నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారన్నారు. 1994 నుండి 1996 వరకు తనతో సహచర శాసనసభ్యుడిగా పనిచేశారని, ఆయన విశిష్టమైన సేవలు మరవలేనివని స్పష్టంచేశారు. నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు స్పీకర్ అయ్యన్న తెలిపారు. రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని స్పీకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలలో మోనిక గోల్డ్ మెడల్



నర్సీపట్నం, నవంబర్ 16,ప్రభాతవార్త:

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బంతు మోనిక ఈ నెల 15న విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ బాక్సింగ్ లో స్వర్ణ పతకం గెలుపొందారు. ఈ మేరకు ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు ఈ పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు అభినందించారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు.

## నర్సీపట్నం గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ నాయకుల సంస్మరణ సభ



నర్సీపట్నం, నవంబర్ 16,ప్రభాతవార్త:

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాదికారి పి.దమయంతి ఆధ్వర్యంలో శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమ నాయకుల సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా గ్రంథాలయ ఉద్యమ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె్త్రిమూర్తులు మాట్లాడుతూ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకట రమణయ్య ఆంధ్రదేశంలో గ్రంథాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని కొనియాడారు. ఆ తర్వాత క్రమంలో వావిలాల గోపాలకృష్ణయ్య, పాతూరు నాగభూషణం, వెలగా వెంకటప్పయ్య వంటి వారు ఆ కృషిని కొనసాగించారని చెప్పారు. స్వతంత్రోద్యమం, గ్రంథాలయ ఉద్యమం ఏకకాలంలో జరగడాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవచ్చునన్నారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు, చదువరులు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వానికి విశేష స్పందన..



నక్కపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం గ్రామాల్లో పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఈ మేరకు మండలంలోని నక్కపల్లి పట్నంతోపాటు జి.జగన్నాధపురం గ్రామంలో సభ్యత్వ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పెద్ద ఎత్తున కొనసాగుతుంది. ఇంటింటికి వెళ్లి టిడిపి లక్ష్యాలు భవిష్యత్తులో కార్యకర్తకు ఇచ్చే భరోసా వివరిస్తూ సభ్యత్వం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు నానేపల్లి రాఘవులు, గ్రామ ఉప సర్పంచ్ నానాజీ, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు అప్పలరాజు, బూత్ ఇంచార్జ్ కొత్త్వాల నూకరాజు, సీనియర్ నాయకులు జల్లూరు సుదర్శన్, అడ్డూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, దేవవరపు లోవరాజు, రాము తదితరులు ఉన్నారు.

## విద్యకోసం నేను సైతం అంటు వితరణ

మోతుగూడెం, నవంబరు 16, ప్రభాతవార్త



విద్యకోసం నేను సైతం అంటు తనవంతుగా రూ.19 వేలు భోదనా ఉపాధ్యాయులకు నెల సరి జీతంగా అందించిన ఓ అజ్ఞాత పూర్వవిద్యార్థీ వితరణ దాతకు పిధా అవుతు పలువురు గ్రామస్తులు అతనికి అభినందనలు కృతజ్ఞతలు తెలియచేసారు. అల్లూరి జిల్లా డొంకరాయిలో గ్రామంలో వున్నా మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలలకు బోధన సిబ్బంది కొరత ఉంది! స్థానిక ప్రజా ప్రతినిధి ఎంపిటిసి కరకా వెంకటరమణ ఈ ఏడాది జూన్ నుండి ఐదుగురు విద్యావాలంటిరీలను గ్రామంలో చదువుకున్న యువతులను ఎంపిక చేసారు. ఆ నగదును ఎంపిటిసి రమణ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ క్యాంపు ఏడిఈ శ్రీనివాస్ ఏఇ శివశంకర్ వారి చేతుల మీదగా విద్యావాలంటిరీలకు శనివారం నాడు ఆ నగదును అందచేశారు. రమణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలొ గిరిజన పిల్లల చదువుకొరకు సహాయం అందించే ప్రతిఒక్కరూ సమాజ స్ఫూర్తి దాతలుగా నిలుస్తారని ప్రతి నిరుపేద విద్యార్థి చదుల పట్ల ఉన్నత స్థాయికి చేరాలని అందుకు ఈ సమాజంలో ఉన్నత భావాలు కలిగిన ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ప్రధాన ఉపాధ్యాయులు ప్రవీణ్ నీలాపు సత్యనారాయణ గంగిరెడ్ల గురుమూర్తి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడి వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలి : సిఐటియు డిమాండ్



చింతూరు నవంబర్ 16 ప్రభాతవార్త

ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు డివిజన్లో ఉన్న నాలుగు మండలాల మినీ అంగన్వాడీ సెంటర్లని, మెయిన్ సెంట్రల్‌గా మార్పు చేసి మెయిన్ వర్కర్లతో సమానంగా వర్కర్లకి వేతనం చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో చింతూరు బస్ స్టాండ్ నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా సిఐటి యు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ పరిధిలో 6000 వరకు మినీ అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని. మినీ అంగన్వాడి సెంటర్లో వర్కర్ పని. ఆయా పని ఒక్కరే చూసేటటు వంటి పరిస్థితి ఉందని రెండు పనులు చేస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం హెల్పర్‌కు ఇచ్చే వేతనం మాత్రమే ఇస్తున్నారని,గతంలో అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన. ఎన్నికల ముందు 42 రోజులు సమ్మె కాలంలో డిమాండ్స్ పెట్టిన మినీ సెంటర్స్‌ని మెయిన్ సెంటర్‌గా మార్పు చేసి. మినీ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. చింతూరు సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్. సీఐటీయూ మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు. ఏం.రాజేశ్వరి. నాలుగు మండలాల ప్రాజెక్టు లీడర్లు. నూక రత్నం.సున్నం రంగమ్మ. అన్నపూర్ణ.బాబు ముత్తమ్మ.కనకదుర్గ. వసంత పార్వతి. చుక్కమ్మ . అర్జమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా కనక దుర్గానగర్‌లో టీడీపీ సభ్యత్వం

ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు స్థానిక 12వ వార్డు కనకదుర్గానగర్‌లో శనివారం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. రూ.100 చెల్లిస్తే ప్రమాద భీమా 5లక్షలతో పాటు వైద్యం, విద్య వర్తిస్తుందని తెలిపారు. జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, గాడి సత్యం, గోపల్లి రామకృష్ణ, నక్కాన లత, గురజాపు వాసు, మొల్లి అనిల్ పాల్గొన్నారు.

## 10వ వార్డులో నూతన బోర్లు ప్రారంభం



ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల రవీంద్రనగర్, బిఎన్ఆర్ నగర్‌లో శనివారం నూతన బోర్లు ప్రారం భోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి హాజరై ఆమె చేతులు మీదుగా రెండు బోర్లును ప్రారంభించారు. వార్డులో మంచి నీటి సమస్యతో బాధపడుతున్న ప్రజలకు దాహం తీర్చాలనే ఆలోచనతో రెండు బోర్లును వేసినట్లు కార్పొరేటర్ తెలిపారు. వార్డు ఇంచార్జు మద్దిల రాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జు మద్దిల రాజేష్, బండి రాజా, దొంతల రమణ, త్రినాధ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## బాలుర పరిశీలన గృహంలో బాలల హక్కుల వారోత్సవాలు

ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త



బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా దీనదయాళ్‌పురంలో ఉన్న ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో శనివారం కార్టూన్ల ద్వారా పిల్లలకు జీవన నైపుణ్యంపై శిక్షణ, చదువులు వాటి వల్ల జీవన ప్రయాణం మెరుగుపరుచుట అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెసిఎన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ పి.సంతోష్‌కుమార్‌తో పాటు ప్రముఖ కార్టునిస్ట్, లైఫ్‌స్కిల్స్ ట్రైనర్ హరివెంకటరమణ హాజరయ్యారు. చిన్నారులకు జీవన వైపుణ్యపుణ్యాలపై కార్టున్ల ద్వారా వివరించారు. మీ గురించి మీరు తెలుసుకోవటం, చక్కగా మాట్లాడటం, నైపుణ్య శిక్షణ అవసరం తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం చిన్నారులకు క్రయాన్స్ సెట్స్, చెస్ బోర్డు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యావేక్షణాదికారి కె.వీరయ్యతో పాటు సిబ్బంది హాజరయ్యారు.

## జీవనశైలి మార్పుల వల్లే కిడ్నీ సమస్యలు

### బైక్ ర్యాలీ నిర్వాహన కార్యక్రమంలో జోన్-1 డీసీపీ డా.అజిత





ఆరిలోవ, నవంబర్ 16, ప్రభాతవార్త

జీవనశైలిలో మార్పుల వల్లే కిడ్నీ సమస్యలు తలెత్తున్నాయని, కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నాయని జోన్-1 లా అండ్ అర్డర్ డీసీపీ డాక్టర్ అజిత పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఉన్న మెడికవర్ హస్పటల్స్‌లో బైక్ ర్యాలీ నిర్వాహన కార్యక్రమం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగహన కల్పించేందుకు మెడికవర్స్ ఆసుపత్రి యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. దాదాపు 15 మంది బైకర్లతో 1400 కిమీల పాటు హైదరాబాద్ నుండి వైజాగ్ వరకు తిరిగి హైదరాబాద్ వరకు ర్యాలీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిడ్నీ ట్రాన్స్ ఫ్లాంటేషన్ విభాగం డైరెక్టర్ సెఫ్రోలో జిస్ట్ డా.కమల్‌కిరణ్, చీఫ్ బిజినీస్ ఆఫీసర్ మహేష్ కిరణ్, లైఫ్ ఇన్ఫ్రా డైరెక్టర్ భరత్, క్రజ్‌బ్రిడ్జ్, లైఫ్ ఇన్‌ఫ్రాకు చెందిన పద్మజ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా**
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
అసిల్‌మెట్ట జంక్షన్ బ్రాంచ్, విశాఖపట్నం-530016

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత:** శ్రీ వాసుపల్లి యెల్లాజీ రావు, నివాసం : 14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం - 531163. **సహ- ఋణగ్రహీత:** శ్రీ వాసుపల్లి ధర్మ తేజ, తండ్రి : యెల్లాజీ రావు, నివాసం : 14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం - 531163.

**విషయము:** బ్యాంక్ ఆఫ్ బరోడా, అసిల్‌మెట్ట బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - OD బరోడా మోర్టగేజ్ లోన్ - 12700400000316 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.07-11-2024న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.17-08-2024 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.31.10.2024 నాటికి రూ.52,57,282.11 పై (అక్షరాల యాభై రెండు లక్షల యాభై ఏడు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయల పదకొండు పైసలు మాత్రమే) + తేది.01.11.2024 నుండి వర్తించని వడ్డీ, లీగల్ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, భీమునిపట్నం తాలూకా మరియు మున్సిపాలిటీ, సంగివలస రెవెన్యూ గ్రామం, మామిడిపాలెం రోడ్డు, ఎమ్.ఇ. స్కూల్ దగ్గర, వార్డు నెం.15, బ్లాక్ నెం.39, సమీప డోర్ నెం.10-39-1, అసెస్మెంట్ నెం.1089008241, జిరాయితీ మెట్టు ఖాళీ భూమి పట్టా నెం.27, సర్వే నెం.125/13 లోని 0.35 సెంట్లు లేదా 1694 చ॥గ॥లు లేదా 1422.96 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి. **ఖాళీ భూమికి హద్దులు : తూర్పు :** పూడికల రఘుబాబు గారికి చెందిన ఆస్తి భాగం మరియు గెడ్డ భాగం, **దక్షిణం :** నీటి గెడ్డ, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం :** పూడికల గురువులు గారికి చెందిన ఖాళీ జిరాయితీ మెట్టు భూమి.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1545/2014, తేది.16.04.2014 ప్రకారం శ్రీ వాసుపల్లి ధర్మతేజ, తండ్రి. వాసుపల్లి యెల్లాజీరావు గారి పేరున కలదు.

తేది : 16-11-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీతలు:** మెస్సర్స్ శశి వర్ధని అగ్రో ఫుడ్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి వర్రి రమణమ్మ & పార్ట్‌నర్ : శ్రీమతి వర్రి చినబుల్లి, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీమతి వర్రి రమణమ్మ,** భర్త: శ్రీ శ్రీనివాసరావు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీ వర్రి అప్పల నాయుడు,** తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీమతి వర్రి చినబుల్లి,** భర్త : శ్రీ అప్పల నాయుడు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీ వర్రి తాతాలు,** తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-107/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **డిమాండ్ నోటీసు తేది: 16-08-2019**

**బకాయి మొత్తం: తేది.16-08-2019** నాటికి **రూ.3,68,75,001/- + తేది.17-08-2019** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో మినహాయించబడును).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

**ఆస్తి నెం.1 : శ్రీ వర్రి అప్పల నాయుడు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 398 చ॥గ॥లు (డాక్యుమెంట్ ప్రకారం), 300.19 చ॥గ॥లు (వాస్తవంగా ఉన్నది) స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4832/2015, తేది.16.11.2015 ప్రకారం శ్రీ వర్రి అప్పల నాయుడు, తండ్రి : సూర్యనారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పోతురాజు అప్పారావు గారి ఇల్లు (53.00 అ॥లు), **పడమర :** వర్రి స్వామి నాయుడు గారి ఇల్లు (53.00 అ॥లు), **ఉత్తరం :** రోడ్డు & సిహెచ్. శ్రీరాములు గారి ఇల్లు (68.50 అ॥లు), **దక్షిణం :** వర్రి దేములమ్మ గారి ఇల్లు (68.50 అ॥లు).

రిజర్వు ధర : రూ.42,00,000/- ధరావత్తు : రూ.4,20,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

**ఆస్తి నెం.2 : శ్రీ వర్రి తాతాలు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 224 చ॥గ॥లు (డాక్యుమెంట్ ప్రకారం), 194.7 చ॥గ॥లు (వాస్తవంగా ఉన్నది) స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4831/2015, తేది.16.11.2015 ప్రకారం శ్రీ వర్రి తాతాలు, తండ్రి: సూర్యనారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పైలా అమ్మన్న గారి ఇల్లు (48.00 అ॥లు), **పడమర :** పైలా కొండబాబు గారి ఇల్లు (47.00 అ॥లు), **ఉత్తరం :** కొండ గొర్లు కాలువ (44.00 అ॥లు), **దక్షిణం :** మున్సిపాలిటీ రోడ్డు (40.75 అ॥లు).

రిజర్వు ధర : రూ.40,00,000/- ధరావత్తు : రూ.4,00,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

**ఇ-వేలం తేదీ : 04-12-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

**ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:18-11-2024 నుండి 03-12-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.ebkray@psballaince.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance's నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance's బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 16-11-2024 ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



రామభద్రపురం, నవంబరు 16 ప్రభాతవార్త

57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రామభద్రపురం శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్.ఆర్. రంగనాథన్, అయ్యంకి వెంకట రమణమ్మను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించడం జరిగింది. చింతలవీధి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యమకారుల చిత్ర పటాల ముందు జ్యోతిని ఎవెలిగించారు. తదుపరి విద్యార్థులు సామూహిక స్వీయ పఠనం చేయడం జరిగింది. లైబ్రేరియల్ బి.సత్యవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు ఎంపిటిసిలకు ఒక్క రోజు శిక్షణ

పాచిపెంట, నవంబరు 16 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందడానికి నూతన ఒరవడిని తీసుకురావడానికి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖమంత్రి కె.పవన్ కల్యాణ్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు ఎంపిటిసిలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు భవనంలో శనివారం మండలంలో గల గ్రామస్థాయి అధికారులకు వివిధశాఖలకు చెందిన అధికారులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి బి.ప్రమీల జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. అలాగే ఎంపిడివో జనార్థన పాత్రో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి డిప్యూటీ సీఎం నూతనంగా గ్రామ పంచాయతీల అబివృద్ధి చెందుటకు, నూతన ప్రణాళికలు తయారు చేసి రాష్ట్రమంతటా ఒకే విధంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందడానికి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు. ఈ మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవీంద్ర నారాయణలు స్థానిక ఎంపిటిసి సభ్యుడు డి.ఏడుకొండలు, కోటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు, పలువురు అధికారులు8, ఎంపిటిసి సభ్యులు సర్పంచ్‌లు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమం

శృంగవరపుకోట, నవంబరు 16 ప్రభాతవార్త



మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమాన్ని ఎస్.కోటలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేశారు. ఎస్.కోట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మీ సమస్యలను ఎమ్మెల్యే లలితకుమారి, అధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు. అనంతరం ఇళ్ల స్థలాలు, వృద్దులు వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్లు తదితర వాటిపై పలువురు నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాండ్రంగి చంటి, పట్టణ ప్రెసిడెంట్ మోపాడ చినిన, నాయకులు పెనుమత్స సురేష్‌రాజు, గంధవరపు సతీష్, యలమంచిలి దేముడు, పాల్గొన్నారు.

## బుక్ కీపర్స్‌కు అవగాహన ఏపీఎం జయమ్మ

సాలూరు, నవంబరు 16 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో ఉన్న వెలుగు కార్యాలయంలో శనివారం ఏపీఎం జయమ్మ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఉన్న బుక్ కీపర్స్‌కు దన్‌దన్ వికాస కేంద్రాలు బుక్స్ రాయడం ఎలాగో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా లీగల్ కోఆర్డినేటర్ సత్యనారాయణ క్యాష్‌బుక్, కొనుగోలు రిజిస్టర్, అమ్మకం రిజిస్టర్ తదితర పుస్తకాలు రాయడంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం జయమ్మ మాట్లాడుతూ బుక్స్ పక్కగా రాయాలని పలు సూచనలు చేశారు. వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## వినికిడి లోపం గల వంద మంది విద్యార్థులపై వైద్య పరీక్షలు



గరివిడి, నవంబరు 16 ప్రభాతవార్త

శ్రీరాంనగర్ స్త్రీ,శిశు సంక్షేమ కేంద్రం నేతృత్వంలో నిర్వహిస్తున్న వికలాంగ పాఠశాలలో చీపురుపల్లి సివిల్ జడ్జిపై ప్రేమలత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరంలో వంద మంఇ వినికిడి లోపం కలిగిన విద్యార్థులకు వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన పరికరాలు, మందులను అందించేందుకు గుర్తించారు. వికలాంగ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రేమలత అన్నారు. జడిజ ప్రేమలకు పేకర్ సీఈవో ఎం.ఎస్.ఎస్‌శర్మ స్త్రి,శిశు సంక్షేమ కేంద్ర వైస్ ప్రెసిడెంట్ జి.రామకృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. న్యాయమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు వైద్య నిపుణులు డాక్టర్ కె.రాజ్యలక్ష్మి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, శ్రీరాంనగర్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు గోపాల్‌రాజు, వేణు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర

గరుగుబిల్లి, నవంబరు 16 ప్రభాతవార్త



వసతిగృహాలతో పాటు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిన పల్లెనిద్ర కార్యక్రమాన్ని గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో శు క్రవారం రాత్రి అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.బి.ఆర .అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో మండలపరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లితో పాటు ఆయా శాఖాధికారులు బస చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో అమలు చేస్తున్న మెనూను పరిశీలించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, మరుగుదొడ్లు, తదితర వాటిని పరిశీలించారు. అదేవిధంగా పల్లెనిద్ర కార్యక్రమం అనంతరం పెద్దూరు గ్రామంలోని ఆయా వీధులలో సమస్యలు తెలుసుకునేందుకు అధికారులు బృందంతో పాటు, సర్పంచ్ బొచ్చ మచ్చ నారాయణమ్మ, ఉప సర ్పంచ్ ఎల్లంనాయుడు తదితరులు పర్యటించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా మండలపరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ గ్రామంలో పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అలవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లను నిషేదించడం జరిగిందని ఇప్పుడు ఉన్న మేరకు తక్షణమే వాడకం పూర్తి చేయాలని ఇకపై ఏ షాపులోనైనా ప్లాస్టిక్ కవర్లు దొరికితే వెయ్యి రూపాయలు అపరాధ రుసుము విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృదిధ కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, ఎంపిడివో కార్యాలయం సీనియర్ సయహకుడు రఘు రాంప్రసాద్, ఉపాధి హామీ పథకం ఏపీవో మంల గౌరీనాథ్, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతిరావు, ఉపాధ హామీ పథకం సాంకేతిక సహాయకులు చింతల రుద్రకోటేశ్వరరావు, వెలుగు వివోఏ బొబ్బిలి జ్యోతి తదతరులు పాల్గొన్నారు.

## పిఎం జీవన జ్యోతి భీమా చెక్కు అందజేత

నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త



గుర్ల మండలం చింతలపేటకు చెందిన సారంపాటి శ్రీను ఇటీవల ఆకస్మికంగా మరణించిన దృష్ట్యా ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా సొమ్ము రెండు లక్షల రూపాయిల భీమా సొమ్ము చెక్కును మృతుడు శ్రీను భార్య రమణమ్మకు నగర పంచాయితీ జరజాపు పేటలోని ఎపి గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ పాండ్రంకి రవికుమార్ ఆ బ్యాంకులో అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమాకు ఏడాదికి 436 ప్రీమియం చెల్లించడం వల్ల సహజ మరణానికి రెండు లక్షల రూపాయిలు వస్తుందని తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష భీమా పథకానికి 20 రూపాయిలు చెల్లించడం వల్ల రెండు లక్షల రూపాయిలు వర్తిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మి వాణి, సిఎస్‌పి పతివాడ పైడినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## 104 సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తేవాలి



నెల్లిమర్ల, నవంబరు 16 ప్రభాతవార్త

104 వాహన సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పలు గామాల సర్పంచ్‌లకు ఆ వాహన సిబ్బంది అసోసియేషన్ ప్రతినిధులు శనివారం వినతి పత్రాలు సమర్పించారు. తమ సేవలను ప్రభుత్వమే నేరుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వినియోగించుకోవాలని, జిఓ 7 ద్వారా జీతాలు చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టు పద్దతిలో నికి మార్చుచేయాలని, ఉద్యోగులకు భీమా వర్తింప చేయాలని, తమకు ఇంతవరకు రావాల్సిన బకాయి లను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్ము జగన్మోహన్, సంఘం ప్రతినిధి మచ్చా శ్రీనివాసరావు పాల్గొన్నారు

## అవయవదాత చిత్రపటానికి పాలాభిషేకం



మక్కువ, నవంబరు 16 ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన లంకెన సాయి మృతి చెంది మరో నలుగురికి అవయవ దానం ఏసిన లంకెన సాయికుమార్ చిత్రపటానికి శనివారం మండలంలోని విద్యార్థులు పాలాభిషేకం చేశారు. శనివారం వివిధ పాఠశాల చెందిన విద్యార్థులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ మావుడి ప్రసాద్‌నాయుడు మక్కువ వీధుల్లో ర్యాలీగా వెళ్ళి రహదారులలో మానవహారం ఏర్పాటు చేశారు. మెయిన్‌రోడ్డులో జరిగిన పాలాభిషేకం కార్యక్రమం అనంతరం టీడీపీ నాయకులు ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ అవయవదానం చేస్తూ ఆయన తల్లిదండ్రులు చూపిన చొరవ గొప్పదన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

మెరకముడిదాం, నవంబరు 16 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల అభివృద్ధి అధికారి జి.బాస్కరరావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి)పై సర్పంచ్‌లకు ఎంపిటిసిలకు గ్రామైక్య సంఘ సభ్యులకు సచివాలయ సిబ్బందికి ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణా కార్యక్రమం జరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి వివిధ శాఖల సమన్వయంతో గ్రామ సభల్లో పనులు గుర్తించి, ప్రణాళికలు రూపొందించి, ఆమోదం పొందాల్సి ఉంటుందని ఎంపిడివో జి.బాస్కరరావు పేర్కొన్నారు. ప్రణాళిక ఏ విధంగా చేయాలన్నదానిపై ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పది శాఖలకు సంబందించి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపిటిసిలు సర్పంచ్‌లు, గ్రామ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడటం ప్రమాదం

బొబ్బిలి, నవంబరు 16 ప్రభాతవార్త :

సంకల్పం అనే మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం కోసం విజయనగరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వారు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక రాజా కళాశాలలో, బొబ్బిలి సబ్ డివిజన్ పోలీస్ అధికారి పి.శ్రీనివాసరావు, డిఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వాటితే వాటి వల్ల వచ్చే అనర్థాలు ప్రమాదాలపై వారికి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఫిర్యాదులను తెలియజేసే సంకల్పం డ్రాప్ బాక్స్‌ను కూడా కళావాలలో ఉంచడం జరిగింది. అనంతరం విద్యార్థులు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడే వారి సమాచారం ఇచ్చి పోలీసు వారికి సహకరించాలని బొబ్బిలి పోలీసుస్టేషన్ ఎస.ఐ సతీష్‌కుమార్ విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో రాజా కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



గుర్ల, నవంబరు 16 ప్రభాతవార్త :

104 వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శనివారం తమ డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ చింతలపేట, జమ్ముపేట పంచాయతీ సర్పంచ్‌లు పతివాడ బాస్కరరావు తదితరులకు గుర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 104 సిబ్బంది వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకే నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించక కుటుంబాలకు పోషించడం చాలా కష్టం అవుతుందని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కేవలం యాభై వేలు రూపాయలు ఖర్చుతో నిర్వహించి పజాదనం వృదాకాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ డిఈఓకు జి.వో ఏడు ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.ఎఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు శ్లాబ్ అమలు చేయాలని, డిఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్ట్‌లో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుంచి రావాల్సిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు, డ్రైవర్ ఎస్.రవి, కిశోర్‌రాజు, డిఈఓ ఎన్.శ్రీను పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు పకడ్బందీగా తయారు చేయాలి

గజపతినగరం, నవంబరు 16 ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు పకడ్బందీగా తయారు చేసుకోవాలని జిల్లా పరిషత్ సీవో బి.సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ కార్యదర్శులకు గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు ఒకరోజు శిక్షణా తరగతులు ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గార తవుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాజరైన జడ్పీ సిఈవో మాట్లాడుతూ నిధులు సక్రమంగా ఖర్చు అయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి నిధులు ఎంత దోహపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గార తవుడు, ఎంపిడివో బి.కల్యాణి, ఈవోపిఆర్‌డి సి.హెచ్.సుగుణాకరరావు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం జయప్రదం చేయండి

రామభద్రపురం, నవంబరు 16 ప్రభాతవార్త

ఈ నెల 18న సోమవారం ఉదయం రామభద్రపురం పంచాయతీ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి విశాఖపట్నం ఐఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ సాలూరు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ప్రజలందరూ పాల్గొని వైద్య సేవలు పొందాలని స్థానిక పంచాయతీ సర్పంచ రవ్వా ఈశ్వరరావుతో కలిసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పంచాయతీ ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా వైద్యం, ఆపరేషన్లు చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని అలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రామూర్తి నాయుడు మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



శృంగవరపుకోట, నవంబరు 16 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు (72) మృతి పట్ల ఎస.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సంతాపం వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు గుండె సంబందిత సమస్యలతో ఎంతో కాలంగా బాధపడుతూ కొద్ది రోజులు క్రితం హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రిలో చేరారు. రామ్మూర్తి నాయుడు చికిత్స పొందుతూ శనివారం మద్యాహ్నం మృతి చెందారు. 1994లో రామూ మ్రర్తి నాయుడు చంద్రగిరి నుంచి టీడీపీ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. రామ్మూర్తి నాయుడుకు బార్య ఇందిర, రోహిత్, గిరీష్ ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇందులో రోహిత్ సినిమా ఇండస్ట్రీలతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంకా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు, ఎస.సోమేశ్వరరావు, ఎంపిటిసిలు నియోజకవర్గంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## నాణ్యమైన అధిక దిగుబడికి పంచగవ్య

పాచిపెంట, నవంబరు 16 ప్రభాతవార్త



అధిక దిగుబడులు సాధించడానికి పంచగవ్య ఎంతో దోహదపడుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో శనివారం విశ్వనాథపురం గ్రామంలో రైతు కిర్ల నాగభూషణరావు ఒక ఎకరా మామిడితోట కోసం ప్రకృతి సేద్య ప్రతినిది విజయ్ ఆధ్వర్యంలో పంచగవ్య తయారీ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచగవ్య నువ్వులు అనిన పంటలపై పూత దశ, పిందె దశలలో రెండుసార్లు పిచికారి చేసుకుంటే కనీసం 20 శాతం అధిక దిగుబుడులు సాధించవచ్చనన్నారు. ముందుగా ఐదు కిలోల ఆవు పేడలో అరకిలో నెయ్యి వేసే వారం రోజులు ఉదయం సాయంత్రం కలిపే వారం రోజుల తరువాత ఈ మిశ్రమానికి కొబ్బరి నీళ్లు రెండు కిలోల బెల్లం మూడు లీటర్ల పాలు రెండు లీటర్ల పెరుగు రెండు లీటర్ల బాగా పులిసిన జీలుగా కళ్లు, ఈస్ట్ మిశ్రమం బాగా మగ్గిన 12 అరటిపళ్లు శుభ్రంగా కలిపి 15రోజులు పాటు ఉదయం సాయంత్రం కలుపుతూ అనంతరం దీనిని వడగట్టి ఒక లీటరు నీటికి నాలుగు ఐదు వడగట్టిన పంచగవ్య కలుపుకుని అన్ని పంటలపై పిచికారి చేసి 15,20 శాతం అధిక దిగుబడులు పంటకు తెగుళ్ళను నిరోదించవచ్చునన్నారు. మార్కెట్లో దొరికే అనిన రకాల గ్రోత్ మందుల కంటే కూడా ఇది ఎంతో నాణ్యమైన సహజ సిద్దమైన గ్రోతి ప్రమోటర్ అని వ్యవసాయ అధికారి తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పోటెత్తిన భక్తజనం



గరుగుబిల్లి, నవంబరు 16 ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లిలో శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానాల్లో భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసం సందర్భంగా మూడో శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వాములను దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు వి.వి. అప్పలచార్యులు వారి ఆధ్వర్యంలో శ్రీస్వామి వారికి విశేష పూజలు నిర్వహించడం జరిగింది. తరువాత స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం టిటిడిఎస్‌టి, దాతలు సహకారంతో నిర్వహించడం జరిగింది. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిఏర్పాట్లు చేయడం జరిగింది. అదే దేవాలయ కార్యనిర్వాహక కార్యదర్శి తెలిపారు.

## విద్యార్థి దశ నుంచే పుస్తకాలు పఠనం అలవరుచుకోవాలి

పార్వతీపురం, నవంబరు 16 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచే పుస్తకాలు చదవటం అలవరుచుకోవాలని జిల్లా సమాచార పౌర సంబందాల శాఖ అధికారి ఎల్.రమేష్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలో ముఖ్య అతిథిగా జిల్లా సమాచార పౌర సంబందాల అధికారి ఎల్.రమేష్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులో సృజన్మాతక శక్తిని వెలికి తీయడానికే గ్రంథాలయాలు ఎంతో దోహదపడతయాని, పుస్తకం చదవడం ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని ఎప్పటికి మరువ లేమనానరు. పుస్తక పఠనంతో వ్యక్తిగత వికాసంతో పాటు విజ్ఞానం నైపుణ్యత పెంపొందించుకోవచ్చని అన్నారు. గ్రంథాలయాల్లో ఉన్న సాహిత్య,ం మహానుబావుల జీవిత చరిత్రలు, ఇతర పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలన్నీ ఉన్నాయన్నారు. వీనటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి విద్యార్థి తన భవష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఒక మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడుగా ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు టి.శివ కేశవరావు మాట్లాడుతూ నిత్య పఠనం విజ్ఞా దాయకమన్నారు. ప్రదాన ఉపాధ్యాయుల ప్రసాద్ మాట్లాడుతూ మంచి పుస్తకం మంచి స్నేహితునితో సమానమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు, పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



చీపురుపల్లి, నవంబరు 16 ప్రభాతవార్త

ఎటువంటి రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎస్.ఐ ఎల .దామోదరరావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని లావేరు రోడ్డులో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ప్రత్యేకించి అ్రకమ గంజాయి రవాణాతో పాటు రికార్డు లేని వాహనాలను విరివిగా తనిఖీ చేశారు. లేఅవుట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, ఆటో యజమానులు అధిక సంఖ్యలో ప్రయాణీకులను ఎకి ్కంచుకుని ప్రయాణం చేయడం వంటి అంశాలపైన పరిశీలన చేశ్వారు. ఓవర్‌లోడ్‌తో ప్రయాణించే ఆటోలను నిలుపుద చేసి జరగబోయే ప్రమాదాల కోసం ఆటో డ్రైవర్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులకు కూడా కౌన్సెలింగ్ జరిపారు. నేరాల నిరోధానికి చేపట్టిన తనిఖీలకు వాహనదారులు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.పేటను సందర్శించిన కలెక్టర్

పార్వతీపురం, నవంబరు 16 ప్రభాతవార్త



పార్వతీపురం మండలం వెంకటరాయుడుపేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ శనివారం ఉదయం సందర్శించారు. జట్టు స్వచ్ఛంద సంస్థ వెంకటరాయుడు పేట గ్రామంలో గోశాల ఏర్పాటు చేయుటకు తద్వారా గ్రామాన్ని మోడల్ గ్రామంగా చేసేందుకు నిర్ణయించింది. ఈ మేరకు గ్రామంలో పరిస్థితులు తదితర అంశాలను సంబందిత ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామ పంచాయతీలో గల పశు సంపదను ఉపయోగించుకుని పాలు, పాల అధారి ఉత్పత్తులు తయారు చేసి పెద్ద ఎత్తున మార్కెటింగ్ చేయుటకు యోచిస్తున్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో పెద్ద ఎత్తున డెయిరీ స్థాయిలో నిర్వాహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని పశుసంవర్ధకశాఖ అధికారులకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. వెంకట రాయుడు పేట గ్రామంలో ఏర్పాటు చేయనున్న గోశాలకు ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. జిల్లాలో అనేక కార్యకలాపాలు చేపట్టుటకు అవకాశాలు ఉన్నాయని ప్రజలు కొంత మేరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం వలన మంచి ఫలితాలు సాదించగలమని ఆయన చెప్పారు. జిల్లాలో ఈ ప్రాజెక్టు గొప్ప నాంది కాగలదని ఆయన అన్నారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగంగా వెంకటరాయుడు పేట గ్రామంలో ఆహ్లాదకర వాతావరణ నెలకోనాలని కోరారు. పాడి పశు సంపదను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. వీటిని పొదుపుగా వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద్ర సలహదారు శ్రీనివాసన్, మహిళ శిశు సంక్షేమశాఖ ప్రాజక్టు అధికారి శ్రీనివాసరావు, పశువైద్య అధికారి జయకిరణ్, జట్టు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

కురుపాం, నవంబరు 16 ప్రభాతవార్త :



నాటుసారా తరలిస్తునన నలుగురు వ్యక్తులను పట్టుకుని వారిని అరెస్టు చేసినట్లు కురుపాం ఎస్.ఐ పి.నారాయణరావు తెలిపారు. శనివారం మూలుగూడ జంక్షన్ వద్ద పోలీస్ సిబ్బందితో ముందస్తు సమాచారంతో వాహనాలు తనిఖీ చేస్తుండగా కొందుకొప్ప నుంచి రెండు మోటారు సైకిల్‌పై నాటుసారాతో వస్తున్న కురుపాం గ్రామానికి చంఎదిన రాముపిల్లి అప్పారావు బొమ్మాళి, శివరాయిపిల్లి సురేష్, సొండి ఆనంద్ అనే వ్యక్తులను మోటారు సైకిల్‌లో నాటుసారా క్యాన్‌లు ప్యాకెట్లఉ వేసుకుని వస్తుండగా మూలిగూడ జంక్షన్ వద్ద వారిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించడమైందని ఎస్.ఐ నారాయణరావు తెలిపారు.

## అయ్యప్పస్వామి పడిపూజ తిరువీధిలో

కురుపాం, నవంబరు 16 ప్రభాతవార్త :



అయ్యప్పస్వామి పడిపూజలో భాగంగా శ్రీ దర్మశాస్త్ర సన్నిదానం సా ్వములు అయ్యప్ప తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. శనివారం కురుపాంలో అయ్యప్ప స్వాములు నామ సంకీర్తనలతో తిరువీధి ఘనంగా నిర్వహించారు. అనంతరం అష్టోత్తర నామాలతో పూజలు చేపట్టి హోం నిర్వహించారు.


**నెల్లిమర్ల నగర పంచాయితీ**

ఆర్.సి.నెం.123/2024-ఇ1 — షార్ట్ టెండర్ నోటీసు — తేది. 16.11.2024

నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలో గల 20 వార్డులలో పాట్ హోల్స్ రెస్టొరేషన్ కొరకు సాధారణ నిధులతో చేపట్టబోవు ఈ దిగువ చూపిన పనులకు tender.apeprocurement.gov.in షార్టు టెండర్లను ఆహ్వానించడమైనది.

| | | |
|---|---|---|
| మొత్తం పనులు | : | ఒక పనికి |
| మొత్తం అంచనావిలువ | : | రూ. 1.35 లక్షలు |
| టెండర్ డాక్యుమెంట్లు అందుబాటు తేది మరియు సమయం | : | తే. 18-11-2024 ది ఉదయం 11.00 గంటల నుండి |
| టెండర్లు స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం | : | తే. 25-11-2024 ది మధ్యాహ్నం 03.00 గంటల వరకు |
| టెండర్లు తెరుచు తేది మరియు సమయం | : | తే. 25-11-2024 ది మధ్యాహ్నం 04.00 గంటలకు |

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 1) కమీషనరు - 9177687657
2) అసిస్టెంట్ ఇంజనీరు - 8520008977

ఇతర వివరములకు http://tender.apeprocurement.gov.in వెబ్ సైట్ నందు చూడగలరు.

కమీషనర్,
నెల్లిమర్ల నగర పంచాయితీ

## జిసిసి సొసైటీ ఎన్నికల్లో తొమ్మిది నామినేషన్లు



సీతంపేట, నవంబర్ 16 ప్రభాతవార్త

సీతంపేట జిసిసి సొసైటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయినట్లు సొసైటీ ప్రత్యేక ఎన్నికల అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా శనివారం నిర్వహించే నామినేషన్‌కు సంబంధించి తొమ్మిది మంది అభ్యర్థులు తమ నామినేషన్ వేసినట్లు ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎన్నికల నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులకు సంబంధించి ఏదైనా గుర్తింపు కార్డు తీసుకు రావాలని స్పష్టం చేశారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ చూస్తున్నారు.

## ప్రజల ప్రాణాలను కాపాడటంలో అంబులెన్స్ ఉద్యోగుల పాత్ర ఎనలేనిది

కొత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త



108 ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తూరు మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆపద వస్తే ఆఘమేఘాల మీద మన వద్దకు వచ్చే 108 ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో అంబులెన్స్ ఉద్యోగుల పాత్ర ఎనలేనిదని ఆయన కొనియాడారు. అత్యవసర విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,108 ఉద్యోగులకు భద్రత కల్పించాలని, 108 ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 108 అంబులెన్స్ ఉద్యోగులు పోరాటానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్ధతు తెలియజేస్తుందని ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో ప్రకటించారు. సమస్యల పరిష్కారం కోసం 108 ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## నారాయణపురం ఆనకట్ట ఆధునీకరణ పనులు చేపట్టాలి



ఆముదాలవలస, నవంబర్ 16 ప్రభాతవార్త

నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట ఆధునీకరణ పనులను తక్షణమే చేపట్టాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన శనివారం ఈ సమస్యపై ప్రభుత్వానికి నివేదించారు. నారాయణపురం ఆనకట్ట ఆధునీకరణ పనులకు గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలో జైకా నిధులు 141 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 20 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించి కొన్ని పనులను మాత్రమే పూర్తి చేసినట్లు చెప్పారు. గడచిన ఐదేళ్ల పాలనలో పనులు పూర్తి కాకపోవడంతో ఆయకట్టు పరిధిలో ఉన్న సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదని తెలియజేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఆనకట్ట పరిధిలో ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఈ పనులను ప్రారంభించాలని కోరారు. 2014–19 శాసనసభలో ఓ అంశంపై విచారణ చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఇప్పటి వరకు దానిపై ఎటువంటి వివరణ ఇవ్వలేదని తెలిపారు. రెవెన్యూ ల్యాండ్, ప్రభుత్వ భూములను కబ్జా చేశారని గత అసెంబ్లీలో ప్రస్తావన చేస్తే ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ విచారణ ఆదేశాలు జారీ చేసి ఏడు సంవత్సరాలు గడచినా ఎటువంటి చర్యలు తీసుకున్నారో సభ్యులకు ఇప్పటి వరకు చేరలేదని అన్నారు. అదే అంశంపై పొందూరు మండలంలో వీఆర్ గూడెంలో సర్వే నెంబర్ 137లో, పొందూరులో సర్వే నెంబర్ 48 39లో భూములను అసైన్మెంట్ చేశారని దానిపై వివరణ ఇవ్వాలని కోరారు. ఈ భూముల విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోతే తక్షణమే చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకు వచ్చారు.

## సంవత్సరాంతపు ఆఫర్‌లతో టయోటా కిర్లోస్కర్ మోటార్ కార్లు

గార, నవంబర్ 16 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) దాని ప్రసిద్ధ మోడల్ కార్లు గ్లాన్జా, అర్బన్ క్రూయిజర్ టైసర్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లలో ప్రత్యేకమైన లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ హెడ్ శబరి మనోహర్ తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌లకు అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత, స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ టొయోటా జెన్యూన్ యాక్సెసరీ (టిజిఎ) ప్యాకేజీలను అందించడం ద్వారా వినియోగదారుల కేంద్రీకృత పట్ల టొయోటా యొక్క నిబద్ధతను మరింత ముందుకు తీసుకు వెళ్లిందన్నారు. స్పెషల్ లిమిటెడ్ ఎడిషన్ కాకుండా, టొయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ టైసర్ మరియు రూమియన్ (సీఎన్జీ మోడల్‌లు మినహా)లో రూ.1 లక్షపైన ప్రత్యేకమైన ఇయర్ ఎండ్ ఆఫర్‌లను అందిస్తోందన్నారు. ఈ ప్రయోజనాలు 31 డిసెంబర్ 2024 వరకు కొనసాగుతాయన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఆయ్

అరసవిల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం టాలీవుడ్ యంగ్ హీరో నార్నె నితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. థియేటర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తోందని రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఆయ్ నవంబర్ 17 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఈ సినిమా కథ గోదావరి నదిలోని పసలపుడిలంక నేపథ్యంలో సాగుతుందని కార్తీక్ (నార్నె నితిన్), సుబ్బు (కసిరెడ్డి రాజ్‌కుమార్), హరి (అంకిత్ కొయ్య), కార్తీక్ పల్లవి (నయని సారిక) నటించిన అంజి కె. మణిపుత్ర దర్శకత్వంలో రూపొందిన ఆయ్ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రిలీజై ప్రేక్షకులను బాగా ఆకట్టుకుందని, ఆకట్టుకునే లవ్ ట్రాక్‌తో పాటు కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచ్‌లతో ఆద్యంతం అలరించి, ఆసక్తికరమైన కథాంశం, ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మెప్పించిదన్నారు.

## సీనియర్ పాత్రికేయులకు సత్కారం

మెళియాపుట్టి, నవంబర్ 16 ప్రభాతవార్త



మండలంలో సుదీర్ఘ కాలం పాటు పత్రికా రంగంలో సేవలందిస్తూ ప్రజా పక్షాన నిలవడమే కాకుండా మెళియాపుట్టి ప్రెస్‌క్లబ్‌లో ఉన్న పలువురు విలేకర్లుకు సలహాలు, సూచనలు అందిస్తున్న పత్రికా మిత్రులు అనపాన నాగిరెడ్డి, మాడుగుల వరప్రసాద రావులని పలువురు పత్రికా ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు. శనివారం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వారిరువురిని తోటి సహచర పత్రికా ప్రతినిధులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం కోసం కృషి చేయాలని, అందరం కలసికట్టుగా సమన్వయంతో పని చేయాలని అన్నారు. అదే విధంగా వార్తల సేకరణలో ప్రజల పక్షాన నిలుస్తుండాలని అన్నారు. సీనియర్ పాత్రికేయులుగా సమాజానికి మరింత ఉపయోగపడాలని కోరారు. కార్యక్రమంలో పాత్రికేయులు మురళీధర్, లోచన్‌బాబు, జగదీశ్వరరావు, క్రాంతి, మాధవరావు, భాస్కరరావు, సింహాచలం, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి ఆధునీకరణకు నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, నవంబర్ 16 ప్రభాతవార్త

తోటపల్లి బ్యారేజ్ ఎడమ కాలువ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని శనివారం అసెంబ్లీలోని జీరో అవర్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కోరారు. పాలకొండ, వీరఘట్టం మరియు బూర్జ మండలాలకు సాగునీరు అందించే తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ పరిధిలో గల ఎడమ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులు గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2018–19 ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రాప్తికి మంజూరు కాబడిన రూ.195.34 కోట్ల అంచనా విలువతో మంజూరు చేసినప్పటికీ కేవలం 23 శాతం పనులే జరిగాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆధునీకరణ పనులు చేయకుండా విస్మరించిందని ఆయన ఆరోపించారు. దీని కారణంగా పాలకొండ నియోజకవర్గం రైతులు, ప్రజల విశాల ప్రయోజనం కొరకు సదరు పనులు నూతన ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రాప్తికి అంచనా విలువ సవరించి మరల మంజూరు చేయమని అసెంబ్లీ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని జయకృష్ణ కోరారు.

## ఆదివాసీలకు గంజాయి సాగుపై అవగాహన

సీతంపేట, నవంబర్ 16 ప్రభాతవార్త



గంజాయి సాగు వల్ల కలిగే ఇబ్బందులను వివరిస్తూ ఆదివాసీలకు అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. చిన్న బగ్గా రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న బిల్లమాడ గ్రామంలో శనివారం అటవీశాఖ బీట్ అధికారి దాలినాయుడు ఆదివాసీలకు అవగాహన కల్పించారు. గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు చేయడం నేరమని అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రరజక కార్పోరేషన్ డైరెక్టర్‌గా గురజాపు రాము



రణస్థలం, నవంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్‌గా రణస్థలం మండలం, జే.ఆర్.పురం, వెంటేశ్వర కాలనీకి చెందిన గురజాపు రాము నియమితులయ్యారు. ఈయన 2016లో జిల్లా బీసీ కార్పోరేషన్ రజక వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా పని చేశారు. ఈయనకు గత 25 ఏళ్లుగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో రజక సంఘాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఈయన ఎచ్చెర్ల నియోజకవర్గం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు టీడీపీ రజక సాధికార కమిటీ విజయనగరం పార్లమెంట్ కన్వీనర్‌గా పని చేశారు. టీడీపీ విజయకం కోసం కృషి చేసిన ఈయనను రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించడం పట్ల రజక సంఘాల, గ్రామీణ వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనను రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్‌కు, ఎచ్చెర్ల, చీపురుపల్లి ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, కె.కళా వెంకటరావు, ఎంపీ కె.అప్పలనాయుడు, కిమిడి నాగార్జున, దువ్వారపు రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్య దేశంలో దినపత్రికలు ముఖ్యపాత్రను పోషిస్తున్నాయి

కంచిలి, నవంబర్ 16 ప్రభాతవార్త



ప్రజాస్వామ్య దేశంలో దినపత్రికలు ముఖ్యపాత్రను పోషిస్తున్నాయని బూరగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దినపత్రికలు చదవడం ద్వారా భాషా దోషాలు తొలగుతాయని అనేక పదాలు తెలుస్తాయని తద్వారా స్పష్టత లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ దినపత్రికల వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని దినపత్రికల్లో ఉద్యోగం, వ్యాపార ప్రకటనలు వెలువడుతాయని అలాగే దినపత్రికలు రోజువారి వారపత్రికలు, మాస పత్రికలు, పక్ష పత్రికలు ఉంటాయని తెలిపారు. దేశం నలుమూలల్లో జరిగే మంచి చెడుల విషయ సేకరణ మనం ఇంటి వద్ద ఉండి చక్కగా చదువుకుని తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులకు జ్ఞానాన్ని ఇచ్చే కథలు కూడా ఒక పేజీని కేటాయించి దినపత్రాకలు సహకరిస్తుందని కొనియాడారు. ఇందుకు గాను ప్రతి విద్యార్థి ఖచ్చితంగా దినపత్రికలు చదవాలని కోరారు. కార్యక్రమంలో శంకరరావు ధర్మారావు, జగన్, ప్రజారాణి శివరాం, నిరంజన్, కాంతారావు, హరికృష్ణ, మోహన్, లక్ష్మి, కుసరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం, వస్త్రసదానం చేసిన పూర్వవిద్యార్థులు

కంచిలి, నవంబర్ 16 ప్రభాతవార్త



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగింపులో భాగంగా శ్రీకాకుళం జిల్లా కవిటి గ్రామం 1979–80 సంవత్సరం బ్యాచ్ 19వ తరగతి పూర్వ విద్యార్థులు శనివారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమంను సందర్శించి ఆశ్రయం పొందుతున్న వయో వృద్ధులు మరియు నిరుపేదల నిత్యాన్నదాన సేవార్థం 8 రైస్ బ్యాగ్స్, మరియు 48 మంది విద్యార్థులకు చలి దుప్పట్లు మరియు 26 మంది వయోవృద్ధులకు పంచెలు, చీరలు, చద్దర్లు వితరణగా అందజేశారు. ఈ సామాజిక సేవలో భాగస్వామ్యం పంచుకున్న పూర్వ విద్యార్థులు పిరియా పద్మనాభం, పులకల మాధవరావు, జె.వి.రమణ, పూడి రామారావు, పిలక జగదీష్, బొర్ర గోపి, పిరియా ఏకాంబరరావు, మొగిలిపూడి రామారావు, పనపాన వీరాస్వామి మరియు తోటి సహచరులకు సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల రమేష్, గుల్ల మోహనరాలు ధన్యవాదాలు తెలిపారు.

## సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

సరుబుజ్జిలి, నవంబర్ 16 ప్రభాతవార్త



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఎస్‌టి సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని సలంత్రి గ్రామంలో యూనియన్ బ్యాంక్, ఎస్ఎస్‌సి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ సొసైటీ ట్రాన్స్‌ఫ్లేషన్ సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ టోల్‌ఫ్రీ నెంబర్ 1930, పిఎంజెజెవై, పీఎంఎస్‌బివై ఇన్సురెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్‌మెంట్ టోల్‌ఫ్రీ నెంబర్ 1448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించి ప్రజలను, గ్రామీణులను సైబర్ నేరాలకు గురి కాకుండా చూడవల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామాల్లో ఉన్న మహిళలకు అవగాహన కల్పించారు. ఏటీఎం కార్డుల వల్ల కలిగే లాభాలను, ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మహిళా పోలీస్ రోజా, వెల్ఫేర్ అసిస్టెంట్ స్వరూప రాణి, లావణ్య, సిఎఫ్‌ఎల్ సిబ్బంది బొడ్డేపల్లి చంద్రశేఖర్, డ్వాక్రా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రోటరీ క్రీడా పోటీలు



ఇచ్ఛాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త

రోటరీ న్యూజనరేషన్ మంత్ సందర్భంగా సురంగిరాజా మైదానంలో ఖోఖో పోటీలు నిర్వహించారు. బాలురు, బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. ఏడు జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. రోటరీ సభ్యులు దినేష్‌కుమార్, రామారావు, నవీన్‌కుమార్, రామకోటి, కృష్ణమూర్తిరెడ్డి, మధుకుమార్‌లు పోటీలు పర్యవేక్షించారు. డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విజేతగా నిలిచింది. ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర విభాగంలో రన్నర్స్‌గా నిలిచింది. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల బాలికల విభాగంలో విన్నర్‌గా డొంకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిలిచింది.

## గ్రంథాలయ ఉద్యమకర్తలకు నివాళులు

ఇచ్ఛాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త



స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ కర్తలకు నివాళులు అర్పించారు. అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం, తదితరులకు నివాళులు అర్పించారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, పంజావీధి పాఠశాల,స్వర్ణభారతి, శ్రీసూర్యపాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంతోష్, ఆశి గౌరీశంకర్‌రెడ్డి, లత, నాగమణి, రవిశంకర్ మహాపాత్రో, పింకి, తదితరులు పాల్గొన్నారు.

## డొంకూరు సిఎఫ్ వరలక్ష్మిపై విచారణ



ఇచ్ఛాపురం, నవంబర్ 16 ప్రభాతవార్త

డొంకూరు మత్స్య మహిళ గ్రామ సంఘం అధ్యక్షురాలు బి.లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు ఏపీఎం ప్రసాద్ చెప్పారు. జిల్లా పరిషత్ గ్రీవెన్స్‌సెల్‌లో గ్రామానికి చెందిన చీకటి కృష్ణయ్య ప్రస్తుతం పని చేస్తున్న సీఎఫ్ సిహెచ్ వరలక్ష్మిపై ఫిర్యాదు చేశారు. 42 సంఘాలు ఉన్న గ్రామంలో సమావేశానికి 19 మంది హాజరు కావడంతో కోరం సరిపోకపోవడంతో వాయిదా వేశారు. అనంతరం శనివారం సమావేశం నిర్వహించగా 40 సంఘాల సభ్యులు హాజరయ్యారు. చిక్కాల వరలక్ష్మి పనితీరు పట్ల అభియోగాలు రావడంతో ఆమెను తొలగించి కొత్త సంఘాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ లక్ష్మి, వీఓఏ సిహెచ్ వరలక్ష్మి, సర్పంచ్ ప్రతినిధి కళ్యాణ్, ఫిర్యాదుదారు కృష్ణయ్య పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళులు

సంతబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు అర్పించారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ రంగనాధన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణం, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు సూరిబాబు, ఆనందరావు, చంద్రుడు, గణపతిరావు, నరసింహమూర్తి, హరిప్రసాద్, సుమన్న శంకరరావు, చంద్రశేఖర్, జ్యోతి, భార్గవి పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక స్కూల్ స్థాయి వారికి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ నిర్వహించారు.

# శ్రీకాకుళం వార్త



## ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వరా..?

### మండల సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు

సంతబొమ్మాళి, నవంబర్ 16 ప్రభాతవార్త




సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా గ్రామ పంచాయతీ స్థాయిలో కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని మండల సమావేశంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులను నిలదీశారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇటీవల జరిగిన పలు కార్యక్రమాలలో ఆయా పంచాయతీ ప్రజా ప్రతినిధులను పిలవకుండా చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ ద్వారా రూ15 కోట్లు, టూరిజం క్రింద రూ.7కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని మండల ఇంజనీరింగ్ అధికారి రంజిత్‌కుమార్ తెలిపారు. పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పంచాయతీలు తీర్మానం ఇవ్వకుండా ఎలా మంజూరు చేస్తారని సర్పంచ్ హక్కులు కాలరాస్తున్నారని ఆర్‌హెచ్‌పురం, మేఘవరం సర్పంచ్‌లు ఎన్ని మన్మధరావు, పరపటి సునీతరెడ్డి అధికారులను నిలదీశారు. పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ తీర్మానం నకళ్లు ఇచ్చిన తర్వాత మాత్రమే మంజూరయ్యాయని ఇంజనీరింగ్ అధికారి తెలిపారు. మండలంలో 19 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, వేరుశనగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి ఆర్.అప్పారావు తెలిపారు. ఈ ఏడాది ఎరువులు రైతన్నలందరికీ ఇవ్వలేదని బోరుభద్ర రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ కొందరికి మాత్రమే ఎరువులు పంపిణీ చేసిందని ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అన్నారు. రానున్న వేసవి కాలంలో తీర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలని మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు కోరారు. గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం అధికారులు సర్పంచ్‌లకు ఎంపిటీసీలు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని సభలో ప్రజాప్రతినిధులు ప్రకటించారు. ఉదయం 10 గంటలకు జరగాల్సిన సమావేశం కోరం సభ్యులు లేక గంట ఆలస్యంగా 11 గంటలకు ప్రారంభం అయ్యింది. ఈ సమావేశానికి పలువురు ముఖ్య శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ పొందల తులసమ్మ, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, తహాశీల్దార్ రమేష్‌కుమార్, ఎంఈఓ చిన్నవాడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవు

రేగిడి, నవంబర్ 16 ప్రభాతవార్త



మాదకద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సీఐ ఉపేంద్రరావు హెచ్చరించారు. మండలం కాగితాపల్లి గ్రామంలో సీఐ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ఎస్సై శంకరరావుతో కలిసి సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు యువత బానిస కావద్దని జీవితం నాశనం చేసుకోవద్దని తెలిపారు. మాదక ద్రవ్యాలు అమ్మినా, విక్రయించినా చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వంటివి రవాణాపై దృష్టి సారించడం జరుగుతుందని, పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.



## విద్యార్థులూ... మేల్కోండి..!

వీరఘట్టం, నవంబర్ 16 ప్రభాతవార్త

విద్యార్థులు మత్తు పదార్ధాలను వీడి మేల్కోనాలని ఎస్సై జి.కళాధర్ అన్నారు. శనివారం స్థానిక గాయత్రి కళాశాలలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్తు పదార్ధాల రహితంగా విద్యాసంస్థలు ఉండాలని ఆయన అన్నారు. యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండే విధంగా అధ్యాపకులు విద్యార్థులతో సన్నిహితంగా ఉండాలని, వారి సమస్యలను అర్థం చేసుకుని వారికి అవసరమైన మార్గ నిర్దేశాలు చేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు పాఠ్య, క్రీడ, సాంస్కృతిక అంశాలలో భాగస్వాములను చేయాలని తద్వారా వారిలో ఉన్న ఒత్తిడిని తగ్గించాలని ఎస్సై అన్నారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని ఏ దురాలవాట్లుకు లోను కాకుండా ఏకాగ్రతతో విద్యనభ్యసించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లోకేష్, ప్రిన్సిపాల్ సింహాచలం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 18 పశువులు పట్టివేత

సీతంపేట, నవంబర్ 16 ప్రభాతవార్త



ఒడిశా నుంచి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 18 పశువులను పట్టుకుని పశువులు తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని సీతంపేట ఎస్సై అమ్మన్నరావు శనివారం తెలిపారు. ఒడిశా రాష్ట్రం నౌపడ నుంచి మానాపురం పశువులు తరలిస్తున్నారు. వీటికి ఎటువంటి అనుమతులు లేవని ఒకే వాహనంలో పెద్ద ఎత్తున పశువులు తరలించడం నేరమని, వీటిని దృష్టిలో పెట్టుకుని పశువులు తరలిస్తున్న మొహర్రం అలి, రైజ్వాన ఖాన్, సఖరౌని ఖాన్‌పై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేయడం జరిగిందని అన్నారు.

## వసప కేజీబీవీని సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి



కొత్తూరు, నవంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని వంశధార నదీ తీరగ్రామం వసపలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ)ని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య శనివారం సందర్శించారు. సందర్శనలో భాగంగా ఆయన కేజీబీవీ నిర్వహణపై దృష్టి సారించారు. కేజీబీవీ నిర్వహణపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా విద్యార్థినిలకు అందించే మెనూ అంత రుచికరంగా లేదని నిర్వాహకుల పట్ల కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీటితో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా ఆయన సంతృప్తి చెందలేదని తెలిసింది. నాణ్యమైన కూరగాయలు వాడకం లేదని వాడిపోయిన కూరగాయలను పిల్లలకు వండి పెడుతున్నట్లు ఆయన గుర్తించినట్లు తెలిసింది. కేజీబీవీ నిర్వాహకుల పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని మరోసారి ఇలాంటివి పునరావృతం అయినట్లయితే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిసింది. అంతకంటే ముందు వంటకాలను ఆయన స్వయంగా రుచి చూసినట్లు తెలిసింది. అదే మాదిరిగా విద్యార్థినిలతో ఆయన మాట్లాడుతూ బోధన, మెనూ, సదుపాయాలు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

## వాకర్స్‌పై కుక్కల దాడి... గాయపడ్డ పోలీస్ అధికారి

ఆముదాలవలస, నవంబర్ 16 ప్రభాతవార్త



ఆముదాలవలస కళాశాల మైదానంలో శనివారం ఉదయాన్నే వాకర్స్ గ్రౌండ్ చుట్టూ తిరుగుతుండగా మధ్యలో వీధి కుక్కలు అమాంతం వచ్చి పడ్డాయి. ఈ దాడిలో ఒక పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన పొట్టను నోటితో పట్టి ఎంతకి వదిలి పెట్టకపోవడంతో నోట్లో చేయి పెట్టి బలవంతంగా విడిపించారు. ఆ సమయంలోనే కుడిచేయి మధ్య పూర్తిగా చీరేసింది. అక్కడకు అందరూ చేరేసరికి అటువైపుగా గోడ దూకి పారిపోయింది. ఇదిలా ఉండగా పట్టణానికి చెందిన వ్యక్తి తన పెంపుడు కుక్కను తనతో పాటు ట్రాక్‌పై నడిపిస్తున్నారు. అది చూసిన వీధికుక్కలు ఒక్కసారిగా అటువైపు వచ్చాయి. రన్నింగ్ చేస్తున్న కొందరు వాటిని చూసి దూరంగా పోయారు. వాటిని గమనించని పోలీస్ అధికారి అటువైపుగా అడుగు వేయడంతో ఒక్కసారిగా పొటపై నోటితో గట్టిగా పట్టడంతో దీంతో గాయాలైన అతను ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రికి అక్కడ ఉన్న యువకులు తీసుకు వెళ్లారు. ఎప్పుడు ఉల్లాసంగా యువతకు రన్నింగ్, ఈవెంట్స్‌పై మెలకువలను అందించే వ్యక్తికి ఇలా జరగడంతో గ్రౌండ్‌లో ఉన్న వారంతా అవాక్కయ్యారు. రోజురోజుకు కుక్కల బెడద ఎక్కువ ఉన్నప్పటికి మున్సిపల్ అధికారులు కనీస చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఇదేమని ప్రశ్నిస్తే గతంలో జంతు ప్రేమికులు కుక్కలను ఆపరేషన్ చేయిస్తున్నామని కోర్టులో పిటిషన్ వేశారని దీంతో వాటిని దూర ప్రాంతాలకు తరలించడమే కానీ మరింకే పరిస్థితి చేయలేని దుస్థితి ఏర్పడిందని అధికారులు మదన పడుతున్నారు. ఈ విషయమై పాలకులు కుక్కల దాడి నుంచి స్థానికులను రక్షించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

17-11pg10exW.qxd:17-11pg10exW.qxd 1/1/02 6:22 AM Page 1



# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ రద్దు




## పాకిస్థాన్ వక్రబుద్ధికి దిమ్మతిరిగే షాక్

### భారత్ అభ్యంతరంతో ఐసిసి కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీలో విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ విషయంలో పాకిస్థాన్‌కు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) దిమ్మతిరిగే షాకిచ్చింది. భారత్ అభ్యతరాలతో పాక్ కుటిల యత్నాలకు చెక్ పెట్టింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లో పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్వహించ తలపెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను క్యాన్సిల్ చేసింది. పాకిస్తాన్ వక్రబుద్ధిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సంప్రదించడంతో ఐసిసి కీలక నిర్ణయం తీసుకుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ అధికారిక షెడ్యూల్‌ను ఐసిసి ఇంకా ప్రకటించనప్పటికీ ఈ ట్రోఫీకి సంబంధించిన టూర్‌ను మాత్రం పాకిస్థాన్ మొదలు పెట్టింది.

ఈ క్రమంలోనే ట్రోఫీని ముందుగా పాకిస్తాన్‌కు పంపగా, పాక్ క్రికెట్ బోర్డు దేశ వ్యాప్త టూర్ షెడ్యూల్‌ను ప్రకటించింది. శనివారం (ఈ నెల 16వ తేదీ) నుండి ఇస్లామాబాద్‌లో ట్రోఫీ టూర్ ప్రారంభం కానున్నట్లు ప్రకటించింది. అయితే ఈ టూర్ షెడ్యూల్‌లో పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని స్కర్దు, హుంజా, ముజఫరాబాద్ ప్రాంతాలను పాక్ చేర్చడం వివాదానికి దారి తీసింది. భారత్‌ను కవ్వించేందుకే ఈ పిఒకె ప్రాంతంలో ట్రోఫీ టూర్‌ను నిర్వహిస్తోందనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

కాగా ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం దాయాది దేశంలో టీమిండియా పర్యటించేది లేదని బిసిసిఐ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ రూపంలో తన వక్రబుద్దిని బయటపెట్టింది. దీంతో పాకిస్థాన్ కుటిల యత్నాలపై భారత్ అలెర్ట్ అయింది. పాక్ దుర్బిద్ధిని గుర్తించిన భారత్ సత్వరమే స్పందించి ఐసిసి ముందు అభ్యంతరాలను వ్యక్తం చేసింది.

దీనికిపై వెంటనే రియాక్ట్ అయిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను రద్దు చేసింది. దాంతో అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ పరువు పోయినట్లయింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండడి, కరాచీ వేదికగా నిర్వహించాల్సి ఉంది. అయితే సరిహద్దు తగాదాలు, ఘర్షణ వాతావరణ నేపథ్యంలో భారత్ ప్రభుత్వం పాక్ పర్యటనకు అనుమతి నిరాకరించడంతో ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేదే లేదని ఐసిసికి బిసిసిఐ తేల్చి చెప్పింది. అదే సమయంలో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తే టోర్నీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని బిసిసిఐ స్పష్టం చేసింది.

అయితే పాకిస్థాన్ ప్రభుత్వ సలహాతో హైబ్రిడ్ పద్ధతి అంగీకరించేది లేదని పిసిబి మొండిగా వ్యవహరిస్తోంది.

ఫలితంగా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటనలో జాప్యం జరుగుతోంది.



## చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### మరో మ్యాచ్ ఉండగానే టి20 సిరీస్ ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గిన ఆసిస్ శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. సిడ్నీ వేదికగా జరిగిన ఈ రెండో టీ20లో ఆస్ట్రేలియా 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. మాథ్యూ షార్ట్ 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేక్ ప్రేజర్ 20 పరుగులు, మ్యాక్స్‌వెల్ 21 పరుగులు, స్టొయినిస్ 14 పరుగులు, టీమ్ డేవిడ్ 18 పరుగులు, ఆరోన్ హార్డీ 28 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ 4/22, అబ్బాస్ అఫ్రిది 3/17, సూఫియాన్ ముఖీమ్ 2/21తో ఆసిస్ పతనాన్ని శాసించారు. అనంతరం నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 19.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటై లక్ష్యానికి 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఆసిస్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్ 5 వికెట్లు తీసి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. మరో ఎండ్‌లో జంపా 4 ఓవర్లలో కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. బార్ట్‌లెట్ 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి ఓ వికెట్ తీశాడు. ఇక పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖాన్ 52 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఇర్ఫాన్ ఖాన్ 37తో నాటౌట్‌గాను, మొహమ్మద్ రిజ్వాన్ 16 రుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. బాబర్ అజమ్ 3 పరుగులు, ఫర్హాన్ 5 పరుగులు, అబ్బాస్ ఆఫ్రిది 4 పరుగులు, హారీస్ రోఫ్ 2 పరుగులకే ఔట్‌కాగా, నసీం షా, అఘా సల్మాన్, షాహీన్ ఆఫ్రిది, నసీం షా, సుఫియాన్ ముఖీమ్‌లు ఒక్కటి కూడా చేయకుండా ఔటయ్యారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక నామమాత్రపు మూడో టీ20 హోబర్ట్ వేదికగా ఈ నెల 18న జరగనుంది.

## చివరి లీగ్‌లో గెలిచిన బోపన్న, ఎబ్డెన్ జోడీ



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ దిగ్గజం రోహాన్ బోపన్న 2024 సీజన్‌ను విజయంతో ముగించాడు. సీజన్ ముగింపు టోర్నమెంట్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఫైనల్స్‌లో బోపన్న- ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ జోడీ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచింది. బాబ్ బ్రయాన్ గ్రూప్‌లో వరుసగా 2 మ్యాచ్‌ల్లో ఓడి సెమీ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించిన బోపన్న-ఎబ్డెన్ ద్వయం ఈ మ్యాచ్‌లో 7-5, 6-7 (6/8), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కెవిన్ క్రావిట్జ్-టిమ్ ప్యూట్జ్ జంటను ఓడించింది. ఈ క్రమంలో బోపన్న ఎటిపి ఫైనల్స్ టోర్నీలో విజయం సాధించిన అతి పెద్ద వయస్కుడిగా (44 ఏళ్ల 8 నెలలు) రికార్డు నెలకొల్పాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన క్రావిట్జ్-వ్యూట్జ్ జోడీ ఇప్పటికే సెమీ ఫైనల్‌కు చేరుకుంది.

## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ..

### టీమిండియా తుది జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ ఈ నెల 22 నుండి తొలి టెస్టు ఆడనుంది. పెర్త్ వేదికగా జరగనున్న ఈ టెస్టు మ్యాచ్‌కు భారీ హైప్ నెలకొంది. విదేశాల్లో కుర్రాళ్లతో మ్యాచ్ ఆడుతుండటంతో భారత్ మాజీ హెడ్‌కోచ్ రవి శాస్త్రి తన ప్లేయింగ్ 11ను ప్రకటించాడు. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం కావడంతో ఓపెనర్లుగా శుభమాన్ గిల్, యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా బుమ్రా, ఆకాశ్‌దీప్, సిరాజ్‌లను ఎంపిక చేశాడు. కాగా ఆస్ట్రేలియాతో తలపడే టీమిండియా తుది జట్టులో శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/ వాషింగ్టన్ సుందర్, నితీశ్‌రెడ్డి, జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్ ఉన్నారు.

## చెస్ టోర్నీలో రన్నరప్‌గా




**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ ఇండియా ర్యాపిడ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలిచాడు. 10 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 9 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీలో ప్రజ్ఞానంద, అమెరికాకు చెందిన సో వెస్లీ 5.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్స్‌ను వర్గీకరించగా, ప్రజ్ఞానందకు 2వ స్థానం, సో వెస్లీకి 3వ స్థానం లభించాయి. నార్వే దిగ్గజం మాగ్నస్ కార్లసన్ 7.5 పాయింట్లతో ర్యాపిడ్ టోర్నీ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే భారత్ గ్రాండ్ మాస్టర్లు నిహాల్ సరీన్ 4 పాయింట్లుతో 6వ ర్యాంక్‌లో, ఇరిగేసి అర్జున్ 3.5 పాయింట్లతో ఎనిమిదో ర్యాంక్‌లో, విదిత 3 పాయింట్లతో 9వ ర్యాంక్‌లో, ఎస్ఎల్ నారాయణన్ 3 పాయింట్లుతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక ఇదే టోర్నమెంట్ మహిళల ర్యాపిడ్ విభాగంలో భారత్ యువ క్రీడాకారిణి వంతిక అగస్వాల్ 5 పాయింట్లతో 3వ స్థానంలో నిలిచింది. 7.5 పాయింట్లతో రష్యాకు చెందిన అలెక్సాంద్రా గొర్యాక్‌చినా ఛాంపియన్‌గా అవతరించింది. 5.5 పాయింట్లతో జార్జియాకు చెందిన నానా జాగ్ నిడ్జే 5.5 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4.5 పాయింట్లుతో 5వ ర్యాంక్‌లోను, దివ్యవ దేశ్‌ముఖ్ 3.5 పాయింట్లతో 7వ ర్యాంక్‌లో, వైశాలి 3.5 పాయింట్లతో 8వ ర్యాంక్‌లోను, కోనేరు హంపి 3 పాయింట్లతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు.

## గంటకు రూ.225 కోట్ల పన్ను వసూళ్లు


**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశంలోని పన్ను చెల్లింపుదారులందరూ తమ బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరం పన్ను చెల్లింపు దారులు పన్నులు చెల్లించే విషయంలో నిరంతరం రికార్డులు సృష్టిస్తున్నారు. లెక్కల విషయానికొస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 224రోజుల్లో ప్రతి గంటకు సగటున 225 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. అలా ఆ 7నెలల 10రోజుల్లో 12 లక్షల కోట్లకుపైగా పన్ను జమ అయింది. ఇందులో రూ.5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ.6.50 లక్షల కోట్లకు పైగా నాన్‌కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వ ఖజానాలో ఎన్ని రూపాయలు జమ అయ్యాయో తెలుసుకుందాం. ఈయేడాది పన్ను వసూళ్లు 15శాతానికిపైగా పెరిగాయి.




ఈ సంవత్సరం ఏప్రిల్ 1, నవంబర్ 10మధ్య, భారతదేశంలో నికర ప్రత్యక్షపన్ను వసూళ్లు 15.41శాతం పెరిగాయి. అంటే, ఇది 12.11 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) అందించిన సమాచారం ప్రకారం, ఇందులో నికర కార్పొరేట్ పన్ను రూ. 5.10 లక్షల కోట్లు. అలాగే నాన్‌కార్పొరేట్ పన్ను రూ. 6.62 లక్షల కోట్లు. అంటే వ్యక్తులు, హెచ్‌యుఎఫ్‌లు, సంస్థలు చెల్లించే పన్నులు ఉన్నాయి. గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ కాలంలో రూ.2.92 లక్షల కోట్ల రీఫండ్‌లను ప్రకటించారు. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్‌కార్పొరేట్, ఇతర పన్నులతో కలిపి) దాదాపు రూ. 12.11 లక్షల కోట్లు. 10.49 లక్షల కోట్లు అంటే గత ఆర్థిక సంవత్సరం కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 22.12 లక్షల కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం మొత్తం పన్ను ఆదాయాన్ని రూ.34.4 లక్షల కోట్లకు ప్రభుత్వం సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా కంటే దాదాపు 1 లక్ష కోట్ల రూపాయలు ఎక్కువ. 2025 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను రూపొందించింది. పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

## ఎలక్ట్రిక్ వాహనాల సేల్స్ రయ్..రయ్


**ముంబై, నవంబరు 16:** ఎలక్ట్రిక్ వాహనాలు భారత్‌మార్కెట్లో తమదైన ముద్ర వేయడం ప్రారంభించాయి. గత అక్టోబరులో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా మోటార్ సైకిల్ ఎలక్ట్రిక్ వాహనాలు భారత మార్కెట్లో తమదైన ముద్ర వేయటం ప్రారంభించాయి. గత అక్టోబర్‌లో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు, ఎలక్ట్రిక్ కార్ లేదా ట్రైసైకిల్, ఎలక్ట్రిక్ కమర్షియల్ బ్యాటరీతో నడిచే వాహనాలు విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు. అందుకే గత నెలలో దాదాపు 2.18 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. గత నెలలో 1.39 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలు అక్టోబర్ 2024లో, భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విభాగంలో 1,39,159 వాహనాలు విక్రయాలు జరిగాయి. యేడాది క్రితం అక్టోబర్ 2023 లో విక్రయించిన 75,165 యూనిట్లతో పోలిస్తే ఇది 85 శాతం పెరిగింది. అదే సమయంలో సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లో 90 వేల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు విక్రయించారు. అంటే వారి విక్రయాల్లో నెలవారీ 55 శాతం పెరుగుదల భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి కంపెనీలు. గత నెలలో పండుగ సీజన్‌లో భారత మార్కెట్‌లో 67,171 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు అమ్ముడయ్యాయి. ఇది ఏటా దాదాపు 18 శాతం పెరగడం గమనార్హం. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు దాదాపు 7 శాతం పెరిగాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో 62,899 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు విక్రయించబడ్డాయి. గత అక్టోబర్‌లో భారతదేశంలో 864 ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలు విక్రయాలు జరిగాయి. ఇది ఏటా 50 శాతం పెరుగుదల. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు 1 శాతం పెరిగాయి. గత నెలలో భారత మార్కెట్లో 10,609 ఎలక్ట్రిక్ కార్లు అమ్ముడయ్యాయి. అక్టోబర్ 2023లో 7626 యూనిట్ల కంటే ఇది 39 శాతం ఎక్కువ. అదే సమయంలో సెప్టెంబర్‌లో కేవలం 5,873 ఎలక్ట్రిక్ కార్లు విక్రయించగా, గత నెలలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు దాదాపు 81 శాతం పెరిగాయి.




## వాణిజ్యం

## వెయ్యి మందికి జనరల్ మోటార్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ జనరల్ మోటార్స్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,000 మంది ఉద్యోగుల నుండి తొలగించబడింది. ఉద్యోగాల కోతను ధ్రువపరుస్తూ జనరల్ మోటార్స్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. విద్యుత్ వాహనాల వృద్ధి కొనసాగుతుండడంతో ఈ అదనపు పెట్టుబడులు అవసరం. ఈ నేపథ్యంలో ఖర్చులు తగ్గించేందుకు కంపెనీ ప్రయత్నించిందని స్పష్టం చేసింది. భవిష్యత్తులో విద్యుత్ వాహనాలకు భారీ గిరాకీ ఏర్పడనుంది. వాటి తయారీ, వాడే సాఫ్ట్‌వేర్‌కు అధికంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. వచ్చే ఏడాదిలోపు కంపెనీ వ్యయాలను రెండు బిలియన్ డాలర్ల (రూ.16,884 కోట్లు) నుంచి నాలుగు బిలియన్ డాలర్ల(రూ.33,768 కోట్లు) వరకు తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నాం. ఈ పోటీలో గెలవాలంటే వేగంగా వాటిని అమలు చేయాలి. నిర్వహణ వ్యయాలను తగ్గించుకుని, సామర్థ్యాల వినియోగాన్ని పెంచుకోవాలి. ఖర్చుల తగ్గింపులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నాం అని కంపెనీ ప్రకటనలో విడుదల చేసింది. ఆగస్టులో ఉద్యోగుల క్రమబద్ధీకరణ పేరుతో సాఫ్ట్‌వేర్‌తో పనిచేసి 1,000 కంటే ఎక్కువ మంది సిబ్బందిని గతంలో జనరల్ మోటార్లు తొలగించారు. సెప్టెంబర్‌లో కాన్సాస్ తయారీ కర్మాగారంలో దాదాపు 1,700 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. 2023లో దాదాపు ఐదుమంది ఉద్యోగులను తొలగించారు.



## భారత్‌లో సిఎల్ఎస్ఎ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 16:** అంతర్జాతీయ బ్రోకరేజీసంస్థ సీఎల్ఎస్ఏ భారత్లో పెట్టుబడులు పెంచేందుకు ఆసక్తి చూపుతోంది. అక్టోబర్‌లో చైనా మార్కెట్లో దాదాపు ఐదు శాతం ఇన్వెస్ట్‌మెంట్ పెంచినట్లు కంపెనీ ప్రకటించింది. అదే సమయంలో భారత్‌లో 20 శాతంగా ఉన్న పెట్టుబడులను 10 శాతం తగ్గించింది. కానీ రానున్న రోజుల్లో భారత్‌లో తిరిగి పెట్టుబడులను పెంచబోతున్నట్లు సీఎల్ఎస్ఏ ఊహించింది. అమెరికాఅధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో అమెరికాచైనా వాణిజ్య సంబంధాలు పరిమితంగానే ఉంటాయని సీఎస్ఎస్ఏ అంచనా వేస్తుంది. దాంతో చైనాకు ఇబ్బందులు తప్పవనే వాదనలున్నాయి. కాబట్టి చైనాలో పెట్టుబడులు పెట్టడానికి అంతగా ఆసక్తి చూపించడం లేదు. చైనా ఆర్థిక వృద్ధిలో ఎగుమతులే ప్రధానపాత్ర పోషిస్తాయి. అలాంటిది ట్రంప్ రాకతో వీటిపై తీవ్ర ప్రభావం పడుతుందని సీఎల్ఎస్ఏఏ విశ్లేషిస్తుంది. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దానితో అక్కడి కంటే మెరుగైన ఆర్థిక వాతావరణ పరిస్థితులు భారత్వపు సీఎల్ఎస్ఏ మొగ్గు చూపుతుంది. ఇటీవలి కాలంలో విదేశీ మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ల నుంచి రోజు సరాసరి రూ.3000 కోట్లు ఉపసంహరించుకుంటున్నారు. గత నెల నుంచి దాదాపు రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో భారత మార్కెట్లు కొంత ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఇది సీఎల్ఎస్ఏ వంటి పెట్టుబడిదారులు భారత మార్కెట్ పై ఆసక్తి చూపేందుకు అవకాశం కల్పిస్తారని నిపుణులు అంచనా వేస్తున్నారు.



## మైక్రోసాఫ్ట్‌ను టార్గెట్ చేసిన మస్క్..

**వాషింగ్టన్, నవంబరు 16:** చాటీపీటీని మాతృసంస్థ ఓపెన్ ఏఐ (ఓపెన్ అల్) సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ (సామ్ ఆల్ట్‌మన్)పై దావా వేసిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తాజాగా అందులోకి మైక్రోసాఫ్ట్‌ను లాగారు. గతంలో దావా వేసి ఉపసంహరించుకున్న ఆయన తాజాగా మైక్రోసాఫ్ట్ పేరు కూడా జోడించి మరోసారి దావావేసినట్లు. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి. ఎఐ మార్కెట్లో గుత్తాధిపత్యం సాధించేందుకు మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఎఐ రెండు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌తో పాటు లింక్ సహ వ్యవస్థాపకుడు రీడ్ హాఫ్‌మన్, ఓపెన్ ఉఐ మాజీ బోర్డ్ మెంబర్, మైక్రోసాఫ్ట్ పీవీ డీ టెంపుల్ టన్ పేర్లు చూపిస్తున్నాయి. 2022 నవంబరులో వచ్చిన ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీ ఆరు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ సంపాదించిన సంగతి తెలిసిందే. అయితే, 2015లో ఓపెన్ ఏఐను శామ్ అలమన్ బృందం స్థాపించినప్పుడు మాస్క్ అందులో పెట్టుబడులు పెట్టారు. 2018లో కంపెనీని వీడారు. ఆ తర్వాత 2019లో మైక్రోసాఫ్ట్ ఓపెన్ ఏఐలో 14 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. ఈ మార్చి యేడాదిలో తొలిసారిగా శామ్ ఆల్ట్‌మాన్‌పై మాస్క్ దావా వేశారు. కంపెనీ స్థాపించినప్పుడు రాసుకున్న ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నారంటూ అందులో భాగంగా జూన్‌లో ఆ దావాను ఉపసంహరించుకున్నారు. తాజాగా మరోసారి ఆ దావాను ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్ పేరును కూడా చేర్చారు. ఈ రెండు కంపెనీలు పరస్పర ఒప్పందాలతో ఎఐ రంగంలో పోటీ లేకుండా చేయాలని చూస్తున్నాయి. దీంతో ఇతర కంపెనీలకు నిధులు కూడా రావడం లేదని తెలుస్తోంది. తన సొంత ఏఐఐ సంస్థ ఎక్స్‌ప్రెస్ఏఐకి కూడా నిధులు లభించడం కష్టంగా మారిందని తెలిసింది. ఈ యేడాది అక్టోబర్‌లో ఓపెన్ ఏఐ 6.6 బిలియన్ డాలర్ల నిధులు అందుకోగా మాస్క్ తన ఎక్స్ఐకు ఈ యేడాది మార్చిలో 6 బిలియన్ డాలర్ల సొంత నిధులను సమకూర్చారు.



## పండుగల్లో 42,88,248 వెహికల్ సేల్స్

**ముంబై, నవంబరు 16:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్‌లో వాహనాల అమ్మకాలు జోరుగా సాగాయి. ఈ యేడాది 42 రోజులపాటు సాగిన ఫెస్టివల్ పీరియడ్‌లో అన్ని విభాగాల్లో కలిపి ఏకంగా 11.76శాతం వృద్ధితో 42,88,248 యూనిట్లు రోడ్డెక్కాయి. పండుగల సీజన్‌లో కస్టమర్లకు చేరిన వాహనాల సంఖ్య 3837,040 యూనిట్లు, పెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎస్ఏడీఏ) ప్రకారం, ఒడిశాలో తుఫాను, దక్షిణాదిన అకాల వర్షాలతో పరిశ్రమల అంచనాలను చేరుకోలేకపోయింది. అన్నీ అనుకూలిస్తే పండుగల సీజన్‌లో పరిశ్రమ 45 లక్షల యూనిట్ల మార్కును చేరుకుంటుందని భావించింది. కాగా, ఈ ఏడాది పండుగల సీజన్‌లో సాక్ష్యంజర్ వాహనాల రిటైల్ విక్రయాలు 7 శాతం పెరిగి 6,03,009 యూనిట్లు నమోదయ్యాయి. బలమైన గ్రామీణ డిమాండ్ నేపథ్యంలో టూవీలర్స్ అమ్మకాలు 14 శాతం దూసుకెళ్లి 33,11,325 యూనిట్లను తాకాయి. వాణిజ్య వాహనాల రిటైల్ సేల్స్ ఒకశాతం పెరిగి 1,28,738 యూనిట్లు, త్రిచక్ర వాహనాలు 7 శాతం అధికమై 1,59,960 యూనిట్లకు ఎగశాయి. ట్రాక్టర్ల విక్రయాలు 2 కాలం క్షీణించి 85,216 యూనిట్లకు పడిపోయాయి అని ఫెడరేషన్ వివరించింది. క్యాలెండర్ సంవత్సరం ముగియడానికి ఇంకా ఒకటిన్నర నెలలు మిగిలి ఉన్నందున 2024 స్టాకు విక్రయించడంపై దృష్టి పెట్టాలని తయారీ సంస్థలను ఏడీఏ కోరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.